నేటి దినపత్రిక

# సూర్య

మంగళవారం
23 జనవరి
2024
పేజీలు 12

ప్రకాశం
బాపట్ల

# ఎమ్మెల్యే గొట్టిపాటితో చిన్న వెంకటరెడ్డి భేటీ

**అద్దంకిలో మారుతున్న రాజకీయం**

**అద్దంకిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి బిగ్‌షాక్**

**వైకాపాను వీడనున్న ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు**

**గొట్టిపాటి సమక్షంలో చేరేందుకు రంగం సిద్ధం**

**వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి బీటలు వారుతున్నాయి. వైనాట్ 175 అనే సీఎం జగన్ నినాదం కన్నా.. వై జగన్? అనే నినాదంతో వైకాపాను వీడి తెలుగుదేశం పార్టీలోకి చేరేందుకు ఆ పార్టీ నాయకులు సిద్ధమవుతున్నారు. ఈ క్రమంలో బాపట్ల జిల్లా అద్దంకి వైసీపీలో ముసలం పుట్టడంతో వైసీపీ ముఖ్య నాయకుడు అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్‌ను కలవడం నియోజకవర్గం వైసీపీలో కలకలం రేపుతుంది.**



సూర్యప్రతినిధి, ఒంగోలు

అద్దంకి టిడిపి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్‌తో సంతమాగులూరు వైసిపి నేతలు భేటీ నియోజకవర్గంలో హాట్ టాపిక్‌గా మారింది. వైసిపి రాష్ట్ర కార్యదర్శి అట్లా చిన్న వెంకటరెడ్డి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్‌ను కలిశారు. జొన్నతాళిలోని గొట్టిపాటి క్యాంప్ కార్యాలయంలో పలువురు వైసిపి నాయకులు ఎమ్మెల్యేను కలిసి తమ రాజకీయ భవిష్యత్తుపై చర్చించారు. ఇటీవల జగన్మోహన్‌రెడ్డి మార్పు పేరిట నియోజకవర్గ ఇన్‌ఛార్జిని మార్చటం తొలి నుంచి పార్టీని నమ్ముకున్న వారికి ఎలాంటి సమాచారం లేకుండా ఏకపక్ష నిర్ణయాలతో వైసీపీ క్యాడర్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. దీనికి తోడు రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ హవా స్పష్టంగా కనిపిస్తుండటంతో వైకాపాకు చెందిన పలువురు నాయకులు ఆ పార్టీని వీడి టిడిపిలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో అద్దంకి వైసీపీలో ప్రధాన నాయకుడు ఉన్న వెంకట్‌రెడ్డి గొట్టిపాటిని కలవడం వైకాపా అధిష్టానానికి షాక్‌గా మారింది. ఎన్ని ఇబ్బందులు పెట్టినా ఎమ్మెల్యే రవికుమార్ ఎక్కడ వెనుకడుగు వేయకుండా తెలుగుదేశం పార్టీని అద్దంకి నియోజకవర్గంలో ముందుకు నడిపిస్తున్నారు. పార్టీ ఏదైనా అద్దంకి ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కారంతో పాటు సాగర్ కెనాల్‌కు నీటి విడుదల విషయంలో రైతుల పక్షాన ఆయన చేసిన పోరాటంతో అద్దంకి ప్రజలు రవికుమార్‌కు మద్దతుగా ఉంటున్నారు. ఇలాంటి అనుకూలతలు ఉన్న సమయంలో టిడిపిలో చేరేందుకు వెంకట్‌రెడ్డితో పాటు సంతమాగులూరు ఎంపీపీ, ఎంపిటిసిలు, సర్పంచులు టిడిపిలో చేరటానికి ఆసక్తి కనబర్చినట్లు సమాచారం. త్వరలో వీరు గొట్టిపాటి రవికుమార్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరనున్నారు.

## యానాది ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు

**తెలుగుదేశానికి వెన్నుముక యానాదులు**

**ఆర్థిక స్వావలంబనకు చంద్రబాబు విశేష కృషి**

**తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్ర భవిష్యత్తుకు బాటలు**

**నాగరాజుపల్లి మార్టూరుకు చెందిన పలువురు పార్టీలో చేరిక**

**తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి**





మార్టూరు, మేజర్‌న్యూస్: తెలుగు దేశం పార్టీకి పార్టీ ఆవిర్భావం నుంచి యానాదులు వెన్నెముకగా నిలుస్తున్నారని వారి భవిష్యత్తుకు బాటలు వేసేందుకు తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు యానా దులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని తెలుగు దేశం పార్టీ బాపట్ల పార్లమెంటు అధ్య క్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివ రావు పేర్కొన్నారు. సోమవారం నాగరాజు పల్లికి చెందిన 10 యానాది కుటుంబాలు ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో తెలుగు దేశం పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే ఏలూరి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యానాదుల భవిష్యత్తుకు తెలుగుదేశం పార్టీ బాటలు వేస్తుందన్నారు. యానాదులకు రాజకీయంగా గుర్తింపు తెచ్చిన పార్టీ తెలుగుదేశం అన్నారు. యానాదుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసేందుకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు వారి స్థితిగతులను మెరుగుపరిచేందుకు రాజకీయంగా ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేస్తానని నెల్లూరులో తీర్మానించారన్నారు. యానాదులకు ఆర్థికంగా ఆదుకు నేందుకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుచేసి వారి ఆర్థిక ఎదుగుదలకు పరిశ్రమలు, సబ్సిడీ ద్వారా లోన్లు అందించేందుకు చర్యలు చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. యానాదులను ఆర్థికంగా పరిపుష్టి చేసేందుకు ఈ కార్పొరేషన్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. యానాదుల కాలనీ అభివృద్ధికి తెలుగుదేశం ప్రభుత్వం విశేష కృషి చేస్తుందని గుర్తు చేశారు. ప్రజలందరికీ ఇండ్ల నిర్మాణం చేసేందుకు చర్యలు చేపడతామని హామీ

మిగతా 3లో

**జగన్ పాలనలో బీసీలకు 30 పథకాలు రద్దు**

**జగన్ పాలనలో బీసీలకు వెన్నుపోటు**

**రాజ్యాంగ పదవుల్లోనూ బీసీలకు అన్యాయం**

**మార్టూరు యద్దనపూడి ఇంకొల్లు జయహో బీసీ సదస్సులో ఎమ్మెల్యే**



## బీసీలను నట్టేట ముంచిన జగన్‌రెడ్డి

మార్టూరు, యద్దనపూడి, ఇంకొల్లు, మేజర్‌న్యూస్: బీసీ ఓట్లతో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం నమ్మకద్రోహం చేసిందని, ఈ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పే సమయం ఆసన్నమైందని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. సోమవారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయంలో మార్టూరు యద్దనపూడి ఇంకొల్లు మండలాల నాయకులతో జయహో బీసీ సదస్సు నియోజకవర్గ అధ్యక్షులు శివరాత్రి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా

మిగతా 3లో

## రాబోయే ఎన్నికల్లో వెంకటేష్‌బాబును గెలిపించాలి

చీరాలలో జరిగిన ‘ సామాజిక సాధికార బస్సుయాత్ర’లో మంత్రి మేరుగ నాగార్జున, ఎంపిలు నందిగం సురేష్, మోపిదేవి వెంకటరమణ



12 లో...

## బేతపూడి గ్రామం నుండి 60మంది వైసీపీ కార్యకర్తలు టీడీపీ లో చేరిక



బాపట్ల, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద బాపట్ల మండలం బేతపూడి గ్రామం నుండి సుమారు 60మంది వైసిపి నాయకులు బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ చేతుల మీదుగా తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పుకొని పార్టీ లోకి చేరారు. ప్రతి ఒక్కరు రాబోయే ఎన్నికలో కష్టపడి పనిచేసి తెలుగుదేశం పార్టీని గెలుపించుకోవాలన్నారు వర్మ. ఈ కార్యక్రమములో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## సాంకేతిక కళాశాలను సందర్శించిన వ్యవసాయ కళాశాల అధ్యాపకులు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన అమెరికా లోని టేనస్సీ విశ్వవిద్యాలయ వ్యవసాయ కళాశాల అధ్యాపకులు డా.దిలీప్ నంద్వాని, డా.జాన్ రికెట్స్ బాపట్లలో గల ఆచార్య ఎం జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ పరిధిలోని డా.ఎన్ టి అర్ ఆహార విజ్ఞాన మరియు సాంకేతిక కళాశాలలో సందర్శించారు.ఆహార పదార్దాలు యొక్క సంరక్షణను, పోషణతో కూడిన పదార్ధాలను గురించిన విషయాలను అక్కడ కళాశాల సిబ్బంది మరియు విద్యార్థులు వారికి వివరించారు. కళాశాలలోని 4వ సంవత్సరపు విద్యార్థులు చేసిన కొన్ని పదార్దాలకు ముగ్దులై వాటికి ఆకర్షితులై కళాశాలలో గల వివిధ పరిశోధనా శాలలను వీక్షించారు.కళాశాల అసోసియేట్ డీన్ డా.వై రాధ ఆధ్వర్యం జరిగిన ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యపకులుగా ఉన్న డా.సి హెచ్ సోమేశ్వరరావు, డా. విమల బీరా, డా.ఈ గౌతమి, సౌజన్య , డా. వై శ్రీనివాస్, దశరథ రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో కలశాల శోభయాత్ర



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో అయోధ్య బాల రాముని విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా క్షీర భాన్నారాయణ స్వామి దేవాలయం నుండి ఆంజనేయ స్వామి గుడి వరకు 54 కలశాలతో శోభా యాత్ర నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మహిళా మణులు పెద్ద ఎత్తున ఉత్సాహంగా పాల్గొని జై శ్రీరామ్ నినాదంతో,జయ జయ ధ్వానాలతో అత్యంత శోభాయ మానంగా జరిగింది.ఈ కార్యక్రమంలో బెజవాడ వెంకటే శ్వర్లు,బండ్రెడ్డి రజని, నాళం నరేష్, భైరాపట్నం సింగా రావు, గృహలక్ష్మి, సుబ్బారావు గురుస్వామి ,మద్దుల వెం కటేశ్వర్లు,బూర్లె రత్తయ్య, శివన్నారాయణ తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.అనంతరం బాణాసంచా కాల్చి,మిఠాయిలు పంచారు. అనంతరం నందిరాజు తోట లో జరిగిన అన్నదాన కార్యక్రమంలో తమ సేవలు అం దించారు.

# బాపట్ల దేవాలయాల్లో ఘనంగా శ్రీరాముని పూజలు







బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం రైలు పేట లోఅయోధ్యలో శ్రీరామ మం దిరంలో బాల రాముడి ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా బాపట్ల జిల్లా బాపట్ల టౌన్ రైలుపేట ఆశ్రమ బజారులో ఉన్న రామాలయం లో ఏర్పాటు చేసిన స్వామివారి కళ్యాణ మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న బాపట్ల శాసనస భ్యులు కోన రఘుపతి దంపతులు

**పాండురంగ స్వామి గుడి చీలు రోడ్డు బాపట్ల**

బాపట్ల చీలు రోడ్డులో వేంచేసి ఉన్న శ్రీ రుక్మిణీ సమేత పాండురంగ స్వామి దేవాలయ ప్రాంగణము నందు అయోధ్య బాల రాముని ప్రాణ ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమాన్ని పురస్కరించుకొని పాండురంగ స్వామి వారి దేవాలయ ప్రాంగణం నందు ఆలయ అర్చకులు కేశవాచార్యులు, భక్త బృందం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా పూజా కార్యక్రమం నిర్వహించటం జరిగింది. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని జైశ్రీరామ్ అనే నినాదాలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజానంతరం భక్తులందరూ రాములవారి విగ్రహాల ముందు స్వస్తిక్ లో దీపాలు వెలిగించారు. అనంతరం భక్తులందరికీ తీర్థ ప్రసాద వినియోగ కార్యక్రమం నిర్వహించారు.

**బాపట్ల మండలం కంకటపాలెంలో...**

అయోధ్యలో రాముల వారి ప్రాణప్రతిష్ట సందర్భంగా బాపట్ల మండలం కంకటపాలెం గ్రామం నందు శోభాయాత్ర, రామాలయం నందు రాముల వారి అభిషేకము శ్రీ రామనామం గ్రామ సభ్యులు అందరితో కలిసి అసెంబ్లీ కన్వీనర్ మణీ యాదవ్, మీడియా వైస్ ప్రెసిడెంట్, బాపట్ల మండల జనరల్ సెక్రెటరీ పేరిరెడ్డి, మండల యువమోర్చా అధ్యక్షుడు మధు యాదవ్, బూత్ కమిటీ నంబర్ నాగరాజు మరియు మండల అధ్యక్షులు కొమ్మినేని వెంకట సూర్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు.

**బాపట్ల పట్టణంలో ర్యాలీ....**

అయోధ్యలో బాల రాముని విగ్రహ ప్రతిష్ట సందర్భంగా భావపురి పట్టణ ప్రజల ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక ర్యాలీ అద్భుతంగా జరిగినది.ఈ ర్యాలీ బాపట్ల ఆంజనేయ స్వామి గుడి వద్ద నుండి బెస్త పాలెం రామాలయం, కొత్త బజార్ రామాలయం, కూరగాయల మార్కెట్ వద్ద ఉన్న వినాయక స్వామి గుడి, జమ్ములపాలెం ఫ్లైఓవర్ మీదుగా రైలు పేట లోని రామాలయం, ఉప్పరపాలెం లోని రామాలయం, చీలు రోడ్డులోని రామాలయం, ఎంజీ రోడ్డు మీదుగా భావనారాయణ స్వామి గుడి వద్దకి చేరి హారతి అనంతరం రథం బజార్, ఏజీ కాలేజీ రోడ్డు మీదుగా వివేకానంద కాలనీ తిరుపతమ్మ తల్లి గుడి, ముత్తాయపాలెం ప్రసన్నాంజనేయ స్వామి విగ్రహాన్ని దర్శించి గడియార స్తంభం వద్దకు చేరి శ్రీరాములవారికి ఘనంగా జేజేలు పలికారు. ఆ తర్వాత నిర్వాహకులు భక్తులందరికీ తీర్థ ప్రసాదాలను అందజేశారు.

**బాపట్ల మండలం కొండుబోట్లవారిపాలెం....**

అయోధ్యలో రాముల వారి ప్రాణప్రతిష్ట సందర్భంగా బాపట్ల మండలం కొండుభోట్లపాలెం గ్రామం రామ మందిరం నందు రాముల వారి అభిషేకము, శ్రీ రామనామం, గ్రామ సభ్యులు అందరితో కలిసి పూజా కార్యక్రమంలో పాల్గొన్న బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ దంపతులు.

**బాపట్ల భీమా వారి పాలెం లో....**

బాపట్ల భీమవారిపాలెం శ్రీ కోదండ రామాలయం నందు అయోధ్య బాల రాముని ప్రాణ ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమం ప్రత్యేక తెరపై తిలకిస్తూ భీమ వారి పాలెం రామాలయం నందు భక్త బృందం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించటం జరుగుతుంది. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని జైశ్రీరామ్ అనే నినాదాలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించటం పెద్ద ప్రసాదాలు స్వీకరించటం జరుగుతుంది.

**బవపురి గణేష్ ఉత్సవ కమిటీ చీలు రోడ్డు**

135 కోట్ల భారతీయుల 500 సంవత్సరాల కల అయోధ్య భవ్య రామ మందిర నిర్మాణం జరిగి శ్రీ రామ చంద్ర స్వామి ప్రతిష్ఠ జరుగుతున్న శుభ సమయం శ్రీ రామ పరివారం ఆశీర్వచనాలు బాపట్ల మరియు పరిసర గ్రామాల ప్రజలందరి మీద ఎల్లప్పుడూ ఉండాలని కోరుతూ చిల్ రోడ్డు సెంటర్ రామాలయం గుడి దగ్గర భక్తులకు భావపురి గణేష్ ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలోలి ఎంతో ఆనందంగా భక్తులకు పానకము వడపప్పు పులిహోర ప్రసాదాలను అందిస్తున్నారు.

## ప్రజల హృదయ విజేత సీఎం జగన్ పై షర్మిల విమర్శలు తగవు: ఈఊరు గణేష్



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: తెలంగాణ రాష్ట్రం లో పార్టీ పెట్టి దుకాణం మూసేసి ఆంధ్రకు వచ్చిన పిసిసి అధ్యక్షురాలు షర్మిల ఆంధ్ర ప్రదేశ్ లో సంక్షేమ పథకాలు, సుపరిపాలనతో ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్న సీఎం జగన్ పై విమర్శలు చేయడం బాధాకరమని రేపల్లె వైసిపి ఇన్చార్జి డాక్టర్ ఈవూరు గణేష్ అన్నారు.సోమవారం చెరుకుపల్లిలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎవరి ప్రయోజనాల కోసం షర్మిల ఆంధ్ర ప్రదేశ్ కు వచ్చి సీఎం జగన్ పై విమర్శలు చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. షర్మిల వ్యాఖ్యలు చూస్తుంటే ఎవరో రాసి ఇచ్చిన ప్రసంగాన్ని చదువుతున్నట్లు అనిపిస్తుంది అన్నారు. పిసిసి అధ్యక్షురాలుగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం షర్మిల మాట్లాడిన భాష, యాస అభ్యంతరకరంగా ఉన్నాయన్నారు. ముఖ్యమంత్రి జగన్ పై వ్యక్తిగతంగా విమర్శలు చేసేందుకే షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ఉందన్నారు. తెలంగాణలో వైఎస్ఆర్ టిపి ని స్థాపించి ప్రజలకు చేసిందేమిటో చెప్పాలని ప్రశ్నించారు. వైయస్ కుటుంబాన్ని ఇబ్బంది పెట్టిన కాంగ్రెస్ పార్టీలో చేరి వైఎస్ కుమారుడిపై షర్మిల విమర్శలు చేయడం వెనుక రాజకీయ కుట్ర ఉందని డాక్టర్ గణేష్ ఆరోపించారు.

## గ్రాంథిక భాష నెత్తిన పిడుగు గిడుగు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: తెలుగువారిలో విద్యాభివృద్ధికి గిడుగు వెంకట రామమూర్తి కృషి అనన్య సామాన్యమైనదని రావూరి నరసింహ వర్మ తెలియ జేశారు .సాహితీ భారతి బాపట్ల వారి ఆధ్వర్యంలో జరిగిన గిడుగు రామమూర్తి 84వ వర్ధంతి సభకు సాహితీ భారతి అధ్యక్షులు రావూరి నరసింహ వర్మ అధ్యక్షత వహించారు. పాఠ్య పుస్తకాలు గ్రాంథిక భాష లో ఉండుట వలన సామాన్య ప్రజలకు విషయ పరిజ్ఞాన అవగాహన చాలా కష్టంగా ఉందని వ్యవహారిక భాషలోనే పాఠ్య పుస్తకాలు ప్రచురణ జరగాలని వ్యవహారిక భాష ప్రచారానికి గిడుగు పెద్ద ఎత్తున ఉద్యమం ప్రారంభించారని వివరించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రజా కవి వైద్య విద్వాన్ డాక్టర్ శ్రీనివాసుల శ్రీనివాస్ మాట్లాడుతూ గిడుగు వ్యవహారిక భాష ఉద్యమ పితామహుడే గాక బహు భాషా శాస్త్రవేత్త అని సంఘసంస్కర్త చరిత్రకారుడు హేతువాది కూడా అని వారి జయంతి అయిన ఆగస్టు 29వ తేదీ తెలుగు భాషా దినోత్సవం గా ప్రకటించబడినదని వివరించారు. ప్రముఖ హిందీ పండితులు అబ్దుల్ ఖాదర్ జీలాని మాట్లాడుతూ గిడుగు చేపట్టిన వ్యవహారిక భాషా ఉద్యమం కారణంగా ప్రతి విద్యార్థిలో కూడా అవగాహన శక్తి పెరిగి విద్య పట్ల ఆపేక్ష పెరిగింది అన్నారు. గిడుగు వర్తమానాంధ్ర భాషా ప్రవర్తక సమాజాన్ని,తెలుగు మాసపత్రికను స్థాపించారన్నారు. మర్రి మాల్యాద్రి రావు మాట్లాడుతూ గిడుగు రామ్మూర్తి సవర భాషకు లిపిని కనుగొన్నారన్నారని వారు చేసిన కృషికి రావు బహదూర్, కైజర్-ఇ-హింద్,కళా ప్రపూర్ణ వంటి బిరుదులు కూడా ప్రదానం చేయబడ్డాయని తెలియజేశారు. ఈ సభలో ఆదం షఫీ, ఎన్ కృష్ణ, పువ్వాడ వెంకటేశ్వర్లు, ఎం జాకబ్, కస్తూరి శ్రీనివాసరావు,బొడ్డుపల్లి శ్రీరామచంద్రమూర్తి తదితరులు గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

## శ్రీ శంకర విద్యాలయంలో సీతారామ కళ్యాణ మహోత్సవం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్:అయోధ్య నగరంలో శ్రీరా మ చంద్రమూర్తి విగ్రహ ప్రాణ ప్రతిష్ట జరుగుతున్న సం దర్భంలో శ్రీ శంకర్ విద్యాలయంలో శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. వేదొక్త విధానములో కార్యక్రమాన్ని పాఠశాల అధ్యాపకులు విద్యార్థులు సోమవారం నిర్వహించారు. స్మార్త అధ్యాపకులు ఇంద్రగంటి పవన్ కుమార్ శర్మ ఆధ్వర్యం వహించారు. అధ్యాపకులు పవన్ గోపాలకృష్ణ, గణేష్ శర్మ, అగ్నిహోత్రావధాని, మేనేజర్ రమేష్, శంకర్ విద్యాలయ సంఘ ఉపాధ్యక్షులు అనంత గోపాలకృష్ణ, మూర్తి, సంయుక్త కార్యదర్శి భుజగేంద్ర మౌళి దంపతులు సమేతంగా కళ్యాణం లో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ జరిగింది.

## స్పందనలో వచ్చిన అర్జీలకు ప్రాధాన్యత ఇవ్వండి: కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్: స్పందనలో వచ్చిన అర్జీలను అధికారులు విచారించి తక్షణమే పరిష్కరించాలని బాపట్ల జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు.

స్పందన కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని స్పందన సమావేశ మందిరంలో నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితులు మా సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రాల ద్వారా కలెక్టర్ ను వేడుకున్నారు. తన పరిధిలోని వాటికి కలెక్టర్ తక్షణమే పరిష్కార మార్గం చూపగా తన పరిధిలో లేని వాటిని పరిశీలన, మరికొన్ని విచారణకు ఆదేశించారు.మా సమస్యలు పరిష్కరించాలని స్పందనకు వచ్చిన అర్జీదారులను కార్యాలయాల చుట్టూ తిప్పించుకోవడం మంచి పద్ధతి కాదని కలెక్టర్ అన్నారు. నమోదైన ప్రతి అర్జీని పరిష్కరించాలని ఆయన సూచించారు. జగనన్నకు చెబుదాం పోర్టల్ లో వచ్చిన ఆర్జీలను ప్రభుత్వం నిర్దేశించిన గడువు లోగా పరిష్కరించాలన్నారు. ముఖ్యంగా పునరావృతమయ్యే అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈనెల 24 తేదీ నుంచి నియోజకవర్గాల స్థాయిలో క్రీడలు ప్రారంభించాలని జిల్లా సం యుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్ తెలిపారు. మండల స్థాయి క్రీడలను ముగింపు చేయాలన్నారు. నియోజకవర్గ స్థాయి ఇంచార్జి అధికారులు క్రీడలను పర్యవేక్షించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జగన్ పాలనలో దీక్ష చేసే హక్కు కూడా లేదా...?

### దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్ర



ఒంగోలు, మేజర్‌న్యూస్ : కోడి కత్తి కుట్ర వెనకున్నది వైసీపీ నేతలనే నిజం బయటకు వస్తుందన్న భయంతోనే వైయస్ జగన్మోహన్ రెడ్డి విచారణ జరగకుండా స్టే తెచ్చుకున్నారని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్ర రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కోడి కత్తి కేసులో జగన్ వైఖరికి నిరసనగా సోమవారం ఒంగోలు కలెక్టర్ కార్యాలయం ముందు మాల మహానాడు ప్రకాశం జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య ఆధ్వర్యంలో నిరసన దీక్ష జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నీలం నాగేంద్రరావు మాట్లాడుతూ, జగన్ పాలనలో దళితులకు దీక్ష చేసే హక్కు కూడా లేదా అని ప్రశ్నించారు. కోడి కత్తి శ్రీను కేసులో జగన్ కోర్టుకు రావాలని దీక్ష చేసిన శీను తల్లి పార్వతమ్మ సోదరుడు సుబ్బ రాజులను జగన్ పోలీసులు అరెస్టు చేయటం సిగ్గుచేటు అన్నారు. వాయి దాలకు రాకుండా, విచారణకు హాజరుకాకుండా స్టేలు తెచ్చుకుం టున్న ముఖ్యమంత్రి కోర్టులను గౌరవించకపోతే సామాన్యులకు న్యాయ వ్యవస్థ పట్ల నమ్మకం ఉండదన్నారు. జగన్ కోర్టుకు వచ్చేంతవరకు తమ ఆందోళన కొనసాగుతుందని, విజయవాడలో త్వరలో కార్యాచరణ ప్రకటిస్తామని మాల మహానాడు అధ్యక్షులు రారా అంజయ్య తెలిపారు. ఈ కార్యక్రమం లో దళిత సంఘాల నాయకులు చప్పిడి వెంగళరావు, జంధ్రాజుపల్లి అంజనే యులు మాదిగ, గంటా సుబ్బారావు, షేక్ ఖాసిం వలి, మేకల ఆదినారా యణ, టిడిపి నాయకుడు తెలగాటోటి జాన్సన్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు ఎక్కడ అన్యాయం జరిగినా పోరాటం చేస్తాం

### మహిళా గర్జన ర్యాలీలో ముస్లిం జాగరణ్ మంచ్ మహిళా అధ్యక్షురాలు షేక్ హుస్సేన్ బీ




ఒంగోలు, మేజర్‌న్యూస్: మహిళలకు ఎక్కడ అన్యాయం జరిగినా పోరాటం చేస్తామని, వారికి అండా నిలుస్తామని ముస్లిం జాగరణ్ మంచ్ మహిళా అధ్యక్షురాలు షేక్ హుస్సేన్ బీ అన్నారు. సోమ వారం ఒంగోలులో నిర్వహించిన మహిళా గర్జన ర్యాలీలో ఆమె మాట్లాడారు. మహిళలకు అన్నీ రంగాల్లో పెద్ద పీట వేయాలన్నారు. ఎక్కడా వివక్షత జరిగా బాధిత మహిళల పట్ల అండగా మేముంటామని భరోసా ఇచ్చారు. ఈ మహిళా గర్జన ర్యాలీలో ముఖ్య అతిథులుగా ముస్లిం జాగరణ్ మంచ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ మహమ్మద్‌బుజ్జి, నాయిబ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ ధరణికోట లక్ష్మీనారాయణ, ముస్లిం జాగరణ్ మంచ్ ఎస్.టి. నాయక్ విభాగ్ రాష్ట్ర అధ్యక్షులు మేఘావత్ సుగ్రీవ్ నాయక్, షేక్ సల్మా, దళిత మహిళ జిల్లా అధ్యక్షురాలు పీలా, కొమ్ము మేరీ, షేక్ ఫాతిమా, షేక్ ఖమర్ జహా, షేక్ అమీనా, షేక్ రజియా, చాట్లగడ్డ నవనీతం, పోతినేని మారుతీలక్ష్మీ కుంచాల సుశీల, యనమల లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## స్పందనలో అర్జీ ఇచ్చిన కాటమల చెన్నకేశవరావు



కంభం, మేజర్‌న్యూస్: స్థానిక కంభం ప్రభుత్వ వైద్యశాలలో ప్రజలకు సరైన వైద్యం అందడం లేదని మరియు డాక్టర్లు వారి ఇష్టం వచ్చినపుడు వచ్చి వెళ్తున్నారని ఈ విషయంపై షెడ్యూల్డ్ కులాల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు కాట మల చెన్నకేశవరావు కంభం తహసీల్దార్ కార్యా లయంలో స్థానిక తహసీల్దార్‌కి స్పందన కార్యక్రమంలో అర్జీ ఇవ్వటం జరిగింది.

కాటమల చెన్నకేశవరావు మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాలలో జరుగుతు న్నటువంటి అన్యాయాలను అధికారులు తొందరగా స్పందించి వైద్యశాల సిబ్బందిపై చర్యలు తీసుకొని పేద ప్రజలకు పూర్తిస్థాయిలో వైద్యం అందేలా చూడాలని కాటమల చెన్నకేశవరావు కోరారు.

## దామచర్లను కలిసిన రావి శేషయ్య



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ఒంగోలు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్‌ను జరుగు మల్లి మండలం అకుచెరువు పాలెం గ్రామానికి చెందిన టిడిపి సాంస్కృతిక సాంస్కృతిక విభాగ అధ్యక్షులు రవి శేషయ్య సోమవారం మర్యాదపూర్వకంగా ఒంగోలులో దామచర్ల జనార్ధన్ కు పుష్పగుచ్ఛమిచ్చి జన్మదిన శు భాకాంక్షలు తెలియపరిచారు. ఈనెల 20వ తేదీన ఒంగోలు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ జన్మదిన శుభాకాంక్షలు తెలియ పరిచారు. 20వ తేదీన తను అందుబాటు లేకపోవడంతో సోమవారం దామచర్ల నివాసం వెళ్లి జన్మదిన శుభాకాంక్షలు తెలియపరచినట్టు సాంస్కృతిక విభాగ అధ్యక్షులు రావి శేషయ్య తెలిపారు. 2029లో మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అవడం ఖాయం అంటూ ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

## బీసీలను నట్టేట ముంచిన జగన్‌రెడ్డి



**మొదటి పేజీ తరువాయి** ఎమ్మెల్యే ఏలూరి జయహో బీసీ వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో 24% ఉన్న బీసీ రిజర్వేషన్ 10 శాతానికి కుదించి రాజకీయంగా రాజ్యాంగ పదవులను రద్దు చేశారని మండిపడ్డారు. ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీకి చెందిన 75 మందికి పైగా బీసీ నాయకులపై హత్యాయత్నం కేసులు నమోదు చేసి మానసిక ఇబ్బందులకు గురిచేసిందన్నారు. మూడు వేలకు పైగా బీసీ సోదరులు ఈ ప్రభుత్వం లో దాడులకు గురయ్యారన్నారు. 14 లక్షల ఎకరాల అసైన్డ్ భూములను కబ్జా చేసి బీసీలకు అన్యాయం చేశారని మండిపడ్డారు. బీసీ సబ్ ప్లాన్ కోసం టిడిపి ప్రభుత్వం 36,475 కోట్లు ఖర్చు చేసిందని వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 76,750 కోట్ల నిధులను దారి మళ్లించిందని పేర్కొన్నారు. 16 యూనివర్సిటీల పదవుల్లో 9 మందికి టిడిపి ప్రభుత్వంలో బీసీలకు ఇస్తే ఇప్పుడు ఒకరికి మాత్రమే వైసిపి ఇచ్చిందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో బీసీలకు స్కాలర్షిప్లు ఎన్టీఆర్ విదేశీ విద్య ఆదరణ పథకం బిసి కార్పొరేషన్ నిధులు చంద్రన్న పెళ్లి కానుక తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ పథకం ఏపీ స్టడీ సర్కిల్ పథకాలను అమలు చేసిందన్నారు. దీని ద్వారా లక్షలాదిమంది బీసీలకు భరోసా అందించింది అన్నారు. బీసీలకు 30 పథకాలను వైసిపి ప్రభుత్వం రద్దు చేసి తీవ్ర అన్యాయం చేసిందన్నారు. బీసీల భవిష్యత్తుకు బీసీ రక్షణ చట్టాన్ని తీసుకొచ్చేందుకు చంద్రబాబు హామీ ఇచ్చారన్నారు. బీసీల అభివృద్ధి లక్ష్యంగా తెలుగుదేశం ప్రభుత్వం పని చేసిందని రానున్న కాలంలో బీసీలకు అండగా తెలుగుదేశం ఉంటుంద న్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ పార్లమెంట్ అధ్యక్షులు కొత్తవరపు జనార్ధన్, సీనియర్ నాయకులు గుంజి వెంకట్రావు, కొడూరు శేషబ్రహ్మచారి, నక్కల రాఘవ, సింగయ్య రామాంజనేయులు, షేక్ రజాక్, వాసు, జగన్ రాఘవయ్య రామాంజనేయులు నాగరాజు ఉమా వడ్లమూడి సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

## యానాది ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు

**మొదటి పేజీ తరువాయి** ఇచ్చారు. కార్పొరేషన్ ద్వారా ప్రతి ఒక్కరికి లోన్లు అందించేలా బాధ్యత తీసుకొని వారికి భరోసా ఇచ్చేందుకు తెలుగుదేశం సిద్ధంగా ఉందన్నారు. తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు.

### నాగరాజుపల్లికి చెందిన 10 కుటుంబాలు చేరిక

నాగరాజు పల్లికి చెందిన యానాదుల ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే ఏలూరి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో వెల్లంపల్లి అంకమ్మ రావు, బుడురి పవన్, పొట్లూరి ఏసుదాసు, రాపూరి దుర్గాప్రసాద్, బుడూరి మహేంద్ర, సిహెచ్ విజయ్ కాంత్, పార్మూరి ప్రవీణ్ హుమార్, బి.మణి కుమార్‌లతో పాటు పలువురు చేరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మిన్నకంటి రవి, విజయ్‌కాంత్, సోమ్లానాయక్, రాజానాయక్, రాముడు నాయక్, స్వామి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

### ఏలూరి సమక్షంలో టిడిపిలో చేరిన వైసీపీ నేత పుట్టా

మార్టూరుకు చెందిన వైసీపీ నేత పుట్టా అయ్యప్ప స్వామి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆయనకు ఎమ్మెల్యే ఏలూరి తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు. ఆయన సతీమణి నవ్య ప్రస్తుతం వైసీపిలో 17వ వార్డు మెంబర్‌గా కొనసాగుతున్నారు. ఈ సందర్భంగా అయ్యప్పస్వామి మాట్లాడుతూ ఎమ్మెల్యే ఏలూరి చేసిన అభివృద్ధి ఆయన సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితుడై పార్టీలో చేరినట్లు తెలిపారు.



## ఘనంగా సీతారాముల కళ్యాణం



ఒంగోలు, మేజర్‌న్యూస్: అయోధ్యలో బాలరాముడి ప్రతిష్ఠ సందర్భంగా నగరంలోని సంతపేటలో గల శ్రీవీరాంజనేయస్వామి దేవాలయంలో 21 రోజుల పాటు 14సార్లు మన్యుసూక్త పూర్వక అభిషేకాలు, సోమవారం శ్రీసీతారామ కళ్యాణం ఆలయపూజారి మతంపల్లి దుర్గేష్ ఆధ్వర్యంలో బ్రహ్మశ్రీ వేదమూర్తులు మతంపల్లి దక్షిణామూర్తి నేతృత్వంలో బ్రహ్మశ్రీ గురుడాధి బాలమురళీ కృష్ణ దంపతులు, కొల్లూరి శ్రీహరి రావు దంపతులు నిర్వహించారు. ఈకార్యక్రమంకు అనుసంధాన కర్తగా బ్రహ్మ జోశ్యుల కృష్ణ కిషోర్ వ్యవహరించారు.

## విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని నాలుగవ వార్డు మండల పరిషత్ ప్రాథమికోన్నత ఉర్దూ పాఠశాల నందు ఎనిమిదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసిన ట్యాబ్ లను మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని విద్యార్థులు భవిష్యత్తును తీర్చేందుకు ఉచితంగా ట్యాబులు పంపిణీ చేసిన ఘనత సీఎం జగన్ మోహన్ రెడ్డికి దక్కిందని అన్నారు. బతుకులు మారాలంటే తలరాతలు మారాలి తలరాతలు మారాలంటే చదువు అనే ఒక ఆస్తి ద్వారానే మారుతుందని ఆయన అన్నారు .విద్యార్థులు ఉన్నత చదువులు చదివి మంచి ఉత్తీర్ణత సాధించి భవిష్యత్తులో ఉన్నత స్థానంలో ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈవోలు డివి సుబ్బారావు, నారాయణరెడ్డి, ప్రధానోపా ధ్యాయులు సైమన్, గోపాలకృష్ణ, మహాలక్ష్మి, సనావుల్ల, వైసిపి నాయకులు దాసరి మురళి, షఫీ ఆజాద్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన దద్దాల



కనిగిరి, మేజర్‌న్యూస్: జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్‌ను కనిగిరి వైసిపి ఇంచార్జి దద్దాల నారాయణ ,పీడీసీసి బ్యాంకు చైర్మన్ వైఎం ప్రసాద్ రెడ్డి, కనిగిరి, వెలిగండ్ల జడ్పిటీసీలు మడతల కస్తూరిరెడ్డి, గుంటక తిరుపతిరెడ్డిలు సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. వారి వెంట వైసిపి నాయకులు వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, ఎస్.మోహన్ రెడ్డి, ఎం.గోపాల్ రెడ్డి, ,ఓకే రెడ్డి, ప్రకాష్ రెడ్డి, ఫణీంద్ర, ఎం.బాబు, శ్రీహరిరెడ్డి, పిల్లి లక్ష్మీనారాయణ రెడ్డి తదితరులు ఉన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె నియోజకవర్గం చెరుకుపల్లి మండలం వైఎస్ఆర్ పార్టీ సీనియర్ దళిత నాయకులు ప్రముఖ న్యాయవాది బొనిగల విజయ్ కుమార్ ఇటీవల కాలంలో ప్రమాదం జరిగి వైద్యశాల చికిత్స పొందుతున్న స్థానిక నాయకుల ద్వారా తెలుసుకొని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు వైద్యశాలకు వెళ్లి పరామర్శించి వైద్య బృందంతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరి ఈ వైద్యం ద్వారా ఎక్కువ మొత్తంలో ఖర్చు అవుతుందని ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులతో ఇబ్బంది పడకూడదని మంచి మనసుతో ఆలోచించి తమ సిబ్బంది ద్వారా సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేయించి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితో మాట్లాడి 11 లక్షల రూపాయలను మంజూరు చేయించారు. ఆ చెక్కును సోమవారం స్థానిక వైయస్సార్ పార్టీ కార్యాలయంలో చెరుకుపల్లి మండల పరిషత్ అధ్యక్షులు మత్తి దివాకర్ రత్న ప్రసాద్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు ఈ సందర్భ ంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మా ఆర్థిక స్థితిగ తులు గమనించి మా పట్ల ప్రేమను చూపి చెక్కును ఇప్పించిన రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమ ణారావుకు జీవితాంతం రుణపడి ఉంటామని వారు తెలిపారు.

## వైభవంగా రాములోరి విగ్రహాల ప్రతిష్ట



వేమూరు(భట్టిప్రోలు),మేజర్ న్యూస్: వేమూరు మండలంలోని చావలి గ్రామంలోనున్న గాజుల వారి వీధిలోని తూర్పు రామాలయం లో గతంలో ఉన్న విగ్రహాలు దెబ్బతినడంతో ఆ విగ్రహాల స్థానంలో సోమవారం మధ్యాహ్నం పాల రాతి విగ్రహాలను పునః ప్రతిష్టించారు. అయోధ్య రామ మందిరం ప్రతిష్ట సమయంలోనే చావలిలో కూడా విగ్రహాల ప్రతిష్ట వైభవంగా జరిపారు. వైఖానస ఆగమ పండితులు మాధవ్ కుమార్ ఆధ్వర్యం లో మూడు రోజుల పాటు జరిగిన క్రతువులు లోకహి తార్థం ప్రత్యేక హెూమాలు జరిపి యంత్ర ప్రతిష్టాపనతో పాటు విగ్రహాలకు ప్రాణ ప్రతిష్ట చేశారు.ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ సభ్యులు గాజుల విజయ సారధి, జడ్పిటిసి గాజుల హేమలత, సొసైటీ అధ్యక్షులు భాను ప్రకాష్ గాజులు చిన్న భాను,తాడికొండ చిన్నబ్బాయి దంపతులు,పలువురు దాతలు పాల్గొన్నారు. ఈ సందర్భ ంగా ఆరు వేల మందికి అన్నదానం నిర్వహించారు.

## అగ్నిప్రమాద బాధిత కుటుంబాలకు అనగాని ఆర్థిక సాయం



రేపల్లె, మేజర్‌న్యూస్: అగ్నిప్రమాద బాధిత కుటుంబాలను అన్ని విధాలా ఆదుకుంటామని ఎమ్మెల్యే అనగాని అనగాని సత్య ప్రసాద్ సోదరులు అనగాని శివ ప్రసాద్ అన్నారు. పట్టణంలోని 13 వ వార్డులోని యానాది కాలనీలో ఆదివారం సాయంత్రం జరిగిన అగ్నిప్రమాద బాధిత కుటుంబాలను టీడీపీ శ్రేణులు పరామర్శించారు. బాధిత కుటుంబాలకు తక్షణ సాయం కింద ఒక్కో కుటుంబానికి పది వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సోదరులు టీడీపీ నాయకులు శివప్రసాద్ మాట్లాడుతూ ఎమ్మెల్యే అనగాని సత్య ప్రసాద్ సహాయ సహకారాలతో బాధిత కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటా మ న్నారు. ప్రమాద ఘటన వివరాలను బాధితులను అడిగి తెలుసుకున్నారు. భాదితులు అధైర్యపడొద్దని అన్ని విధా లుగా ఆదుకుంటామని చెప్పారు. ఈ మేరకు అన గాని సత్య ప్రసాద్ పంపించిన పది వేల రూపాయల ఆర్థిక సాయంను బాధిత కుటుంబాలకు అందించినట్లు చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# ఎంప్లాయ్మెంట్ ఎక్స్ఛేంజ్ వెబ్ పోర్టల్ ను ప్రారంభించిన సంయుక్త కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్: ఉపాధి శిక్షణశాఖ నూతనంగా రూపొందించిన ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ వెబ్ పోర్టలు సంయుక్త కలెక్టర్ సిహెచ్. శ్రీధర్ సోమవారం (22-1-2024) న ప్రారంభించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతకు ప్రపంచ వ్యాప్తంగా ఉపాధి అవకాశాల సమాచారం తెలియజేస్తూ, ఆన్లైన్లో దరఖాస్తు చేసుకునేందుకు ఈ వెబ్ పోర్టల్ను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. అలాగే నిరుద్యోగ అభ్యర్థులకు ఆన్లైన్ సేవలు, ఎంప్లాయిమెంట్ రిజిస్ట్రేషన్ రెన్యువల్, అదనపు అర్హతలు నమోదును ఈ పోర్టల్ సులభతరం చేస్తుందన్నారు. జిల్లా ఉపాధి అధికారి ఎస్.విష్ణు మూర్తి మాట్లాడుతూ ప్రభుత్వ,ప్రైవేట్ ఉద్యోగమేదైనా దానికి సంబంధించిన సమాచారం అధికారికంగా తెలుసుకుని,దరఖాస్తు చేసుకునేందుకు అనువుగా ఈ పోర్టలు తీర్చిదిద్దినట్లు చెప్పారు.%జుఎజూశ్రీశీఎవతీం.ఖజూ.స్త్రశీఱ.ఱఅ% వెబ్సైట్లో ఆధార్, ఫోన్ నంబర్ ద్వారా లాగిన్ అయి విద్యాఅర్హతలు వివరాలను పోర్టల్లో నమోదు చేయగానే మొబైల్కు సంక్షిప్త సందేశం వస్తుందని, అభ్యర్థుల వివరాలు జిల్లాస్థాయి అధికారికి చేరి, వారి ఆమోదంతో ఎంప్లాయిమెంట్ రిజిస్ట్రేషన్ నెంబర్ తెలియజేస్తారన్నారు. ఈ పోర్టల్ రిజిస్ట్రేషన్, రెన్యువల్, అదనపు అర్హతలు నమోదు చేసుకోవచ్చన్నారు. గతంలో జిల్లా ఉపాధి కార్యాలయంలో ఎంప్లాయి మెంట్ రిజిస్ట్రేషన్ చేసుకుని ఉన్న అభ్యర్థులు పాత కార్డు నంబరుతో వివరాలను సరి చూసుకుని కొత్త ఎం ప్లాయి మెంట్ కార్డుకు పొందవచ్చన్నారు. కార్యక్ర మం లో జూనియర్ ఎంప్లాయిమెంట్ అధికారిని కే.ర మాదేవి, యంగ్ ప్రొఫెషనల్ హారిక సౌగంధి పాల్గొన్నారు.

# బీసీల వెన్ను విరుస్తున్న జగన్ రెడ్డి: దివి రాంబాబు



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో బీసీలపై అక్రమ కేసులు బనాయించి బీసీల వెన్ను విరుస్తున్నారని రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు దివి రాంబాబు అన్నారు. సోమవారం రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు రేపల్లె శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ ఆదేశాలు తో జయహెూ బీసీ సదస్సు ఆర్యవైశ్య కళ్యాణమండపం నందు చెరుకుపల్లి టౌన్ టిడిపి ఆద్యక్షుడు నాగుల పున్నారావు అధ్యక్షత నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర టీడీపీ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు దివి రాంబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ద్వారానే బీసీ లకు రాజకీయ ప్రాధాన్యత లభించిందని గుర్తు చేస్తూ ప్రస్తుత ప్రభుత్వం లో బీసీ పేరు వల్లించడం తప్ప బీసీ లకు చేసిందేమి లేదన్నారు.ఈ ప్రభుత్వం లొ రాష్ట్రంలో 74 మంది బీసీ లను క్రూరంగా హత్య చంపబడ్డారని,5వేల మంది బీసీ నాయకులపై అక్రమ కేసులు పెట్టి నిర్బంధించారని, 75,760 కోట్లు బీసీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లాయని,ఆధరణ తో పాటు 30 సంక్షేమ పథకాలు రద్దు చేసారని ఆయన తెలిపారు.13 బీసీ భవనాలు,1187 కమ్యూనిటీ హాళ్ళ నిర్మాణాలను ఈ ప్రభుత్వం నిలిపి వేసిందని,సామాజిక న్యాయం సాకుతో అనేక రాజ్యాంగ పదవుల్లో బీసీ లను దూరం చేసి ఒకే సామాజిక వర్గానికి చెందిన వారికిచ్చారన్నారు.పచ్చని చెట్లు తగలబెట్టడం,ప్రశ్నించే బీసీ నేతలపై దాడులు చేయడం, ఆస్తులు ధ్వంసం చేయడం పరిపాటయ్యం దన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీ లకు ప్రత్యేక చట్టం,బీసీ కార్పొరేషన్ లకు నిధులు కేటాయింపు,స్థానిక ఎన్నికల్లో బీసీ లకు రిజర్వేషన్లు పెంపు,సంక్షేమ కార్యక్రమంలో బీసీ లకు పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు. అనంతరం సభలో జయహెూ బీసీ కరపత్రాలు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో జీవీ నాగేశ్వరావు, బాపట్ల పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షులు ఉప్పాల సాంబశివరావు, రేపల్లె నియోజకవర్గం పొలిటికల్ మేనేజర్ పూషడపు కుమారస్వామి, క్లస్టర్ ఇన్చార్జి ఉయ్యూరు శివకృష్ణ, మండల తెలుగు యువత అధ్యక్షులు కాటూరి నాగేశ్వరరావు, కందుల వెంకటేశ్వరరావు, దివి శ్రీనివాసరావు, ఈ ఊరి దుర్గాప్రసాద్, సుధాకర్, రామారావు, నాగుల రామకృష్ణ, తాతా సీతయ్య, వంగర శ్రీనివాసరావు, కాటూరి శ్రావణ్ కుమార్, దాసరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి మహిళా లక్షాధికారి కావాలి



కర్లపాలెం, మేజర్‌న్యూస్: ప్రతి డ్వాక్రా మహిళా లక్షాధికారి కావాలని బాపట్ల క్లస్టర్ ఏరియా కో ఆర్డినేటర్ సుబ్బారావు అన్నారు.కర్లపాలెం మండలంలోని రాజులపాలెం రామాలయం వద్ద భవిత మహిళా గ్రామ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బాపట్ల క్లస్టర్ ఏరియా కోఆర్డినేటర్ య.సుబ్బారావు పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలను లక్షాధికారులు చేయడం కోసమే అనేక రకమైనటువంటి పథకాలను ప్రభుత్వం ప్రవేశపెడుతుందని , వీటితోపాటు వైయస్సార్ ఆసరా నాలుగో విడత జమ చేయడం జరుగుతుందని , కర్లపాలెంకు 10 కోట్లు రావడం జరుగుతుందని దీంతోపాటు జీవనోపాదులు మెరుగుపరచడం కోసం మహిళలు అత్యధిక ఆదాయం పొందుతున్నటువంటి గేదెల కొనుగోలు కోసం పీ.ఎం.ఈజీ.పి కింద రెండు లక్షల రూపాయలకు రెండు గేదెలు మంజూరు చేసి 70 వేల రూపాయల సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందని అలాగే గేదె కొనుగోలు చేయాలనుకున్న వారికి స్త్రినిది నుంచి బ్యాంకు నుంచి విరివిగా లోన్లు ఇవ్వడం జరుగుతుందని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏ పి ఎం శ్రీనివాసులు రెడ్డి సి సి పూర్ణచంద్రరావు ,వి ఓ ఏ రాజ్యలక్ష్మి డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

# రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు సీఎం అవ్వాలి: శంకర్



చెరుకుపల్లి, మేజర్ న్యూస్: తిరిగి రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని బలుసుల పాలెం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పేరం శంకర్ బాబు అన్నారు. సోమవారంబలుసుల పాలెం పంచాయతీ పరిధిలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత నిరుద్యోగికి ఒక ఉద్యోగం కూడా ఇచ్చిన పాపాన పోలేదన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే డీఎస్సీ ప్రకటిస్తామని చెప్పి యువతను మోసం చేశారన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో మంత్రి బొత్స సత్యనారాయణ త్వరలో డీఎస్సీ ప్రకటిస్తామని చెప్పటం హాస్యాస్పదంగా ఉందన్నారు. జగన్మోహన్ రెడ్డి మాటలు నమ్మి యువత మోసపోయే పరిస్థితిలో లేరన్నారు. నిత్యవసర సరుకులు ధరలు పెరగటంతో సామాన్య ప్రజలు బెంబేలెత్తిపోతున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారన్నారు. అనంతరం తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టో కరపత్రాలను ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు కాటూరి శ్రావణ్ కుమార్ కాటూరు శ్రీనివాసరావు షేక్ జున్నుగూడ షేక్ ఆశిక్ కాటూరు శివనాంచారయ్య దాసరి నాగరాజు దాసరి నాగ వీరబ్రహ్మం కాటూరి రామ్మోహన్రావు తదితరులు పాల్గొన్నారు.

## రహదారి నిర్మాణంకు శంకుస్థాపన పూజలు



కర్లపాలెం,మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం పేరలి గ్రామంలో శ్రీ పేరలమ్మ తల్లి గుడి దగ్గర నుంచి తుమ్మలపల్లి రోడ్డు వరకు, అలాగే మేకలవారిపాలెం శ్మశాన వాటికకు వెళ్లే మార్గంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న నూతన రహదారికి బాపట్ల శాసనసభ్యులు మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి శంకుస్థాపన పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీ రచయిత కోన వెంకట్ , గ్రామ సర్పంచ్ మల్లెల వెంకటేశ్వర్లు ,మండల కన్వీనర్ ఏడుకొండలు, ఉపాధ్యక్షుడు కాగిత బుల్లియ్య, ఇతర వైసీపీ నాయకులు

## భక్తి భావం సీతారాముల బొమ్మ ఉప్పుతో వేసిన వాసవి



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: హిందువుల చిరకాల స్వప్నం అయోధ్య లోని బాల రాముడు ప్రతిష్ట మహెూత్సవం సందర్భంగా చెరుకుపల్లి రామకృష్ణ నగర్‌కు చెందిన పిఓపిఆర్డి శ్రీనివాసరావు కుమార్తె కే వాసవి ఉప్పుతో సీతారాముల బొమ్మలను వేసి భక్తి భావం చాటుకుంది. వాసవి వేసిన సీతారాముల బొమ్మలను చూసేందుకు చుట్టుపక్కల ప్రజలు వచ్చి ఆమెను అభినందించారు.

## ప్రజా ప్రతినిధులను కలిసిన రూరల్ సీఐ



రేపల్లె, మేజర్‌న్యూస్: సాధారణ బదిలీలో భాగంగా తాడేపల్లి అర్బన్ నుంచి రేపల్లె రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బదిలీపై వచ్చిన ఏ మల్లిఖార్జునరావు సోమవారం రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావును నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ ఈవూరి గణేష్ లను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.



## చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా బాలాజీ



రేపల్లె, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా సిపిఐ రేపల్లె ఏరియా కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ ఏన్నికయ్యారు. గుంటూరు జిల్లా మంగళగిరిలోని శ్రీ మార్కండేయ పద్మశాలీయ కళ్యాణ మండపం నందు ఈ నెల 20,21 తేదీలలో జరిగిన ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర 13వ మహాసభలో బాలాజీ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా నియమితులైయ్యారు. ఈ సందర్భంగా సోమవారం స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రెండు రోజుల పాటు జరిగిన మహాసభల్లో చేనేత కార్మికులు, సహకార సంఘాలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించి తీర్మానాలు చేయడం జరిగిందన్నారు. చేనేత సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తులో జరిగే పోరాటాల్లో తన వంతు కృషి చేయనున్నట్లు బాలాజీ తెలిపారు. ఈ మేరకు పలువురు సీపీఐ నాయకులు గొట్టుముక్కల బాలాజీని అభినందించారు.

## స్పందనకు ఆరు అర్జీలు ఆర్డీఓ



రేపల్లె, మేజర్‌న్యూస్: స్పందన అర్జీలను సత్వరం పూర్తిచేయాలని రెవిన్యూ డివిజనల్ అధికారిణి బి.ఎస్. హేల షారోన్ అదేసించారు స్థానిక కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమం లో మొత్తం ఆరు అర్జీలు అందా యన్నారు. కొల్లూరు మండలం కిష్కిందపాలెం నుంచి ఇండ్ల స్థలములు ప్రక్కన గల పోరంబోకు ఆక్రమణలు తొలగించమని కోరుతూ ఒక అర్జీ, అదే మండలానికి చెందిన అనంతవరం గ్రామానికి సంబంధించిన భూములయందు గవర్నమెంట్ ఆక్రమణలు తొలగించమని కోరుతూ మరొక అర్జీ వచ్చాయన్నారు. భట్టిప్రోలు మండలం పెదలంక గ్రామం నందు ఆర్ అండ్ బి రోడ్డు పక్కన గల ఆక్రమణలు తొలగించమని కోరుతూ ఒక అర్జీ, పెద్దలంక గ్రామం నందు బరియల్ గ్రౌండ్ మంజూరు చేయవలసిందిగా కోరుతూ అర్జీ అందాయని తెలిపారు. రేపల్లె మున్సిపాలిటీ నందు గల తన పొలమును ఆన్లైన్ చేయవలసిందిగా కోరుతూ ఒక అర్జీ మండలంలోని అరవపల్లి గ్రామం నందు తన పొలమునకు సంబంధించిన సర్వే రిపోర్ట్ మంజూరు చేయవలసిందిగా కోరుతూ ఒక అర్జీ అందాయని తెలిపారు.

## ఎంపీ బాలశౌరికి ఘన స్వాగతం



వేమూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విడి జనసేన పార్టీలో చేరబోతున్న బందరు పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలసౌరి కి వేమూరు నియోజకవర్గం లోని జనసేన పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు.సోమవారం పార్లమెంటు సభ్యుడు వల్లభనేని బాలసౌరి మోపిదేవి ఆలయంలో పూజా కార్యక్రమాల నిమిత్తం ఇటువైపుగా వెళుతుండగా జనసేన పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు.వేమూరు నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త ఊసా రాజేష్ నేతృత్వంలో భారీ గజమాలతో ఆయనకు స్వాగతం పలికారు. జంపని,వేమూరు, కొల్లూరులో మండలాలలోని పార్టీ శ్రేణులు పూలమాలల తోఘనంగా సత్కరించారు.జంపని గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహాలకు, వేమూరులో ని పొట్టి శ్రీరాములు, కొణిజేటి రోశయ్య ల విగ్రహాలకు ఆయన చే పూలమాలలు వేయించారు,భారీగా బాణసంచా కాల్చి బాలసౌరికి ఘన స్వాగతం పలికారు.కార్యక్రమంలో వేమూరు నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త ఊసా రాజేష్, చావలి గ్రామ సర్పంచ్ విష్ణుమొలకల శ్రీనివాసరావు, వాగోలు రమేష్,దాది సీతారామయ్య,దాసరి శ్రీనివాసరావు,వి సుధాకర్, సూర్యనారాయణ,గాజుల తిరుమలరావు,వెలివేల ధర్మేంద్ర, రాకేష్,కొల్లూరు మండల పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షిప్త సవరణ ఓటర్ జాబితా విడుదల చేసిన జిల్లా కలెక్టర్





బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రత్యేక సంక్షిప్త సవరణ ఓటర్ల తుది జాబితాను జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా సోమవారం విడుదల చేశారు. ప్రచురించిన ఓటర్ల తుది జాబితా విడుదలపై సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్లో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు.ప్రత్యేక సంక్షిప్త సవరణ ఓటర్ల తుది జాబితాను అత్యంత పారదర్శకంగా రూపొందించామని జిల్లా కలెక్టర్ ప్రకటించారు. జిల్లాలో పురుష ఓటర్లు 6,22,526 ఉండగా, మహిళా ఓటర్లు 6,52,941 ఉన్నారన్నారు. 73 మంది ఇతర ఓటర్లు ఉన్నారన్నారు. మొత్తంగా జిల్లాలో 12,75,540 మంది ఓటు హక్కు పొంది ఉన్నారని వివరించారు. జిల్లాకు వచ్చిన ఈవీఎంలు, కంట్రోల్ యూనిట్లు, వివిప్యాట్స్ యంత్రాలన్ని రాజకీయ పార్టీల సమక్షంలో మొదటి దశ పరిశీలన ప్రక్రియ పూర్తయిందన్నారు. జిల్లాలో 1,510 పోలింగ్ కేంద్రాలు ఉండగా, అందులో విద్యుత్, తాగునీరు, ర్యాంప్ వంటి సౌకర్యాలు కల్పించామన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు అన్ని సిద్ధం చేశామన్నారు. ప్రత్యేక సంక్షిప్త ఓటర్ల సవరణ జాబితా రూపొందించే క్రమంలో ఇంటింటా సర్వే సమర్ధంగా పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ తెలి పారు. రాజకీయ పార్టీల నుంచి వచ్చిన 39,754 ఫిర్యాదులను స్వీకరించి సమగ్రంగా విచారణ జరిపించామన్నారు. అత్యంత పారదర్శకతతో విచారణ పూర్తి చేసి దరఖాస్తులన్నీ పరిష్కరించామన్నారు. గతేడాది జనవరి ఆరవ తేదీ నుంచి ఇప్పటివరకు ఒక లక్ష 84,292 దరఖాస్తులు నమోదయ్యాయన్నారు. ఒక లక్ష 55,426 దరఖాస్తులను విచారించామన్నారు. మిగిలిన 28,547 దరఖాస్తులు తిరస్కరించామన్నారు. తప్పుడు ఫిర్యా దులు చేసిన వారిని గుర్తించి ఎన్నికల కమిషన్ ఆదే శాల మేర కు చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి పి.వెంకటరమణ, ఆరు నియోజక వర్గాలఈ ఆర్ఓలు, పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో రాములవారి దేవాలయాలలో వేడుకలు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: అయోధ్య రాములవారి ప్రతిష్ట మహోత్సవ వేడుకల సందర్భంగా భట్టిప్రోలు మండల పరిధిలో అత్యంత భక్తి శ్రద్ధలతో దేవాలయాలలో, రామాలయాలలో, ప్రత్యేక పూజలు జరిగాయి.స్థానిక వాసవి క్లబ్ అధ్యక్షులు బూర్లె సుబ్బారావు మరియు భట్టిప్రోలు అద్దేపల్లి ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో భట్టిప్రోలు లో ఏకాహంగా శ్రీరామ జయరామ జయజయరామ,హనుమాన్ చాలీసా పారాయణ నిర్వహించారు.వాసవి క్లబ్,వనిత క్లబ్, మహిళా సంఘం సహకారంతో ప్రసాద వితరన కార్యక్రమాలు నిర్వహించారు. అదే విధంగా భట్టిప్రోలు లోని కాపుల బజారు లో గల శ్రీ కోదండ రామాలయంలో మహిళలు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. రాములవారికి ప్రత్యేక అలంకరణతో పాటు పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేశారు. వెల్లటూరు క్రాప రవికుమార్ యూత్ ఆధ్వర్యంలో కాషాయ జెండాలతో ద్విచక్ర వాహనాలతో శోభా యాత్ర కార్యక్రమం నిర్వహించారు.మండలంలోని అన్ని రామాలయలలో దీపోత్సవాలు భజన సంకీర్తనలు ప్రసాద వితరణ చేశారు. ఐలవరంలో గ్రామంలో జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు,వామనపల్లి కోటేశ్వరరావు,కొసనం భాస్కర వెంకటరమణ,దీపాల సత్యనారాయణ,మాచర్ల రంగారావు తదితరుల ఆధ్వర్యంలో శోభాయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో బూర్లె అరుణ కుమారి,మాటూరు గృహలక్ష్మి, మానేపల్లి ధనలక్ష్మి,తూనుగుంట్ల నాగ సుధారాణి,తూనుగుంట్ల వెంకటేశ్వరగుప్త,కొత్త నాగ వెంకట రవితేజ,బుర్లె చంద్రశేఖర్,వనిత క్లబ్ సభ్యులు కోట జయలలిత,బేబీ రాణి,మద్దుల లక్ష్మి కుమారి,యండూరి సూర్యప్రభ,మార్టూరు లక్ష్మీ సుజాత తమ్మన మాధవి,మానెపల్లి శశికళ,పాలకుర్తి నిర్మల,మానెపల్లి ధనలక్ష్మి, తూనుగుంట్ల హారిక,ఆలపాటి ఉషా,మాటూరి లక్ష్మి,బి.శ్రీవాణి,సిరం మాధురి,తదితర మహిళా భక్తులు పాల్గొన్నారు.

## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కిట్లు పంపిణీ



రేపల్లె, మేజర్‌న్యూస్: పేదలను ఆదుకోవడంలో లైన్స్ క్లబ్ అన్ని విధాలుగా ముందుంటుందని లైన్స్ క్లబ్ ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ శరత్ బాబు అన్నారు సోమవారం మండల పరిధిలో గల పెనుమూడి పంచాయతీలో నివాసం ఉంటున్న ఎస్టీ కాలనీ సభ్యులకు సైక్లోన్ కిట్స్ అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదం జరిగిన వెంటనే బాధితులు ప్రాణరక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన కోరారు. అంతేకాకుండా పెనుమూడి పంచాయతీలో నివాసం ఉంటున్న ఎస్టీ కాలనీవాసులకు ప్రభుత్వం ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తే 50 గృహాలను నిర్మించడానికి తాము సిద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు. అనంతరం వంద కుటుంబాల వారికి కిట్స్,60 కుటుంబాల వారికి మంచినీటి బిందెలు అందచేశారు.ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ రీజనల్ చైర్మన్ రఘుపతిరావు, జిల్లా చైర్మన్ కాటూరు శివ నాగబాబు, అధ్యక్ష కార్యదర్శులు అడిగోపుల రామారావు, సుబ్రహ్మణ్యం మాస్టారు, డోనర్ పరుచూరి శ్రీనాథ్, సభ్యులు సుబ్బారావు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బాపట్ల ఇంజినీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో జాతీయ సదస్సు



బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్:బాపట్ల ఇంజినీరింగ్ కళాశాల రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా ఈ నెల 29 నుండి 31 వరకు జాతీయ సదస్సు కెమిస్ట్రీ, మెటీరియల్ సైన్స్ అండ్ క్వాంటం కంప్యూటింగ్‌ల సమ్మేళనం అనే అంశం నందు నిర్వాహిస్తున్నారు. ఈ కార్యక్రమమునకు సంబంధించిన కరపత్రంను బాపట్ల ఎడ్యుకేషనల్ సొసైటీ పాలకవర్గ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు, కార్యదర్శి మానం నాగేశ్వరరావు విడుదల చేసారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు, ఇటువంటి కార్యక్రములు పరిశోధకుల నందు వినూత్నా ఆలోచనలు పెంపొందుటకు దోహదపడతాయని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నజీర్ షేక్ మాట్లాడుతు, ఈ సమావేశం కెమిస్ట్రీ, మెటీరియల్ సైన్స్ మరియు క్వాంటం కంప్యూటర్స్ యొక్క ఇంటర్ డిసిప్లినరీ రంగాలలో మేధో సంభాషణ మరియు అన్వేషణకు కేంద్రంగా మారుతుంది అన్నారు. ఈ జాతీయ సదస్సు కన్వీనర్ గా రసాయన శాస్త్ర విభాగం అధిపతి డాక్టర్ సీహ్. సుబ్రహ్మణ్యం, కో-కన్వీనర్ గా డాక్టర్ వీ. మాధవ రావు మరియు ఆర్గనైజింగ్ సెక్రటరీ గా డాక్టర్ కే. ప్రసాద రావు వున్నారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిలు పాలకవర్గ ఉపాధ్యక్షులు దొప్పలపూడి రామ్మోహన్ రావు, గెల్లి దిలీప్ కుమార్, జాయింట్ సెక్రటరీ కొమ్మినేని హరి పద్మ ప్రసాద్, కోశాధికారి తాళ్ళూరి రామకృష్ణ రావు తో పాటూ కెమిస్ట్రీ టీచింగ్, నాన్-టీచింగ్ స్టాఫ్ మరియు సైన్స్ అండ్ హ్యుమానిటీస్ విభాగాధిపతులు పాల్గొన్నారు.

## శ్రీరాముని పల్లకి సేవలో అన్నం సతీష్ ప్రభాకర్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్:బాపట్ల పట్టణం, భీమావారిపాలెం కోదండ రామాలయం నందు ది.22.01.2024 న అయోధ్యలో బాల రాముని దివ్య ప్రతిష్ఠ పురస్కరించుకుని విశేష పూజలలో పాల్గొని పల్లకి సేవ లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆలయ కమిటీ పెద్దలు రౌతు రామాంజనేయులు, లేళ్ళ నరేంద్ర, లేళ్ళ రమేష్, లేళ్ళ వెంకటప్పయ్య, జిట్టా ప్రమీలా రాణి, లేళ్ళ శ్రీనివాసరావు, అందెల శివ పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి మంచి నీటి కుళాయి ఏర్పాటు



రేపల్లె, మేజర్‌న్యూస్: పంచాయతీ పరిధిలో ప్రతి ఇంటికి జలజీవన్ మిషన్ పథకం ద్వారా మంచినీటి కుళాయిలు ఏర్పాటు చేస్తున్నామని రాజు కాల్వ గ్రామ సర్పంచ్ జిల్లా వ్యవసాయ సలహా సంఘం సభ్యులు తలశీ ల శ్రీనివాసరావు (రాజుకాల్వ శ్రీను) అన్నారు. జల జీవన్ మిశ్రమం ద్వారా ప్రతి ఇంటికి అందిస్తున్న కుళాయిల నిర్మాణ పనులను అధికారులతో కలిసి పరిశీలించారు అనంతరం ఆయన మాట్లాడుతూ మండల చరిత్రలో ఒక పంచాయతీకి 86.50 లక్షల నిధులు రావడం ఎంతో ఆశ్చర్యం గతంలో తీర ప్రాంతమైన రాజుకాల పంచాయతీలు ప్రక్కనే కృష్ణ నది ఉన్నప్పటికీ వ్యాస సమయంలో మంచినీటి సమస్య అధికంగా ఉండేదని ఈ విషయాన్ని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు దృష్టికి తీసుకెళ్లగా జలజీవన్ మిషన్ ద్వారా నిధులు వచ్చే విధంగా ఎంతో కృషి చేశారని తద్వారా పంచాయతీ లో ప్రతి ఇంటికి మంచినీటి కుళ్లాయి లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. దీంతోపాటు మంచి నీటి ఓవర్ హెడ్ ట్యాంక్ ను అదనంగా ఒక డిప్ బోరు కూడా ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ పనులను పరిశీ లించడానికి గ్రామీణ మంచినీటి సరఫరా విభాగం ఎగ్జి క్యూటివ్ ఇంజనీర్ సిహెచ్ విద్యాసాగర్, డివిజనల్ ఎగ్జి క్యూటివ్ ఇంజనీర్ శ్రీ విజయకుమార్, అసిస్టెంట్ ఇంజ నీర్ గోపాలకృష్ణలు పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయా లని వేసవిలో దాహార్తి సమస్య రాకుండా పనులను వేగవం తంగా పూర్తి చేసి వేసవి నాటికి మంచినీటి సరఫరా చేసే విధంగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని కాంట్రాక్టర్ కు సూచించారు.

# వైసీపీ ప్రభుత్వాన్ని సాగనంపితేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం : ఇంటూరి



కందుకూరు, మేజర్‌న్యూస్: జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపితేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక విద్యుత్ ఛార్జీలు, నిత్యవసర వస్తువులు పెరుగుదలతో సామాన్య ప్రజానీకం బతికే పరిస్థితి లేదన్నారు. టిడిపి ఐదేళ్లపాటు పరిపాలించినా పైసా కూడా కరెంటు చార్జీలు పెంచలేదని, వైసిపి అధికారంలోకి వచ్చాక 200 యూనిట్లు కరెంటు ఉచితం అన్నారేకానీ ఏ ఒక్కరికి ఇవ్వలేదని అన్నారు. విమర్శించారు. రాష్ట్రంలో వైసీపీ నేతల ఇసుక, మట్టి దోపిడీలు ఎక్కువయ్యాయని, రాష్ట్రంలో పేదలను బెదిరించి వారి భూములు కబ్జా చేయడంలో వైసీపీ నేతలు ముందుంటున్నారని నాగేశ్వరరావు విమర్శించారు. మద్యపాన నిషేధం చేశాకే ఓటు అడుగుతానని చెప్పిన జగన్ రెడ్డి, వైసిపి ప్రభుత్వం వచ్చాక నాసిరకం మద్యం తెచ్చి మందుబాబులను కూడా మోసం చేశారు. వైసీపీ పాలనలో నష్టపోయింది బడుగు బలహీన వర్గాలే. వైసీపీ నేతల వేధింపులతో ఎస్సీలు ఆత్మహత్య చేసుకున్నారు. ఎస్సీ, ఎస్టీ, బడుగు బలహీన వర్గాల కోసం ఏర్పాటు చేసిన కార్పొరేషన్ రద్దుచేసి, ప్రజలను మభ్యపరచడానికి బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ పేరుతో వారిని మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. గత తెలుగుదేశం పార్టీ హాయంలో సంక్రాంతి కానుక, క్రిస్మస్ గిఫ్ట్, రంజాన్ తోఫాలతో పేద ప్రజలు పండుగను జరుపుకునే వారని, వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పండుగ కానుకలు రద్దుచేసి పేదవారి ఇంట పండగ వాతావరణం లేకుండా చేశారని, రానున్న ఎన్నికల్లో పేదల ఆకలి తీర్చే చంద్రన్న గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని నాగేశ్వరరావు అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక మినీ మేనిఫెస్టో చెప్పిన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడం ఖాయమని ముఖ్యంగా మహిళలు, యువత, రైతులు అన్ని విధాలుగా మేలు జరిగేలా పథకాల అమలు చేస్తామని ఇంటూరి నాగేశ్వరరావు హామీ ఇచ్చారు.

# ప్రకాశంలో జైశ్రీరామ్ నినాదాలు

కందుకూరు, మేజర్‌న్యూస్: అయోధ్య రామ మందిరం ఉత్సవం సందర్భంగా సోమవారం బాల రాముడి ప్రాణ ప్రతిష్ట వేళ ప్రకాశం



ఇంజనీరింగ్ కాలేజీలో సెమినార్ హాల్ లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన తెరపై వీక్షించిన వందలాదిమంది విద్యార్థినీ విద్యార్థులు "జై శ్రీరామ్" నినాదాలతో హెూరెత్తించారు. ప్రాణప్రతిష్ట కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తదితరులు తెరను తొలగించగానే కరస్పాండెంట్ కంచర్ల రామయ్య, టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ కే.విజయ్ శ్రీనివాస్ లు వీక్షకులకు కొబ్బరికాయలు ప్రదర్శిస్తూ "జై శ్రీరామ్" నినాదాలు చేయించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు విద్యార్థులకు ప్రాణ ప్రతిష్ట కార్యాన్ని వీక్షిం చేందుకు వీలుగా ఒక పూట తరగతులను రద్దు చేసినట్లు పర్యవేక్షకులు జి.ప్రసాద్ వెల్లడించారు. సైన్స్ అండ్ హ్యూమానిటీస్ డిపార్ మెంట్ హెచ్.ఓ.డి డాక్టర్ సూరియా, సి.హెచ్.బాల బ్రహ్మాచారి, డాక్టర్ శైలేష్, హిమబిందు, సులోచనలు, కార్యక్రమంలో పాల్గొన్నారు. అయోధ్య నుండి భక్తుల ద్వారా అందుకున్న అక్షితల ప్యాకెట్లను అందరికీ పంపిణీ చేశారు.

# రామనామ స్మరణతో మార్మోగిన శ్రీ అంకమ్మ తల్లి ఆలయ ప్రాంగణం

## - డాక్టర్ మల్లికార్జున ఆధ్వర్యంలో ఎల్ఈడి స్క్రీన్ ఏర్పాటు

కందుకూరు, మేజర్‌న్యూస్: అయోధ్యలో బాల రాముని విగ్రహాణ ప్రతిష్ట సందర్భంగా కందుకూరు శ్రీ అంకమ్మ తల్లి ఆలయ ఆవరణలో ఎల్ ఈ డి స్క్రీన్ ద్వారా హరిణి ప్రజా వైద్యశాల డాక్టర్ తన్నీరు మల్లికార్జున ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శ్రీరామ ప్రతిష్టా ప్రత్యక్ష ప్రసారం, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. శ్రీ నటరాజనాట్యమండలి సరస్వతీ



నిలయం వారు చిన్నారులచే ప్రదర్శించిన భరతనాట్య నృత్యం, ఆర్యవైశ్య మహిళలు ప్రదర్శించిన భక్తి నృత్యాలు, బలిజపాలెం వారు ప్రదర్శించిన కోలాటం భక్తులను ఆకట్టుకుంది. శ్రీ అంకమ్మ తల్లి ఆలయ ఈవో కృష్ణవేణి పూజా కార్యక్రమం నిర్వహించి సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని బృందావనం,బలిజిపాలెం, దుర్గమ్మ గుడి, పార్కు వద్ద ఉన్న ఆంజనేయ స్వామి ఆలయం వద్ద నుంచి వడపప్పు పానకం తీసుకుని వచ్చి భక్తులకు పంపిణీ చేశారు.ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో ప్రసాదాలు, మజ్జిగ పంపిణీచేశారు. ఈ సందర్భంగా డాక్టర్ తన్నీరు మల్లికార్జునరావు మాట్లాడుతూ మన అందరి అయోధ్య రాముడు కొలువుతీరుతున్న రోజున దేశంలో ప్రతి ఇంట్లో పండుగ వాతావరణం



నెలకొంది అని అన్నారు. అదేవిధంగా కందుకూరు పట్టణం మొత్తం శోభాయమానంగా తయారైందని అన్నారు. శ్రీరామచంద్రమూర్తి అందరికీ ఆదర్శమని అటువంటి మహనీయుని విగ్రహ ప్రతిష్ట రోజు మనందరికీ పండుగని అన్నారు. అనంతరం శోభాయాత్రగా పోస్ట్ ఆఫీస్ సెంటర్, బ్యాంకు బజార్ మీదుగా పెద్ద బజారులోని కోదండ రామాలయం వద్దకు చేరుకుంది.ఈ కార్యక్రమంలో వందలాది శ్రీరామ భక్తులు జైశ్రీరామ్ అని నినాదాలు చేసుకుంటూ శోభాయాత్ర ముందుకు సాగింది. పెద్ద బజారులోని గాంధీ విగ్రహం వద్ద పబ్బిశెట్టి వరదరాజ భక్తులకు ఐసులు పంపిణీ చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించిన వారికి శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు రవ్వా శ్రీనివాసరావు,ఇన్నమూరి శ్రీనివాసులు మెమొంటోలు అందజేశారు.

# ఎస్పీని కలిసిన దద్దాల, జడ్పీటీసీ గుంటక

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా జడ్పీటీసీ సంఘ అధ్యక్షులు వెలిగండ్ల జడ్పీటీసీ గుంటక తిరుపతి రెడ్డి కనిగిరి వైఎస్ఆర్సీపి దద్దాల



నారాయణ యాదవ్ నేడు జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిశారు. రాబోవు ఎన్నికల్లో కనిగిరి ప్రాంతంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికల ప్రశాంతంగా జరుగుటకు తోడ్పడాలని ఆమెను వారు కోరారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన గొట్టిపాటి



బల్లికురవ, మేజర్‌న్యూస్: మండలంలోని కె.రాజుపాలెం గ్రామంలో పంతంగి మైసయ్య మాతృమూర్తి ఇటీవల కాలం చేయగా అద్దంకి నియోజకవర్గం శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ సోమవారం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం



తెలిపారు. అదేవిధంగా తాళ్లూరి విద్యాసాగర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నాగభైరు బ్రహ్మయ్య మనవడు ఇటీవల మరణించగా వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యు లను పరామర్శించారు. పోతినేని శ్రీనివాసరావు మాతృమూర్తి పున్నమ్మ నిర్యాణమునకు హాజరై వారి చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన మండల నాయకులు, గ్రామ నాయకులు, టిడిపి కార్యకర్తలు ఉన్నారు.

# రామాలయాల్లో ప్రత్యేక పూజలు

## - అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేసిన భక్తులు

పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: అయోధ్య బాల రాముని ప్రాణ ప్రతిష్ట సందర్భంగా పెద్ద దోర్నాల అయినముక్కల, తిమ్మాపురం, రామచంద్రుని కోట, యడవల్లి, చింతల అగ్రహారం, కటకానిపల్లె, వై.చర్లపల్లి, చిన్న గుడిపాడు, చింతల సోమవారం మొదలగు అన్ని గ్రామాలలో ఆయా గ్రామ




పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి. సీతారాముల కళ్యాణ మహెూత్సవం వైభవంగా నిర్వహించారు. వడపప్పు బెల్లం పానకం పంచిపెట్టారు. శతాబ్దాల నుండి ఎదురుచూస్తున్న హిందూ ప్రజల కల నెరవేరిందని రాములవారి భక్తులు తెలిపారు. అనంతరం ప్రతి గ్రామంలో రామాలయం కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. గ్రామాలలో సీతారాముల వారి విగ్రహాలను ఊరేగింపు నిర్వహించారు. సాయంత్రం వేళలో ఐదు దీపాలు వెలిగించి భక్తిశ్రద్ధలను చాటుకున్నారు. మోడీ పిలుపుమేరకు అయోధ్య బాల రాముని ప్రాణ ప్రతిష్ట వైభవంగా జయప్రదం చేశారు. ఈ సందర్భంగా సీతారామ లక్షణ ఆంజనేయ స్వామి



కళాకారుల దేశదారులతో ప్రదర్శించారు. 500 సంవత్సరాల కల నెరవేరిందని భక్తులు ఆనందంలో మునిగిపోయారు. పట్టణంలోని శ్రీ పట్టాభి రామ స్వామి ఆలయం నుండి సీతారామ లక్ష్మణ ఆంజనేయ పంచలోక విగ్రహాలతో పురవీధులలో స్వామిని శోభయాత్రగా బయలుదేరి స్థానిక నట్రా సెంటర్ నుండి ఏర్పాటు చేసిన వంటి కార్యక్రమా స్థలంలో భక్తులకు దర్శనమించినది. జైశ్రీరామ్ జైశ్రీరామ్ అంటూ నినాదాలు చేశారు. గ్రామాలలో జై శ్రీరామ్ జై శ్రీరామ్ అంటూ ఆయా గ్రామాల్లో మారుమోగింది. భారీ సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శించుకున్నారు గ్రామాలలో అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం అన్ని గ్రామాలలో ఇంటి వద్ద 5 దీపాలతో జ్యోతులను వెలిగించారు జైశ్రీరామ్ జైశ్రీరామ్ అంటూ స్వామివారిని తలుచుకున్నారు జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు మహిళలు ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు.

దర్శిలో గరికిపాటి వెంకట్ (ఎన్ఆర్ఐ) పేరు కాదు, ఇప్పుడు బ్రాండ్‌గా నిలిచింది. మూడు నెలల క్రితం జనసేనలోకి రాజకీయ రంగ ప్రవేశం చేసిన గరికపాటి ప్రస్తుతం దర్శిలో ప్రభంజనం సృష్టిస్తున్నారు. రాజకీయాలకు కొత్త నిర్వచనం చెప్పేలా అందర్ని కలుపుకుంటూ ముందుకు సాగుతూ అందరివాడు 'గరికపాటి' అంటూ దర్శిలో దూసుకెళ్తున్నాడు. ఎన్ఆర్ఐల సహకారంతో ప్రతీ గ్రామంలో వాటర్ ప్లాంట్లు, యువతకు ఉపాధి కల్పనకు ప్రస్తుతం సన్నాహాలు చేస్తున్నారు. అనతికాలంలో దర్శిలో అందరివాడిగా నిలిచిన గరికపాటి 'ది గ్రేట్' అంటూ నియోజకవర్గ ప్రజలు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు.

# ది గ్రేట్ 'గరికపాటి'

దర్శిలో ప్రభంజనం సృష్టిస్తున్న గరికపాటి వెంకట్
జనసేనలో చేరిన అనతికాలంలోనే పేరుప్రఖ్యాతలు
జాతీయ ఎడ్ల పందేల పోటీలతో రాష్ట్రవ్యాప్తంగా మార్మోగిన గరికపాటి పేరు
క్రిస్మస్, సంక్రాంతి సంబరాలు అదుర్స్ అనిపించేలా వేడుకలు
త్వరలో ఎన్ఆర్ఐల సహకారంతో ప్రతీ గ్రామంలో వాటర్ ప్లాంట్లకు సన్నాహాలు
నిరుద్యోగ యువత ఉద్యోగ, ఉపాధికి ప్రత్యేక ప్రణాళిక
'ది గ్రేట్ గరికపాటి' అంటున్న దర్శి నియోజకవర్గ ప్రజలు



దర్శి, మేజర్‌న్యూస్:దర్శి నియోజకవర్గంలో జనసేన నాయకులు ఎన్ఆర్ఐ గరికపాటి వెంకట్ అందరి మన్ననలు అందుకుంటున్నారు. రాజకీయాలకు అతీతంగా సేవా కార్యక్రమాలతో పాటు ప్రజల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. అంతే కాకుండా నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు పూర్తి స్థాయిలో కసరత్తు ప్రారంభించారు. ఆయన జనసేనలో చేరిన అనతికాలం లోనే రాష్ట్రవ్యాప్తంగా గరికపాటి పేరు మార్మోగిపోయేలా చేశారు. దర్శిలో అందరికి సుపరిచితుడైన గరికపాటి ఇప్పుడు అందరివాడిగా నిలిచిచారు. జాతీయ స్థాయి ఎడ్ల పందాలు ఏర్పాటు చేసి తెలుగు రాష్ట్రాలు దర్శి వైపు చూసేలా చేశారు. టిడిపి, జనసేన నేతలను సమన్వయం చేసుకుంటూ జాతీయ ఎడ్ల పందాల మూడు రోజుల పాటు పోటీలను అత్యంత హుందాగా నిర్వహించి, పార్టీ పెద్దల చేత మన్ననలు అందుకు న్నారు. అదే స్థాయిలో క్రిస్మస్, సంక్రాంతి సంబరాలు కూడా అట్టహాసంగా చేశారు. దీంతో దర్శి నియో జకవర్గంలో గరికపాటి క్రేజ్ అమాంతం పెరిగిపోయింది.

**ప్రతీ గ్రామంలో వాటర్ ప్లాంట్....**

ఎన్ఆర్ఐల సహకారంలో దర్శి నియోజకవర్గంలో ప్రతీ గ్రామంలో వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు గరికపాటి సన్నాహాలు చేస్తున్నారు. ఎన్ఆర్ఐలతో సంబంధాలు ఉన్న గరికి పాటి వారి సహాయ సహకారాలతో దర్శి నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ఉద్ధేశ్యంతో ప్రజల సమస్యలపై దృష్టి సారించింది. ఈక్రమంలో ప్రతీ గ్రామంలో మంచి నీటి వసతి కల్పించేలా వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నారు. త్వరలోనే ఈ కార్యక్రమం కార్యరూపం దాల్చనుంది.

**నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు...**

అదేవిధంగా దర్శి నియోజకవర్గంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పించాలనే సంకల్పంతో గరికిపాటి ప్రత్యేక ప్రణాళికను రూపొందిస్తున్నారు. సుమారు 200 మంది నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని సన్నాహాలు చేస్తున్నారు. ఈక్రమంలో ఉద్యోగ అవకాశాలకు మార్గాలు అన్వేషణ మొదలు పెట్టారు. త్వరలో దర్శి నియోజకవర్గంలో నిరుద్యోగ యువత జీవితాల్లో ఆర్థిక వెలుగులను గరికపాటి నింపనున్నారు.

# ప్రతి అర్జీను పరిష్కరించాలి

'స్పందన', 'డయల్ యువర్ కలెక్టర్'లో
కలెక్టర్ దినేష్‌కుమార్ అధికారులకు ఆదేశం





ఒంగోలు, మేజర్‌న్యూస్: స్పందనలో వచ్చిన ప్రతి అర్జీ కచ్చితంగా పరిష్కారమవ్వాలని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని స్పందన హాలులో 'స్పందన', 'డయల్ యువర్ కలెక్టర్' కార్యక్రమంలో ప్రజల నుంచి ఆయన ఫిర్యాదులు, విజ్ఞప్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీలను నిర్దిష్ట వ్యవధిలోగా పరిష్కరించాలన్నారు. అర్జీలు రీఓపెన్ కాకుండా చూడాలని ఆయన చెప్పారు. ఒకే సమస్యపై పదేపదే వచ్చే అర్జీలకు శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. అర్జీలను పరిష్కరించలేని పక్షంలో అందుకుగల కారణాలను అర్జీదారులకు అర్థమయ్యేలా వివరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అర్జీలను పరిష్కరించడంలో సహేతుక, నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్నారు. అర్జీలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. స్పందన కార్యక్రమంలో 229 అర్జీలు వచ్చాయన్నారు. ముందుగా డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమంలో ప్రజలు ఫోన్లో ప్రస్తావించిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా, మండల స్థాయి అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వీటి పై అప్పటికప్పుడే సంబంధిత అధికారులతో ఆయన మాట్లాడారు.

**కొన్ని అర్జీలు పరిశీలిస్తే.....**

1. పొదిలి మండలం కాటూరివారిపాలెం గ్రామం నుంచి వై. నరసింహారావు ఫోన్ చేశారు. రోడ్డుకు ఇరువైపులా చిల్ల చెట్లు పెరిగి తరచూ ప్రమా దాలు జరుగుతున్నాయని, ఆర్ అండ్ బి. వారికి చెప్పి చెట్లను తొలగించాలని కలెక్టర్ను కోరారు. ఈ విషయంపై కలెక్టర్ స్పందిస్తూ వెంటనే పరిశీలించి సమస్యను పరిష్కరించాలని ఆర్ అండ్ బి. అధికారులను ఆదేశించారు.

2.కనిగిరి మండలం పునుగోడుగ్రామం నుండి ఎం.సుబ్బారెడ్డి ఫోన్‌చేశారు. సర్వే నెం.272, 1206 ఖాతాలో 1బి రావడం లేదని కలెక్టరు ఫోన్ చేశారు. ఈ విషయంపై కలెక్టర్ స్పందిస్తూ సదరు సమస్యను పరిశీలించి పరిష్కరించాలని కనిగిరి మండల తహశీల్దార్‌ను ఆదేశించారు.

3.యర్రగొండపాలెం మండలం మల్లంపల్లి గ్రామం నుంచి డి.రవినాయక్ ఫోన్ చేశారు. త్రాగునీటికి ఇబ్బందిగా ఉందని, జలజీవన్ మిషన్ క్రింద కనీసం వాటర్ ట్యాంక్ల ద్వారా నైనా త్రాగునీరు అందించాలని కోరారు. ఈ విషయంపై కలెక్టర్ స్పందిస్తూ త్రాగు నీటి సరఫరాకు సత్వర చర్యలు తీసుకోవాలని ఆర్.డబ్ల్యు.ఎస్. అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివా సులు, డి.ఆర్.ఓ ఆర్. శ్రీలత, స్పెషల్ డిప్యూటీ కలెక్టరు ఝాన్సీ లక్ష్మి, ఉమాదేవి, వివిధశాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# టీడీపిలోకి వలసల పర్వం : తెలుగు తమ్ముళ్లలో జోష్





కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజకవర్గ రాజకీయాలలో చోటు చేసుకున్న పరిణామాలు రోజు రోజుకు మారుతున్నాయి. ఎప్పుడు ఏమి జరుగుతుందోనన్న సందిగ్ధ పరిస్థితుల్లో రాజకీయాలు ఉన్నాయి. ఈనేపథ్యంలో వైఎస్సార్ సిపి తరుపున హనుమంతునిపాడు జడ్పిటీసి సభ్యులు దద్దాల నారాయణ యాదవ్‌ను కనిగిరి నియోజకవర్గం ఇంఛార్జిగా ప్రకటించిన మరుసటి రోజు నుంచే నియోజకవర్గంలో వైసీపి నుండి టీడీపి లోకి వలసల జోరు కొనసాగుతున్నది. ఈ పరిస్థితుల్లో ఎన్నికల తేదీ నాటికి వలసలు భారీగా ఉండి తమ అభ్యర్థి ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి భారీ మెజార్టీతో ఊహించని విజయం దక్కుతుందని ఆపార్టీ శ్రేణుల్లో జోష్ పెరిగింది. ఈ నెల 19న వెలిగండ్ల మండలం గన్నవరం గ్రామానికి చెందిన 13 మంది యువకులు వైసీపి వీడి టీడీపిలో చేరారు. 21న పీసీపల్లి మండలం బట్టుపల్లి గ్రామానికి చెందిన 27 కుటుంబాలు వారు టీడీపి తీర్థం పుచ్చుకున్నారు. 22న పీసీపల్లి మండలం బట్టుపల్లి గ్రామ సర్పంచ్ డబ్బుకొట్టు రవీంద్ర, సచివాలయం కన్వీనర్ డబ్బుకొట్టు వెంకట్రావు, మాజీ సర్పంచ్ ఉసా మాల్యాద్రి, వెంకట రత్తయ్యల ఆధ్వర్యంలో 50 కుటుంబాలు, కనిగిరి మండలం లింగారెడ్డి పల్లి గ్రామానికి చెందిన 20 కుటుంబాలు, రాగిమానిపల్లి గ్రామానికి చెందిన 20 కుటుంబాల వారు వైసీపిని వీడి టీడీపి లో ఇంచార్జి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో చేరారు. అధికార పక్షం వైసీపి తీరు ఇలా ఉండగా ప్రతిపక్ష పార్టీ టీడీపిలో కూడా ఉన్న లుకలుకలు బహిరంగంగా కనపడక పోవడం అంతర్గతంగా ఆపార్టీలో ఉన్న లుకలుకలు ప్రస్తుతానికి బయటికి రాకపోయినప్పటికీ కొద్దోగొప్పో అసంతృప్తులు ఉన్నాయి. ఇటీవల తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాక సంధర్భంగా కనిగిరిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో తమకు తగిన రీతిలో పార్టీ పరంగా గౌరవం దక్కలేదని నియోజకవర్గానికి చెందిన ద్వితీయ శ్రేణి ముఖ్య నాయకులు ఆవేదన భరితులయ్యారు.వీరు బహిరంగంగా తమ అసంతృప్తిని వ్యక్తం చేయనప్పటికీ లోలోపుల ఆవేదన మనసులో ఉంచుకున్నామని వెల్లడిస్తున్నారు. ఈ విధంగా ప్రధాన రాజకీయ పార్టీలైన వైసీపి, టీడీపి మధ్య ఉన్న విభేదాలు ఎన్నికల సమయానికి ఏవిధంగా మలుపులు తిరిగి ఆప్రభావం ఏ పార్టీల మీద పడుతుందోనన్న అంశాన్ని రాజకీయ పరిశీలకులు తీవ్రంగా గమనిస్తున్నారు.

# దేశభక్తి, దైవభక్తిపై పోటీలు

ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : విద్యార్థులలో దేశభక్తి దైవభక్తి పెంపొందించిననాడు మానవతా విలువలు విలసిల్లుతాయని సంస్కార భారతి రాష్ట్ర అధ్యక్షుడు పీవీ కృష్ణ అన్నారు. ఆంధ్ర కేసరి జూనియర్ కాలేజీ ఆవరణలో సంస్కార భారతి ఒంగోలు శాఖ వారి ఆధ్వర్యంలో అయోధ్యలో రామ విగ్రహ ప్రతిష్ట, గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. దేశభక్తి, దైవభక్తి పై డ్రాయింగ్ పోటీలు, పాటల పోటీలు, కవితల పోటీలు, వేషధారణ పోటీలు, కవిసమ్మేళనం నిర్వహించిన జిల్లా శాఖను అభినందించారు. విద్యుత్ శాఖ ఎస్.ఈ సత్యనారాయణ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. శ్రీరాముడి వేషధారణలతో అలరించిన చిన్నారులకు శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా భరతమాత, శ్రీరాముడు చిత్రపటాలకు పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. విజయం సాధించిన విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. కవిసమ్మేళనంలో పాల్గొన్న కవులను సత్కరించారు. ప్రకాశంజిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ ఎముకల వైద్య నిపుణులు డాక్టర్ చిటితోటి జీవన్, కోటీస్ మాల్ అధినేత కోటి సూర్యనారాయణ, సంస్కార భారతీయ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్భా శ్రీనివాస్, జిల్లాశాఖ సంయోజకులు పత్తి రంగమన్నారు తదితరులు పాల్గొన్నారు.

# 'మేడే' క్యాలెండర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్ దినేష్ కుమార్



ఒంగోలు, మేజర్‌న్యూస్: 'మేడే' 2024 నూతన క్యాలెండర్‌ను జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్షులు ఎండ్లూరి చిట్టిబాబు ఆధ్వర్యంలో సోమవారం ప్రకాశం భవనంలోని కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి క్యాలెండర్ ఆవిష్కరణను చేయించారు. రాష్ట్ర అధ్యక్షులు మురికిపూడి దేవపాల్ ఆదేశాలతో ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టినట్లు జిల్లా అధ్యక్షులు చిట్టిబాబు తెలిపారు. ఈ ఆవిష్కరణలో ఒంగోలు పట్టణ అధ్యక్షులు కొలకలూరి ప్రభాకర్, గుండాల ప్రసాద్, పట్టణ కార్యదర్శి, మేడ్ జిల్లా నాయకులు పాల్గన్నారు.

## బాపట్ల జిల్లా కలెక్టర్ కు మత్స్యకారులు విన్నపము

బాపట్ల, మేజర్‌న్యూస్: రాష్ట్ర మత్స్యశాఖ డైరెక్టర్ కన్నా మామిడియ్య బాపట్ల జిల్లా బాపట్ల, చీరాల మండలం మత్స్యకార పెద్దలు, సొసైటీ ప్రెసిడెంట్లు, బోట్లు ఓనర్లు కలెక్టర్ కు అర్జీ అందజేశారు. బాపట్ల జిల్లా చీరాల మండలంలోని ఓడరేవు పెదబరప, ఓడరేవు, పల్లిపాలెం, దానవాయిపేట, గాదె వెంకటరెడ్డి కాలనీ, రామాపురం, అడవి పల్లిపాలెం, రామచంద్రపురం గ్రామాలలో సుమారు 1200 బోట్లు ద్వారా వేట చేసుకుని జీవించుచున్నాము. మా అందరికీ బోట్లు నిలుపుకొనుటకు ఈపురుపాలెం కాలువ స్ట్రైట్ (కృపా నగర్ ల్యాండింగ్ సెంటర్ ) ఉన్నది. సదరు కాలువ పొగరు వద్ద( కాలువ సముద్రం కలిసే చోట ) పూడిపోయినది. తీసుకొనుటకు, మరల నిలుపుకొనుటకు మరియు తుఫాన్లు సమయంలో అధికారుల హెచ్చరిక బోర్డులు పెట్టినప్పుడు వేట ఆపి, బోట్లను నిలుపుకొనుటకు చాలా ఇబ్బందులు పడుతున్నాము. మేము సదరు కూడికను తీయుటకు 80 శాతం వరకు పెట్టుకొనుటకు సిద్ధంగా ఉన్నాము. ప్రభుత్వం తరపున 20% మంజూరు చేయవలసిందిగా కోరుచున్నాము. 1200 బోటు ఓనర్లు అందరూ కాలువ మరమతులు చేసుకొనుటకు అవకాశం కల్పించవల సినదిగా కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో ఎర్రుపల్లి రమణ



సర్పంచ్, చూరాల గోవింద్, ఎర్ర పల్లి కోదండ, ఎస్. అప్పారావు, గోనె శ్రీను, సూరిబాబు, మడత కొండయ్య సొసైటీ ప్రెసిడెంట్, తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య బాలరాముని ప్రతిష్ఠ ప్రసాదాలు పంపిణీ



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాములవారి జన్మస్థానం అయోధ్యపురిలో సోమవారం అంగరంగ వైభవంగా జరిగిన అయోధ్య బాలరాముని విగ్రహ ప్రాణప్రతిష్ఠ సందర్భంగా సోమవారం మండలకేంద్రమైన సిఎస్ పురం పట్టణంలో హిందూధార్మిక పరిషత్ అధ్వర్యంలో ప్రసాదాలు పంపిణీ చేశారు. బాలరాముని ప్రాణప్రతిష్ఠ సందర్భంగా మండలంలో అన్నిగ్రామాలలో మహిళలు ఉదయం ఇంటిముంగిట రంగులతో ముగ్గులు అలంకరించి దేవస్థానంలకు వెళ్లి పూజలుచేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అదే విధంగా అయోధ్య బాలరాముని విగ్రహ ప్రాణప్రతిష్ఠ ముహూర్త సమయంలో సిఎస్ పురంలో పలువురు బాణసంచా కాల్చుతూ ఆనందోత్సాహాలతో అత్యంత వైభవంగా జరిగిన బాలరాముని ప్రతిష్ఠ మహోత్సవాన్ని టివిల ద్వారా ప్రత్యక్షంగా వీక్షించారు. అనంతరం స్థానిక నాభిశిల సెంటరువద్ద పులిహోర ప్రసాదాలు పలువురికి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఇండ్ల వెంకటసత్యం, మన్నేపల్లి శ్రీనివాసులు, రేనాటి వెంకటేశ్వర్లు (ఆర్.వి.) కశీదు నారాయణ, పాలిసెట్టి సత్యం, రామకృష్ణ, అనిల్, స్థానికులు పాల్గొన్నారు.

## ఓటర్ల తుది జాబితాలో ఓటర్లు తమ పేర్లు పరిశీలించుకోండి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భారత ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఉదయం ఓటర్ల తుది జాబితాను భట్టిప్రోలు మండల సహాయ రిటర్నింగ్ అధికారి ప్రకటించారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూను గుంట్ల సాయిబాబా తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ2024లో జరుగనున్న సాధారణ ఎన్నికలకు సంబంధించిన తుది ఓటర్ల జాబితాను ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద ప్రకటించినట్లు ఆయన తెలిపారు. ఓటర్లు అందరూ తమ తమ పోలింగ్ బూతుల వద్ద వున్న ఓటర్ల జాబితాలలో తమకు సంబందించిన ఓటర్ల పేర్లు వున్నది,లేనిది చూసుకోవాలని సాయిబాబా ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.రాష్ట్రంలో ఓట్ల తొలగింపు కార్యక్రమాన్ని ఓ రాజకీయ పార్టీ ప్రత్యేకంగా చేపట్టి,అయిన వారి ఓట్లు ఉంచి,ప్రతిపక్షాల ఓట్లు తొలగింపుకు ఫారం -7 గంప గుత్తగా అధికారులకు చేరాయని,ప్రత్యేక పరిస్థితులలో కొన్ని ఓట్లు తొలగించి ఉండవచ్చునన్న అనుమానాన్ని సాయిబాబా ఈ సందర్భంగా వెలిబుచ్చారు.ఓటర్లు అందరూ తమకు చెందిన పోలింగ్ బూతులలో ఏర్పాటు చేసిన తుది జాబితాలో తమ ఓట్లు పరిశీలించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఓట్ల జాబితాలలో పేర్లు లేనివారు వెంటనే కొత్త ఓటు కోసం సంబంధిత ఫారం -6 పూర్తిచేసి తహసీల్దారు కార్యాలయం నందు గాని లేక ఆన్లైన్ ద్వారా ఎన్నికల కమీషన్ పోర్టల్ నందు స్వయంగా నమోదు చేసుకొనవచ్చని సాయిబాబా తెలిపారు.

## నేడు నారా లోకేష్ జన్మదిన వేడుకలు



సి.ఎస్.పురం, మేజర్ న్యూస్: తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి యువనేత నారా లోకేష్ జన్మదిన వేడుకలను మంగళవారం మండల టిడిపి కార్యాలయంలో ఘనంగా నిర్వహించనున్నట్లు మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మన బోయిన వెంకటే శ్వర్లు (వెంగయ్య) ఒక ప్రకట నలో తెలిపారు. ఈసందర్భంగా వెంగ య్య మాట్లాడుతూ యువగళం పాద యాత్ర సారథి, యువనేత లోకేష్ పుట్టిన రోజు సంధర్భంగా కేక్ కటింగ్ ఇతర కార్యక్రమాలు నిర్వహించనున్న ట్లు మండలంలోని తెలుగుదేశం నాయ కులు ప్రజాప్రతినిధులు అభిమానులు కార్యకర్తలు అనుబంధ సంఘాల నాయ కులు ప్రతిఒక్కరూ లోకేష్ జన్మదిన వేడుకల్లో పాల్గొని మండలం తరపున ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలపి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వెంగయ్య కోరారు.

## కులగణన సర్వేను సక్రమంగా నిర్వహించాలి



టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలో జరుగుతున్న కుల గణన సర్వేను సక్రమంగా నిర్వహించాలని మండల ప్రత్యేక అధికారి, డిప్యూటీ కలెక్టర్ నారద ముని పేర్కొన్నారు. టంగుటూరు మండలం జమ్ములపాలెం గ్రామంలో జరుగుతున్న కుల గణన సర్వే కార్యక్రమాన్ని సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో జరుగుతున్న కుల గణన సర్వేను ఎక్కడ ఎలాంటి తప్పులు లేకుండా సక్రమంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. కుల గణన విషయంలో అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకొని మండలంలో కుల గణన వివరాలను నూటికి నూరు శాతం పూర్తి చేసి ప్రభుత్వ లక్ష్యాలను సాధిం చాలని డిప్యూటీ కలెక్టర్ నారద ముని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి పి.రత్న జ్యోతి, ఈఓ ఆర్‌డి నర్రా జగదీష్ బాబు, సచివాలయం కార్యదర్శి అరుణ, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## రామగోపాల పురం సచివాలయ పరిధిలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర




వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని రామ గోపాలపురం సచివాలయ పరిధిలోని రామలింగాపురం, రామ గోపాలపురం పంచాయతీల్లో వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం ఎంపీడీవో తాతపూడి సుకుమార్ పర్యవేక్షణలో సోమవారం జరిగింది. సందర్భంగా ఎంపీడీవో తాతపూడి సుకుమార్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారి రంగా కృష్ణ మాట్లాడుతూ రైతుల కోసం కేంద్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని పెట్టుబడి సహాయం కింద రైతులకు ఇస్తున్న 6000 రూపాయలు, సబ్సిడీ మీద ఎరువులు తదితర పథకాల ద్వారా రైతులకు మేలు జరుగుతుందని తెలిపారు. అనంతరం వివిధ శాఖల అధికారులు పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తాతపూడి సుకుమార్, మండల స్థాయి వివిధ శాఖల అధికారులు సర్పంచ్ గజ్జల నాగేశ్వరరావు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్స్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాన్ని అప్పగించిన ఎస్ఐ మహేష్



గిద్దలూరు, మేజర్‌న్యూస్: స్థానిక ఎస్సై మహేష్ ద్విచక్ర వాహనాన్ని పోగొట్టుకున్న ద్విచక్ర వాహనదారుడికి సోమవారం ద్విచక్ర వాహనాన్ని గుర్తించి అందజేశారు. గిద్దలూరు పట్టణానికి చెందిన బాలేశ్వరయ్య పట్టణంలో తన ద్విచక్ర వాహనాన్ని ఎవరో చోరీ చేశారని ఎస్ఐ మహేష్‌కు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న ఎస్ఐ మహేష్ ద్విచక్ర వాహనాన్ని గుర్తించి ద్విచక్ర వాహదారుడికి అప్పగించారు. ద్విచక్ర వాహనదారులు తాళాలు వేసుకోవడంలో జాగ్రత్త వహించాలని సూచించారు.

## అంగన్వాడీల అరెస్టులు అప్రజాస్వామికం



రేపల్లె మేజర్ న్యూస్: అంగన్వాడీల అరెస్టులు అప్రజాస్వామికం అని సీపీఐ బాపట్ల జిల్లా కమిటి సభ్యులు గొట్టుముక్కల బాలాజీ ఆగ్రహం వ్యక్తం చేశారు. అరెస్టుల నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ అంగన్వాడీలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ 42 రోజులుగా నిరవధిక సమ్మె, నిరహార దీక్షలు చేస్తున్న అంగన్వాడీల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తుందని అన్నారు. ఆదివారం అర్ధరాత్రి పోలీసులు తనను అరెస్టు చేసి పోలీసు స్టేషన్లకు తీసుకు వెళ్ళారని తెలిపారు. కొంత మంది వర్కర్లను, హెల్పర్స్ ను అరెస్టు చేసి పోలీసు స్టేషన్ ఉంచడం జరిగిందన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో భాగంగా విజయవాడ వెళ్ళిన వందలాదిమందిని అర్ధ రాత్రి అరెస్టులు చేసి విజయవాడ, మచిలీపట్నం, ఏలూరు పట్టణాలకు తరలించడాన్ని బాలాజీ తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వం నిరంకుశ విదానాలను విడనాడి సమస్యలను పరిష్కరించాలని లేకుంటే రానున్న రోజుల్లో అంగన్వాడీల ఆగ్రహానికి గురికావల్సివస్తోందని బాలాజీ హెచ్చరించారు.

## బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే ఏలూరి



మార్టూరు, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ క్యాలెండర్ సోమవారం బాపట్ల పార్లమెంట్ తెదేపా అధ్యక్షులు పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రారంభించారు. ఈ మేరకు పర్చూరు నియోజకవర్గ పరిధిలో పర్చూరు ప్రెస్ క్లబ్ ఏర్పాటు అభినందనీయమని ఎమ్మెల్యే అన్నారు. బాపట్ల జిల్లా, పర్చూరు నియోజకవర్గ జర్నలిస్టులు ఐక్యంగా కలిసి పనిచేయాలని సూచించారు. జర్నలిస్టులపై ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు దురదృష్టకరమని ఎమ్మెల్యే దుయ్య బట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేని కలిసిన వారిలో పర్చూరు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నల్లపనేని రామారావు, బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు రామకృష్ణ, జర్నలిస్టులు బెన్నీ, రాజకుమార్, విజయ్, కొల్లా శ్రీను ఉన్నారు.

## కార్యకర్తలకు అందుబాటులో ఉంటా: అశోక్ బాబు



వేమూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: వై య స్సార్ కాంగ్రెస్ పార్టీని నమ్మి నడిచే ప్రతి ఒక్కకార్యకర్తకు అందుబాటులో ఉంటానని వేమూరు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ వరికూటి అశోక్ బాబు హామీ ఇచ్చారు. సోమవారం సాయంత్రం స్థానిక మార్కెట్ యార్డ్ ఆవరణలో వేమూరు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం జరిగింది. సమావేశంలో వరికూటి అశోక్ బాబు మాట్లాడుతూ పార్టీని నమ్మి నడిచి న కొందరు పార్టీ అధికారంలోకి వచ్చాక కొంత నిర్లిప్తతకు గురయ్యారని గ్రహించానన్నారు.అటువంటి వారి ఆవేదన అర్థం చేసుకొని అక్కున చేర్చుకుంటానన్నారు. నియోజకవర్గానికి నేను కొత్తవాడి ని అయినప్పటికీ పార్టీ శ్రేణులు ఆదరించిన తీరు మర్చిపోలేనన్నారు, కొంతమంది నాయకులు నిర్లప్తతకు గురై దూరంగా ఉంటున్నారని అటువంటి వారిని కూడా కలిసి ముందుకు నడిపించేందుకు చర్యలు తీసుకుం టాననిపేర్కొన్నారు.ఏది ఏమైనా పార్టీ అధికారంలో ఉంటేనే మనందరికీ శ్రేయస్కరంగా ఉంటుందని గ్రహించాలన్నారు. అందరూ కలిసికట్టుగా పనిచేసి తిరిగి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని జగన్మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రిగా చూసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గ్రామాల వారిగా పార్టీ నాయకులతో ఆయా గ్రామాల్లో పార్టీ పరిస్థితులు గురించి విశ్లేషించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బొల్లి ముంత ఏడుకొండలు,ఎంపీపీ యెల్లమాటి మోహనరావు, జేఏసీ కన్వీనర్ దాది సుబ్బారావు, పిఎసిఎస్ అధ్యక్షులు గాజులు భాను ప్రకాష్,చందోలు డేవిడ్ విజయ్ కుమార్, విధ గ్రామాల సర్పంచులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## పైపు లీకేజీకి మరమ్మత్తులు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని కొంగలవీడు గ్రామంలో అక్కడ అక్కడ పైపులు లీకేజీలు కావడంతో గ్రామ సర్పంచ్ లక్ష్మీ ప్రసన్న భర్త రాజభూపాల్ మరమ్మత్తులు చేపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గిద్దలూరు మండల అధికారి హేమలత దేవి, గ్రామపంచాయతీ కార్యదర్శి సరస్వతి దేవి, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## కులగణన సర్వే నమోదు పరిశీలన

సి.ఎస్‌పురం, మేజర్‌న్యూస్: ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా కులగణన సర్వేనమోదు ప్రక్రియ పూర్తిచేయాలని కనిగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి పాలపర్తి జాన్‌ఇర్విన్ అధికారులకు సిబ్బందికి సూచించారు. సోమవారం మండల కేంద్రమైన సి.ఎస్.పురం పట్టణపరిధిలో సచివాలయం సిబ్బంది వాలంటీర్లు నిర్వహిస్తున్న కులగణన సర్వేనమోదును పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కులగణన సర్వేలో ప్రభుత్వం సూచించిన నియమ నిబంధనల ప్రకారం సచివాలయం సిబ్బంది వాలంటీర్లు భాద్యతగా సక్రమంగా ఎటువంటి పొరపాట్లు అవకతవకలు లేకుండా నమోదుచేయాలని అదేవిధంగా మండలస్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో సర్వేనమోదు ప్రక్రియ పరిశీలించి ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా సర్వేనమోదును పూర్తిచేసే విధంగా సిబ్బందిని పర్యవేక్షించాలని కులగణన నమోదు వేగవంతం చేయాలని తెలిపి సిబ్బంది నమోదు చేస్తున్న సర్వేను పరిశీలించారు. అనంతరం స్థానిక మండల తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ అధికారులు వీఆర్వోలతో సమావేశం నిర్వహించి అసైన్మెంట్ భూములను సెటిల్మెంట్ భూములుగా మార్చేప్రక్రియలో



భాగంగా మండలంలో ఇప్పటివరకు రైతుల నుండి సేకరించిన వివరాలు నమోదు ప్రక్రియ పురోగతి గురించి అడిగి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని రెవెన్యూ సిబ్బంది పూర్తిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ జాన్‌ఇర్విన్, తహశీల్దార్ షేక్ నాగుల్ మీరా, వీఆర్వోలు, సచివాలయం సిబ్బంది, గ్రామవాలంటీర్లు పాల్గొన్నారు.

## బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ క్యాలెండర్ ఆవిష్కరణ



మార్టూరు, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ క్యాలెండర్ మార్టూరు గ్రామపంచాయతీ సెక్రటరీ తన్నీరు శ్రీనివాసరావు సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు గడ్డం మస్తాన్వలి పాల్గొన్నారు.

## గ్రామోత్సవంలో రామభక్తులు

తర్లుపాడు, మేజర్‌న్యూస్: అయోధ్యలో బాల రాముని ప్రాణ ప్రతిష్ట సందర్భంగా యావత్తు భారతదేశమంతటా రామనామ స్మరణతో అన్ని గ్రామాలలో హిందువులు బాల రాముని చిత్రపటాన్ని భక్తులు గ్రామ పురవీధులలో రామనామ స్మరణతో రాముని కొలుచుకుంటూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ గ్రామ నడిబొడ్డు లో వేంచేసియున్న శ్రీ పట్టాభి రామస్వామి ఆలయ ప్రాంగణం నుండి సోమవారం ఉదయం 11 గంటల సమయంలో భక్తుల కోలాహలం మధ్యన అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ సభ్యులతో పాటు గ్రామంలోని మహిళా భక్తులు, పురుషులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించారు. అనంతరం గ్రామ ప్రజలకు పులిహోర, దద్దోజనం, పానకం, వడపప్పు పొంగలి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని ఆర్య వైశ్యులు, బ్రాహ్మణులు, హిందువులు భారీ స్థాయిలో పాల్గొన్నారు.



## శ్రీ మహాలక్ష్మీ స్తూపం నమూన విడుదల



వేటపాలెర్ల, మేజర్‌న్యూస్: మండల పరిధిలో గల దత్తక్షేత్రం నందు నిర్మిస్తున్న శ్రీ మహాలక్ష్మి దేవి స్తూపం నిర్మాణం నిమిత్తం డా.ఏంచెర్ల సుబ్బ నరసింహ చంద్రశేఖర్ వీరి ధర్మపత్ని డా.ప్రత్తి వెంకట సాయి సుస్మిత రూ.1,00,116లు చెక్ అందచేశారు. వీరు దేవస్థాన అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు అల్లుడు, కుమార్తె, శ్రీ మహాలక్ష్మి స్తూపం నిర్మాణం నిమిత్తం ఎన్నో డిజైనులు చూసి చివరగా యీ డిజైన్ నిర్మాణం నిమిత్తం నిర్ణయం చేయుట జరిగినది. ఆలయంనకు ఏర్పాటు చేస్తున్న ప్రహరీ నిర్మాణం దాదాపుగా పూర్తి స్థాయికి చేరుకుంటూ, ఉత్తర ఈశన్యంలో నిర్మాణం శరవేఘం గా జర్గుతున్నది. ఇంతటి అద్భుత దత్తాత్రేయ క్షేత్రం ప్రధాన కార్యక్రమంలో దాతృత్వం వహించి స్వామి కృపకు పాత్రులు అవ్వ గలరు అని భక్తులను కోరుతున్నామన్నారు. ఈ సందర్భంగా ఆలయ కన్వీనర్ కె.ప్రమీల దేవి, అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు, కార్యదర్శి నున్నా శివప్రసాదరావు, కరణం మురళీ కృష్ణ, కొల్లూరి గోపాలరావు, దత్త పరివార్ బండ్ల చంద్ర, రమాదేవి, రాజేశ్వరి, కుమారి, లక్ష్మి తదితరులు పాల్గొని స్తూపం నమూన అవిష్కరించారు. ఈ సందర్భంగా కె.ప్రమీల దేవి మాట్లాడుతూ క్షేత్రంకు సహకారం అందించాలన్నారు. ఈ క్షేత్ర నిర్మాణ కార్యక్రమంలో పాలు పంచుకొని స్వామి కృపా కటాక్షములు పొందాలని కోరుతూ, స్వామి మండపం నందు 21 ప్రదక్షణలు చేసినచో సంకల్పం సిద్ధిస్తుంది. ఈ క్షేత్రంలో అష్టలక్ష్మి విగ్రహాలు ఏర్పాటుచేసుకొని, లక్ష్మి మంత్ర లిఖిత లేఖలు ఈ స్తూపం నందు దత్త జయంతి వేడుకలు సందర్భంగా నిక్షిప్తం చేసి, దానిపై స్తూపం అద్భుతంగా ఏర్పాటు సంకల్పం అయినది అని అన్నారు.

## విద్యార్థులను అభినందించిన కదిరిపార్థసారథి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: వ్యవసాయ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు రైతులకు ఉపయోగపడే విధంగా సేంద్రియ ఎరువులు తయారు చేయడం అభినందనీయమని కదిరిబాబురావు విద్యాసంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్ కదిరిపార్థసారథి అన్నారు. సోమవారం వ్యవసాయ కళాశా లలో నాలుగవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు తమ విద్యాభ్యాసంలో భాగంగా తయారు చేసిన ట్రైకోడర్మాహార్డియం జీవశిలీంద్ర నాశిని ఎరువులను కదిరిపార్థ సారధికి అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన ఎరువుల గురించి గ్రామాలలో రైతులకు అవగాహన కల్పించి పంట భూముల్లో తెగుళ్ల నివారణకు సేంద్రియ ఎరువుల వలన కలిగే లాభాలు దిగుబడి గురించి వివరించాలని విద్యార్థులకు సూచించి ఎరువులను పరిశీలించి విద్యార్థుల కృషికి అభినందించారు. ఈ కార్యక్రమంలో కదిరి పార్థసారథి, ఉద్యానవన కళాశాల డీన్ డాక్టర్ పి.వీరన్నగౌడ్, విద్యాసంస్థల సిబ్బంది, విద్యార్థులు ఉన్నారు.



## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఈఆర్ఓ



దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని పోలింగ్ కేంద్రాలను ఈ.ఆర్.ఓ యం.వి.ఎస్ లోకేశ్వర రావు సోమవారం పరిశీలించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు పోలింగ్ కేంద్రాలను ఈ.ఆర్.ఓ పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలను పరిశీలించి రాంప్, విద్యుత్ సౌకర్యం, టాయిలేట్, ఫర్నిచర్, తాగు నీరు వంటి మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేటట్లు చూడాలని తహసీల్దార్, యంపిడిఓ, యం.ఈ.ఓను ఆదేశించారు.

## అంగన్వాడీల అక్రమ అరెస్టును ఖండించండి

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: ఛలో విజయవాడ కార్యక్రమాన్ని అడ్డుకున్న ప్రభుత్వ పోలీస్ యంత్రాంగం హీనమైన చర్యని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ వెలిగండ్ల ప్రాజెక్టు యూనియన్ నాయకురాలు ముక్కు మహాలక్ష్మమ్మ అన్నారు. సోమవారం 42వ రోజు వెలిగండ్ల ప్రాజెక్టు కార్యాలయం నందు నిరసన దీక్షకు పాల్గొని అనంతరం అంబేద్కర్ సెంటర్‌కు ర్యాలీగా వెళ్లి అక్రమ అరెస్టను ఖండించండి. టెర్మినేషన్ నోటీసును ఉపసంహ రించుకోండి అని నినాదాలతో అంబేద్కర్ ముందు నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగినది. రాష్ట్ర ప్రభుత్వము ఛలో విజయవాడ కార్యక్రమాన్ని అడ్డుకొని అక్రమంగా ఎక్కడబడితే అక్కడ ప్రాజెక్టు పరిధిలోని మూడు మండలాలలో ఇళ్లకు వెళ్లి కాపలా కాశి నోటీసులు ఇవ్వటానికి నిధుర లేకుండా చేసి భయభ్రాంతులు సృష్టించారని ప్రభుత్వచేతగాని తనమని ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని అంగన్వాడీలకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఫలితం వచ్చేదాకా పోరాటం ఆగదని వారు హెచ్చరించారు. టెర్మినేషన్ ముగింపు నోటీసు తీసుకొచ్చి ఉద్యోగాల నుండి తీసివేయటం కరెక్ట్ కాదని మేము ఉద్యోగాలు కాపాడుకుంటామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిఐటియు నాయకులు రాయల మాలకొండయ్య, వెంకట శ్రీలక్ష్మి, వరలక్ష్మి, నాగేశ్వరమ్మ, రాయల రమాదేవి, సునీత, బాల గురువమ్మ, ఆదిలక్షమ్మ, మరియమ్మ, సువార్త, ఎస్తేరమ్మ, వర్కర్స్, హెల్పర్స్ పాల్గొన్నారు.



## రామ నామస్మరణతో మార్మోగిన దేవాలయాలు



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని పలు గ్రామాలలోని దేవాలయంలో వేకువ జాము నుంచే రామ నామ స్మరణతో మారు మ్రోగాయి. అయోధ్యలోని రామ మందిరంలో బాల రాముడి విగ్రహ ప్రతిష్ట అట్టహాసంగా జరిగింది. అందులో భాగంగా గ్రామాలలో గల రామాలయంను భక్తులు నీటితో కడిగి అరటి మట్టలు, మామిడి తోరణాలతో అలంకరణ చేశారు. వేకువ జాము నుండే భక్తులు పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో భక్తులు హరే రామ హరే కృష్ణ భజనలు నిర్వహించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తులకు తీర్ధ ప్రసాదాలను అందచేశారు.

## అంబేద్కర్ విగ్రహం వద్ద సత్యాగ్రహ నిరసన



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహావిష్కరణ చేస్తూ మరొక ప్రక్క ఆ రాజ్యాంగం కల్పించిన ప్రజాస్వామ్య హక్కులను కాల రాసేలా అంగన్వాడీల సమ్మెపై ఎస్మాచట్టం విధించారని దానికి భయపడలేదని వెలిగండ్ల అంగనవాడి ప్రాజెక్ట్ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ముక్కు మహాలక్షమ్మ అన్నారు. మరలా టెర్మినేషన్ (ముగింపు) నోటీసు తీసుకొచ్చి భయభ్రాంతులకు గురిచేస్తున్నారని అలాంటి భయభ్రాంతులకు మేము తగ్గేది లేదని, ఆ టర్మినేషన్ ఆర్డర్స్ ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ అంగన్వాడీల సమ్మె శనివారం 40వరోజు అంబేద్కర్ విగ్రహం ముందు సత్యాగ్రహ నిరసన కార్యక్రమం చేపట్టటం జరిగినది. అనంతరం రాస్తారోకో ప్రాజెక్టు పరిధిలో హెచ్‌యంపాడు, సి.యస్.పురం తదితర చోట్ల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిఐటియు నాయకులు రాయల మాలకొండయ్య, రిలే కార్యక్రమంలో కూర్చున్న చెంచుకుమారి, నారాయణమ్మ, వెంకట శ్రీలక్ష్మి, సునీత, అరుణ, కుమారి, నాగేశ్వరమ్మ, పార్వతి, రెడ్డమ్మ తిరుపతమ్మ, వర్కర్స్, హెల్పర్స్ పాల్గొనడం జరిగింది.

## శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో 'రామ నామ సంకీర్తన'

వేటపాలెం, మేజర్‌న్యూస్: శ్రీరామ నామ సంకీర్తన అయోధ్యలో రాముల వారి విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహోత్సవం జరుగుతున్న శుభ సందర్భంగా వేటపాలెం గ్రామంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో 'శ్రీరామ నామ సంకీర్తన' కార్యక్రమం అతి వైభవంగా జరిగినది. ఈ కార్యక్రమంలో శ్రీరాముని భక్తి పాటలు, హనుమాన్ చాలీసా, రామ భజనలు జరిగాయి. ఈ శ్రీరామ సంకీర్తన కార్యక్రమం 3 గంటల పాటు జరిగినది. కార్యక్రమంలో జై శ్రీరామ.. జై జై శ్రీరామ ...అనే నినాదాలతో ఆలయ ప్రాంగణమంతా మార్మోగిపోయినది, భక్తులు భక్తి పారవశ్యంతో తరించారు, అనంతరం తీర్థప్రసాదాల వితరణ జరిగినది. ప్రతి ఒక్కరికి రాములవారి అక్షింతలు అందించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ కన్వీనర్ కోడూరి తరుణ్, వూటుకూరి వెంకట నాగ శ్రీనివాసరావు, పొన్నూరి రమేష్, చుండూరి సురేష్, ప్రత్తి పార్థసారథి, శ్రీరాం గోవర్ధన్, బాపనపల్లి విప్రనారాయణ, నాళంస్వామి, ప్రత్తి వెంకట నాగలక్ష్మి, చిలంకూరి జ్యోతిర్మయి, శ్రీరామ్ వెంకటలక్ష్మి, జవ్వాజి లక్ష్మి, వూటుకూరి కాత్యాయని పాల్గొన్నారు.



## రైతులందరూ పంట నమోదు చేయించుకోవాలి



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలం రైతులందరూ వేసిన పంట ఖచ్చితంగా పంట నమోదు వారి గ్రామంలో ఉన్న రైతు భరోసా కేంద్రం నందు ఉన్న గ్రామ వ్యవసాయ సహాయకులు, గ్రామ ఉద్యాన సహాయకులు వద్ద చేసుకోవాల్సిందిగా మండల వ్యవసాయ అధికారి ఐ.కాశీ విశ్వనాథ్ మండలంలోని వివిధ గ్రామాలలో రైతు భరోసా కేంద్రాలు తిరిగి రైతులందరికీ అవగాహన చేయడం జరిగినది. పంట నమోదు వలన ఫ్రీక్రాప్ ఇన్సూరెన్స్ వర్తిస్తుందని అలాగే పంట అమ్ముకునే సమయంలో పంట నమోదు కచ్చితంగా చేయించుకుని ఉండాలని పేర్కొన్నారు. ఫిబ్రవరి 15 వరకు పంట నమోదు చేసుకునే అవకాశం ఉందని ఈ అవకాశానీ అందరు రైతులు ఉపయోగించుకోవాలని అదేవిధంగా పంట నమోదు చేయించుకున్న తర్వాత ఈకేవైసి ప్రక్రియను కూడా చేయించుకోవాలని రైతులందరూ సహకరించి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరుకున్నారు.

# వైభవంగా శ్రీరాముల శోభాయాత్ర

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని ఆనుమాలిపేట శ్రీరుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం వద్ద శ్రీరామ మందిర 22వ తేదీ ప్రారంభోత్సవం సందర్భంగా ఆదివారం శ్రీ రాముల శోభా యాత్ర ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ సంఘం వేటపాలెం వారు నిర్వహించడం జరిగింది. ఈ శోభా యాత్ర అనుమల్లి పేట



నుండి ప్రారంభమై వేటపాలెం నాయని పల్లి రావూరిపేట చేరి మరలా వేటపాలెం కూడలి నుండి ఆలయం చేరుతుందని పట్టభద్రుల సంఘం అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు తెలిపారు. నాగ శ్రీనివాస్ మాట్లాడుతూ రేపు అయోధ్యలో బాల రామ విగ్రహ ప్రతిష్ట సందర్భంగా మనం ప్రతి ఒక్కరు కూడా ఐదు జ్యోతులను వెలిగించి భక్తి శ్రద్ధలతో స్వామిని పూజించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ గోవర్ధన్, సురేష్, రాజ్యలక్ష్మి, గాయత్రీ, శ్రీలక్ష్మి, గుత్తి శ్రీనివాస బాబు పాల్గొన్నారు.

# జాతీయ సేవా పురస్కారాలు అందుకున్న 'మద్దాళి'

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః చీమకుర్తి పట్టణానికి చెందిన శ్రీ అభయ సేవా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డా.మద్దాళి మాధవరావుకు టిఎన్ఆర్ ఫౌండేషన్, లిటిల్ చాంప్స్ అకాడమి ఇండియా ఆధ్వర్యంలో డాక్టరు.వై.యస్. రాజశేఖర్‌రెడ్డి అంతర్జాతీయ జీవన సాఫల్య పురస్కారం, సినీ నటుడు రెబల్‌స్టార్



కృష్ణంరాజు జాతీయ స్పూర్తి సేవా రత్న పురస్కారాలు అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిదిలుగా ఒంగోలు మెప్మా ప్రాజెక్టు డైరెక్టరు తేళ్ల రవికుమార్, జిల్లా ఎంప్లాయ్‌మెంట్ ఆఫీసర్ భరద్వాజ, ఎంఎన్ఆర్.ఫౌండేషన్ అధినేత కె.రవిబాబు, ఎస్.సుబ్బారావు, లిటిల్ చాంప్స్ అకాడమీ సెక్రటరీ కె.బూచ్చేశ్వరరావు చేతుల మీదగా మద్దాళి మాధవరావుకు మెమెంటో, ప్రశంసాపత్రాలు అందజేసి ఘనంగా సత్కరించారు. మెప్మా ప్రాజెక్టు డైరెక్టరు తేళ్ల రవికుమార్ మాట్లాడుతూ సామాజిక సేవా రంగంలో మద్దాళి మాధవరావు చేసిన సేవలను గుర్తించి డాక్టరు.వైయస్ రాజశేఖర్‌రెడ్డి అంతర్జాతీయ జీవన సాఫల్య పురస్కారం, రెబల్‌స్టార్ కృష్ణంరాజు జాతీయ స్పూర్తి సేవా పురస్కారం అందుకోవటంతో పాటు సమాజ సేవలో తన వంతు బాధ్యతగా నిర్విరామంగా సేవలు చేస్తున్న మద్దాళి మాధవరావును అభినందించారు. ఈ సందర్భంగా మద్దాళి మాధవరావు మాట్లడుతూ తాను 2500 సేవా కార్యక్రమాలు మరియు 550 జాతీయ, రాష్ట్ర, అంతర్జాతీయ పురస్కారాలతో పాటు, 5 గౌరవ డాక్టరేట్లు, 25 రజిత పతకాలు అందుకున్నట్లు తెలిపారు. పలు స్వచ్చంద సంస్థలు, కళా సంస్థలు, సాహిత్య సంస్థలు, మెప్మా సిబ్బంది తదితరులు మద్దాళి కి అభినందనలు తెలియజేశారు.

# జయహెూ బీసీని విజయవంతం చేయాలి

## - చిలకపాటి మధుబాబు

కందుకూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు జయహెూ బిసి కార్యక్రమంలో భాగంగా, ఈనెల 23వ తేదీ మంగళవారం నుంచి కందుకూరు నియోజకవర్గంలో మండల స్థాయి సమావేశాలు జరగబోతున్నాయి.రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వహణ కార్యదర్శి చిలకపాటి



మధుబాబు అన్నారు. సోమవారం టిడిపి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ 23వ తేదీ సాయంత్రం 4 గంటలకు కందుకూరు పట్టణ, కందుకూరు మండలాలకు సంబంధించిన సమావేశం కందుకూరులోని పార్టీ కార్యాలయంలో జరుగుతుందని తెలిపారు. కందుకూరు నియోజవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఈ కార్యక్రమంలోపాల్గొంటారని కావున కందుకూరు పట్టణ, కందుకూరు మండలాల పరిధిలోని బీసీ నాయకులు, వివిధ కమిటీలలో సభ్యులు, కార్యకర్తలు తప్పక హాజరుకావాలని నేతలు పిలుపునిచ్చారు.

# ఆరాచక పాలన పోతేనే రాష్ట్రాభివృద్ధి

## -నియోజకవర్గ టీడిపి ఇంచార్జి ఎంఎం కొండయ్యా

చీరాల, మేజర్‌న్యూస్: ఆరాచక పాలన చేస్తున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓడితేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమైతుందని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి ఎంఎం కొండయ్య అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేవంలో మద్దులూరి మాలకొండయ్య మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వచ్చిన ఐదేళ్ళలో ఆదాయం పెరగలేదని, ఉద్యోగాలు రాలేని, పలు రకాల పన్నులతో ప్రజలను బాధుడే బాధుడుకు గురిచేసిందని మండి పడ్డారు. చెత్త మీద పన్ను, కరెంట్ చార్జీలు, బస్సు చార్జీలు, నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచి రాష్ట్ర ప్రజలను దోచుకుంటున్న ప్రభుత్వం వైసీపీ అని అన్నారు. కబ్జాదారులకే న్యాయం చేసే ఈ ప్రబుత్వం భూ రక్షణ చట్టాన్ని అమల్లోకి తెస్తే భూములన్నీ కూడా గోవిందా, గోవిందా అని, టిడిపి అధికారంలోకి వస్తే భూ రక్షణ చట్టాన్ని ఎత్తివేస్తామని, అంగన్‌వాడీలకు న్యాయం చేస్తామని అన్నారు. టిడిపి జనసేన పొత్తుతో అధికారంలోకి వస్తే పాఠశాల లకు వస్తున్న ప్రతీ విద్యార్ధికి



సంవత్సరానికి రూ.15వేలు, దీపం పథకం కింద ఏడాదికి మూడు గ్యాస్ సిలెండర్లు ఉచితంగా ఇస్తామని, ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం, యువతకు 20లక్షల ఉద్యోగాలు, యువగళం నిధి కింద నిరుద్యోగు లకు నెలకు రూ.3వేలు ఇచ్చే బాధ్యత టిడిపిదే అని హామి ఇచ్చారు. రక్షిత నీటి పథకం కింద శుద్ధి చేసిన నీటినిక కుళాయిలకు సరఫరా చేస్తామని, పేదలను సంపన్నులను చేసే బాధ్యత టిడిపి తీసుకుంటుందని అన్ని వర్గాల వారికి న్యాయం చేస్తామని అన్నారు.

# ప్రజల అర్జీలను తక్షణమే పరిష్కరించాలి

## - స్పందనలో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

బాపట్ల, మేజర్‌న్యూస్: స్పందనలో వచ్చిన అర్జీలను అధికారులు విచారించి తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. స్పందన కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని స్పందన సమావేశ మందిరంలో జరిగింది. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితులు మా సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రాల ద్వారా కలెక్టర్‌ను వేడుకున్నారు. తన పరిధిలోని వాటికి కలెక్టర్ తక్షణమే పరిష్కార మార్గం చూపగా తన పరిధిలో లేని వాటిని పరిశీలన, మరికొన్ని విచారణకు ఆదేశించారు. మా సమస్యలు పరిష్కరించాలని స్పందనకు





వచ్చిన అర్జీదారులను కార్యాలయాల చుట్టూ తిప్పించుకోవడం మంచి పద్ధతి కాదని కలెక్టర్ అన్నారు. నమోదైన ప్రతి అర్జీని పరిష్కరించాలని ఆయన సూచించారు. జగనన్నకు చెబుదాం పోర్టల్ లో వచ్చిన ఆర్జీలను ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా పరిష్కరించాలన్నారు. ముఖ్యంగా పునరావృతమయ్యే అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈనెల 24 తేదీ నుంచి నియోజకవర్గాల స్థాయిలో క్రీడలు ప్రారంభించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్ తెలిపారు. మండల స్థాయి క్రీడలను ముగింపు చేయాలన్నారు. నియోజకవర్గస్థాయి ఇంచార్జి అధికారులు క్రీడలను పర్యవేక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పసుపుగల్లులో పడకేసిన పారిశుద్ధ్యం

## - విజృంభిస్తున్న జ్వరాలు, అల్లాడి పోతున్న ప్రజలు

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేద కుటుంబాలు. ప్రతి రోజు పని చేసుకుంటేనే కుటుంబాలు గడిచేది. అటువంటి వారి పై డెంగ్యూ జ్వరాలు యమ పాశంల తయారు అయ్యింది. గ్రామాలలో పారిశుధ్యం లోపించటంతో జ్వరాలు ప్రభాలుతున్నాయి. గ్రామంలో పదుల సంఖ్యలో జ్వర పిడితులు ఉన్నారు. జ్వర పిడితులలో ఎక్కువమంది పేదవారే. హాస్పిటల్‌కు వెళితే లక్షలలో బిల్లులు అవుతున్నాయి. పేదలు హాస్పిటల్‌కు వెళ్లే స్థోమత లేక గ్రామంలో గల ఆర్.యం.పి వైద్యులు దగ్గర చికిత్స పొందుతూన్నారు. గ్రామంలో కూడా ఆర్.యం.పిలు వద్ద కూడా 15వేలు నుండి 20వేలు వరకు అవుతున్నా యని బాధితులు అంటున్నారు. గ్రామంలో 50 మంది పైన జ్వర పిడితులు ఉన్నారు. ఇప్పటికయినా అధికారులు స్పందించి పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించలని, గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# కోదండ రామాలయంలో ప్రత్యేక పూజలు

కందుకూరు, మేజర్‌న్యూస్: అయోధ్యలో బాల రాముని ప్రాణ ప్రతిష్ఠ అత్యంత వైభవోపేతంగా జరుగుతున్న సందర్భంగా కందుకూరు పట్టణంలోని ముదిరాజ్ పాలెం కోదండ రామాలయంలో సీతారాముల వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీరామ జయరామ అంటూ భక్తులు రామనామ భజనలు చేసారు. అయోధ్యలో జరుగుతున్న ప్రాణ ప్రతిష్ఠ విశిష్టతను ఆలయ పూజారి చంద్రశేఖర్ భక్తులకు వివరిం చారు. అనంతరం



భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో మత్స్యకారుల సంఘం అధ్యక్షులు కొంగల నాగరాజు తోపాటు ఆలయ కమిటీ సభ్యులు మోసంగి హరి, రుద్రబోయిన రాజు, ప్రసాద్, రామరాజు, కార్తీక్, శేఖర్, రాజు, మధుబాబు, శ్రీను, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక పూజలో కరణం వెంకటేష్‌బాబు

చీరాల రూరల్, మేజర్ న్యూస్: ఆయోద్య శ్రీరామ మందిరంలో రాముడి విగ్రహ ప్రతిష్టా మహోత్సవంలో భాగంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి కరణం వెంకటేష్‌బాబు పాల్గొన్నారు. స్థానిక పట్టాభి స్వీట్స్ వద్ద సోమవారం ఏర్పాటు చేసిన శ్రీరాముని పూజా కార్యక్రమాలకు ముఖ్య అతిధిగా కరణం వెంకటేష్‌భాబు హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలలో



పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేద పండితులు ప్రత్యేక పూజలు చేసి, భక్తులకు తీర్ధ ప్రసాదాలు అంద జేవారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీరాముని విగ్రహ ప్రతిష్టా మహోత్సవాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన భారీ స్క్రీన్‌లలో తిలకించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌లు, కౌన్సిలర్లు, ఇంచార్జిలు, వివిధ హోదాల్లో ఉన్న వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మండలంలోని అన్ని గ్రామాలలో అయోధ్య అక్షింతల పంపిణీ

సంతమాగులూరు, మేజర్‌న్యూస్ : మండలంలోని అన్ని గ్రామాలలో అయోధ్య నుండి వచ్చిన అక్షింతలను పంపిణీ చేసినట్లు సంతమాగులూరు మండల విహెచ్పి ఇంచార్జ్ పల్నాడు జిల్లా విశ్వహిందూ పరిషత్ అర్చక పురోహిత సంఘం అధ్యక్షుడు కొండ కావూరి ఉమామహేశ్వర శర్మ తెలిపారు రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాలలో రాములోరి విజయ అక్షితలను కఠోర దీక్షతో విశ్వహిందూ పరిషత్ నాయకులు పంపిణీ చేసినట్లు రాష్ట్రంలోని ప్రతి హిందువు ఈ కార్యక్రమంలో పాల్గొని ఆలోచనతో ఈ కార్యక్రమాన్ని విజయ



వంతంగా నిర్వహించామని ఉమామహేశ్వర శర్మ తెలిపారు కాగా ఉమామహేశ్వర శర్మ తండ్రి కొండ కావూరి అప్పయ్యా గురుకుల్ శైవ క్షేత్రమైన కోటప్పకొండ లో ప్రధాన అర్చకులుగా పనిచేయు చున్నారు. వీరి స్వగ్రామం మండలంలోని తంగేడు మల్లి గ్రామం కావడం విశేషం.

# కొలతలు వేసి పేదలకు భూమిని ఇవ్వాలి

చీరాల, మేజర్‌న్యూస్: హైకోర్టు ఆదేశాలను అమలు చేసి పేదల భూమిని కొలతలు వేయించి వారికి అప్పగించాలని ప్రజా వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు గుమ్మడి ఏసురత్నం కోరారు. స్థానిక మండల రెవిన్యూ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ సురేష్‌కు వినతిపత్రాన్ని గుమ్మడి ఏసురత్నం అంద జేశారు. ఈ సందర్భంగా గుమ్మడి ఏసురత్నం మాట్లాడుతూ 1974లో కొనుగోలు చేసిన భూమిలో



రెండు తరాలుగా గుడిసెలు వేసుకుని పంచాయితీకి పన్నులు కట్టు కుంటూ పేదలు నివాసముంటున్నారని గుర్తు చేశారు. గుద్దాంటి పెద గోకరణం వారసుల స్థలాఇన్న కాజేయాలనే కుట్రతో పేదల ఇళ్ళనను పడగొట్టాలని చూడగా బాధితులు హైకోర్టును ఆశ్రయించగా డబ్ల్యూపి నం. 27758/2023 ద్వారా పూర్వికుల ద్వారా సంక్రమించిన భూమిలో గత యాభై ఏళ్ళుగా నివాసముంటున్న భూమిని వారికే చెందేలా ఆదేశాలు జారీచేసిందని తెలిపారు. హైకోర్టు ఆదేశాలను అధికారులు తప్పక పాటించి భూమిని కొలతలు వేసి పేదలకు అప్పగించాలని వినతి పత్రంలో గుమ్మడి ఏసురత్నం అధికారులను కోరారు.

# ఘనంగా శ్రీరాముని గ్రామోత్సవం





త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: భారతదేశంలో శ్రీరాముని పూజించే అత్యధిక శాతం ప్రజలు అయోధ్యలోశ్రీ బాల శ్రీరాముడి ప్రాణ ప్రతిష్ట మహోత్సవాన్ని ప్రతిష్టాత్మకంగా వేద పండితులతో మేళ తాళాలతో ఆనందోత్సాహాలతో చేసిన కార్యక్రమం సందర్భంగా మండలంలోని త్రిపురాంతకం, గణపవరం, రాజుపాలెం తదితర గ్రామాల్లో సోమవారం తెల్లవారుజాము నుండి ఆయా గ్రామాల్లో శ్రీ సీతా రామచంద్ర మూర్తిని సాంప్రదాయబద్ధంగా ట్రాక్టర్‌పై రంగు రంగుల పూలతో అలంకారం చేసి వేద పండితులతో మేళ తాళాలతో గ్రామాల భక్తులు ఆనందోత్సాహాలతో గ్రామోత్సవాలు నిర్వహించారు. గ్రామోత్సవం నిర్వహించిన అనంతరం స్వామివారిని దర్శించి వచ్చిన భక్తులకు పెసర వడ పప్పుపానకాన్ని ప్రసాదంగా అందజేశారు. మధ్యాహ్నం ఈ కార్యక్రమంలో పాల్గొన్న అందరికి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించారు. గణపవరంలో గ్రామ వేద పండితులు కౌతా సత్యనారాయణ, గ్రామ భక్తులు సముద్రాల సుబ్బారావు, ఈశ్వరయ్య, బాలు, సాయిరాం, జిపి నారాయణరెడ్డి, జి.వెంకట్రామిరెడ్డి, బి.వెంకట రామిరెడ్డి. నాశర రెడ్డి, బి.వెంకటనా రాయణ, శేషయ్య, సత్యనారాయణ రెడ్డి, పి.వెంకట సుబ్బయ్య, కుంభగిరి వెంకటేశ్వర్ రెడ్డి, గుడిపాటి సుబ్బారావు, రామ లక్ష్మయ్య, అంజిరెడ్డి, వెంకట కాశిరెడ్డి, గ్రామంలోని మరికొంత మంది భక్తులు ఆనందోత్సాహాలతో గ్రామోత్సవం నిర్వహించారు. అనంతరం వడియరాజుల కాలనీలో గ్రామంలో అందరికీ భోజన సదుపాయం కల్పించారు. గ్రామంలో ఎన్నడూ లేని విధంగా కార్యక్రమాన్ని గొప్పగా నిర్వహించడం ఎంతో చెప్పుకోదగిన విషయమని గ్రామస్తులంతా వ్యక్తం చేశారు.

## బాలరాముని ప్రాణ ప్రతిష్ట శోభాయాత్ర

కంభం, మేజర్‌న్యూస్: సోమవారం అయోధ్యలో జరుగుతున్న బాల రాముని ప్రాణ ప్రతిష్ట మహోత్సవ సందర్భంగా, కంభంలో పట్టాభి రామాలయం కమిటీ సభ్యులు,బాలరాముని శోభాయాత్ర, ముందుగా రామాలయంలో సీతారాములకు ప్రత్యేక పూజలు నిర్వహించి, గచ్చు




కాలువ నుండి మెయిన్ బజార్, గరల్స్ స్కూల్, మేదరవీధి, తెలుగువీధి, కాపవీధి, సాధుమియావీధి, కొనేటివీధి మీదుగా పట్టాభి రామాలయం వరకు, మంగళ వాయిద్యాలతో, బాలశ్రీరామునికి జై,సీతామాతకి జై, పట్టాభి రామస్వామికి జై, కోదండరాముడికి జై, జై శ్రీరామ్, జై శ్రీరామ్ అంటూ పిల్లలు, మహిళలు, భక్తులు నినాదాలు చేస్తూ, శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం రామాలయం కమిటీ సభ్యులు అన్నదానం నిర్వహించారు. అలాగే కంభం సిఐ ఎం.రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో ఎటువంటి అవాంతరాలు, సంఘటనలు జరగకుండా, కంభం ఎస్ఐ పులి రాజేష్, అర్ధవీడు ఎస్ఐ వి.నాగమల్లేశ్వరరావు, పోలీసు బలగాలతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

## మోటార్ సైకిల్ అదుపుతప్పి యువకుడు మృతి

పంగులూరు, మేజర్ న్యూస్: ద్విచక్ర వాహనంపై అతివేగంగా ప్రయాణం చేస్తూ ,వాహనాన్ని కంట్రోల్ చేయలేక అదుపుతప్పి, మోటార్ సైకిల్ పడిపోయిన ప్రమాదంలో యువకుడు మరణించిన సంఘటన, సోమవారం సాయంత్రం పంగులూరు శివారు ప్రాంతంలో జరిగింది. స్థానికులు అందించిన సమాచారం మేరకు, మండలంలోని కొండ మంజులూరు గ్రామానికి చెందిన చొప్పరపు మోజేష్ (32) సోమవారం పంగులూరులో వారి బంధువుల ఇంట్లో జరుగుతున్న ఒక కార్యక్రమానికి హాజరై , సాయంత్రం నాలుగున్నర గంటల సమయంలో మోటార్ సైకిల్ పై



తిరుగు ప్రయాణం అయ్యాడు. స్వగ్రామమైన కొండ మంజులూరు వెళ్లేందుకు మోటార్ సైకిల్ పై బయలుదేరిన మోజేష్ అతివేగంగా వెళుతున్నాడు. పంగులూరుకు పడమర వైపునున్న వాగు చప్టా దాటిన తర్వాత ,మోటార్ సైకిల్ ను అదుపు చేయలేక, ముందు బ్రేక్ వేయడంతో, మోజేష్ ఎగిరి రోడ్డుపై పడ్డాడు. ఈ ప్రమాదంలో మోజేష్ తలకు బలమైన గాయమై బాగా రక్తస్రావమైంది. 108 కు సమాచారం అందించినా, అందుబాటులో లేకపోవడంతో కొద్దిసేపటికి మోజేష్ మరణించాడు మృతుడు పెట్రోల్ బంక్ లో పని చేస్తాడని పేర్కొన్నారు. మృతుడు మోజేష్ కు భార్య రాణి, కుమారుడు కుమార్తె ఉన్నారు. సంఘటన స్థలానికి పోలీసులువచ్చి మృతదేహాన్ని అద్దంకి గవర్నమెంట్ హాస్పిటల్ కి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.




# శ్రీరాముని గ్రామోత్సవం

### ప్రతి ఇంటా శ్రీరామ జయరామ జయజయరామ

దర్శి, మేజర్‌న్యూస్: అయోధ్య శ్రీరామ మందిరంలో బాల రాముని ప్రతిష్ట మహోత్సవాల సందర్భంగా దర్శి పట్టణం, గ్రామ గ్రామాన ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవాలు, శోభాయాత్రలు, స్కూల్ విద్యార్థుల ర్యాలీ, నృత్యనాటికలు, సంగీత కార్యక్రమాలు, కలశ, రథ యాత్రలు సమాజంలోని హిందువులను ఐక్యం చేశాయి. జైశ్రీరామ్ అనే నినాదాలు చేస్తూ భక్తులు ఆనందపరవశులైనారు. వందల సంవత్సరాల కల సాకారమైన వేళ అయోధ్యలో భవ్య దివ్య రామ మందిరనిర్మాణం సోమవారం అభిజిత్ లగ్నంలో రాములల్ల విగ్రహాన్ని దేశ ప్రధాని మోదీ ప్రారంభించి ప్రత్యేక పూజలు చేసిన సందర్భాన్ని దేశవ్యాప్తంగా హిందువులందరూ అయోధ్య దీపావళిని జరుపుకున్నారు. ప్రతి ఇంటా శ్రీరామ జయరామ జయజయరామ అనే తారక మంత్రాన్ని పఠించారు.

సాయంత్రం దీపాలు వెలిగించి అయోధ్య దీపావళిని ఘనంగా జరుపుకున్నారు. అద్దంకి రోడ్డు లోని రామాలయం వద్ద నుండి శోభ యాత్ర ను ప్రారంభించాగా పట్టణంలోని పుర విధులలో శోభ యాత్ర కొనసాగింది. మండలంలోని అన్ని గ్రామాలలో భక్తులు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.

## చికిత్స పొందుతూ విద్యుత్ లైన్‌మెన్ మృతి

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వీరాపురం గ్రామ పరిధిలో పొలాల నందు వద్దినేని వారి పాలెం గ్రామంలో జూనియర్ లైన్మెన్‌గా విధులు నిర్వహిస్తున్న బొగ్గుల రామయ్య 44 సంజీరావుపేట గిద్దలూరు మండలం అను అతను ట్రాన్స్ఫార్మర్ మీద విద్యుత్ పనులు నిర్వహిస్తూ ఉండగా ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ గురై కిందపడి గాయాలవడంతో గుంటూరులో చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మృతి చెందినట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో జరుగుమల్లి ఎస్ఐ వి.వెంకటేశ్వరరావు అక్కడి నుంచి వచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

## అంగన్వాడీలను తొలగిస్తూ జగన్ ప్రభుత్వం చర్యలు దారుణం

### - అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్

బల్లికురవ, మేజర్‌న్యూస్: అద్దంకి నియోజకవర్గ పర్యటనలో భాగంగా బల్లికురవ మండలం కె.రాజుపాలెం గ్రామంలో సోమవారం ఓ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అంగన్వాడీలను తొలగిస్తూ జగన్ ప్రభుత్వం చర్యలకు దిగడాన్ని తీవ్రంగా ఖండించారు. ఛలో విజయవాడ కార్యక్రమానికి అంగన్వాడీ లు పిలుపునిచ్చిన నేపథ్యంలో, విజయవాడ ధర్నా చౌక్ వద్ద అర్ధరాత్రి సమయంలో అంగన్వాడీల దీక్షను పోలీసులు భగ్నం చేసి,మహిళ పట్ల మగ పోలీసులు దురుసుగా ప్రవర్తించడమే కాక బలవంతంగా పోలీస్ స్టేషన్ కు తరలించడం దారుణమని, జగన్ రెడ్డి పాలనలో ప్రశ్నిస్తే కేసులు, ఉద్యమిస్తే కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ ఎమర్జెన్సీ తలపిస్తోందని ఎమ్మెల్యే అన్నారు. అంగన్వాడీ డిమాండ్లకు మద్దతుగా ప్రజలనుండి సేకరించిన కోటి సంతకాలను జగన్ రెడ్డికి సమర్పించడానికి విజయవాడ వస్తున్న అంగన్వాడీలపై పాశవికంగా పోలీసులతో దాడి చేయడం పిరికి పంద చర్యగా ఎమ్మెల్యే అభివర్ణించారు. అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడానికి బదులు రాష్ట్ర ప్రభుత్వం ఎస్మా చట్టాన్ని ప్రయోగించడం హిట్లర్ పాలనను తలపిస్తోంది అని ధ్వజమెత్తారు. నిరవధిక నిరాహార దీక్షలు చేస్తున్న దీక్షా శిబిరంపై అర్ధరాత్రి కరెంటు తీసివేసి శిబిరాన్ని కూల్చి,ఆడవాళ్ళను కూడా మగ పోలీసులే అరెస్టులు చేసి బస్సుల్లో కుక్కి ఎక్కడికి తీసుకువెళ్తున్నారో వారికి చెప్పకుండా గందరగోళం సృష్టించి అనాగరికంగా వ్యవహరించారంటే మహిళల పట్ల జగన్ రెడ్డి చిత్తశుద్ధి ఏపాటిదో అర్థం చేసుకోవచ్చు అన్నారు. అంగన్వాడీ వర్కర్లు హెల్పర్లు చేస్తున్న సమ్మె పూర్తిగా న్యాయబద్ధమైందని వారికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ తెలిపారు.

## యాదవ్‌ల సంక్షేమానికి కృషి చేస్తా

### - గోపి యాదవ్

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని యాదవ్ సోదరులు ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తానని మండల యాదవ్ సంఘం యూత్ అధ్యక్షులు గోళ్ళ గోపి యాదవ్ అన్నారు. ప్రకాశం జిల్లా యాదవ్ సంక్షేమ సంఘం ముండ్లమూరు మండల యూత్ అధ్యక్షులుగా ఎంపిక చేశారు. తనకి పదవి రావటానికి కృషి చేసిన యాదవ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్ యాదవ్, జిల్లా అధ్యక్షులు చెవుల రమేష్, మేకల గుర్వరావు యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. వారి నమ్మకాన్ని



వమ్ము చేయకుండా యాదవ్ సంక్షేమ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

## బోధిసత్వ అంబేద్కర్ యుగమిది

### -డాక్టర్ బొర్రా గోవర్ధన్

కందుకూరు, మేజర్‌న్యూస్: బోధిసత్వ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సామాజిక న్యాయం,సౌబాతృత్వం, లౌకిక ప్రజాస్వామ్య రాజ్యాంగంను ఎవ్వరూ మార్చలేరని దేశమే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా విజ్ఞానానికి ప్రతీకగా నిలిచాడు అని ఈ యుగం ఆయన బోధనలు అనుసరించే



మానవాళి మనుగడకు అవసరంమైన ప్రజాస్వామ్య వ్యవస్థ పరిఢవిల్లుతుంది బౌద్ధ తాత్విక రచయిత బొర్రా గోవర్ధన్ అన్నారు. స్థానిక నాగార్జున స్కూల్ కాంపౌండ్ లో జాషువా సాహిత్య సాంస్కృతిక సంస్థ, దమ్మ చక్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన పుస్తకాలు ఆవిష్కరణ సందర్భంగా జరిగిన సభలో మాట్లాడుతూ తన ప్రయాణం అంబేద్కర్ బౌద్ధ తాత్విక ధోరణి చాటేవిధంగా రచనా వ్యాసంగం సాగుతోంది అని అన్నారు. కార్యక్రమంలో జాషువా సాహిత్య సాంస్కృతిక సంస్థ అధ్యక్షుడు ముప్పవరపు కిషోర్, దమ్మ చక్ర ఫౌండేషన్ అధ్యక్షుడు ఉపాసకులు గాండ్లహరిప్రసాద్ మాట్లాడారు. ఈ సందర్భంగా చితాగ్ని పుస్తకం ను నాగార్జున హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు బి. బాలబ్రహ్మం చేతులు మీదుగా ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో బుద్ధ భూమి మాసపత్రిక వర్కింగ్ ఎడిటర్ గోలి సీతారామయ్య,బి.డబ్ల్యూ.డబ్ల్యూ అసోసియేషన్ అధ్యక్షురాలు పాలేటి సుచరిత,బి.టి.ఎ నియోజకవర్గ అధ్యక్షుడు షేక్ అబ్దుల్లా, అలంకార విజయకుమార్. ఉమ్మడి శెట్టి వెంకట శేషయ,బి టి ఎ రాష్ట్ర కార్యదర్శి కళ్ళగుంట మోహన్ రావు, అల్లు వెంకటేశ్వర్లు, ఇనకొల్లు మస్తానయ్య, మంచుపాగ కవి ఉమ్మడి శెట్టి నాగేశ్వరరావు,పోకూరి కోటయ్య, గేరాచిరంజీవి, విజయభాస్కర్ రెడ్డి, రచయిత శింగయ్య, సుబ్రహ్మణ్యం, ముప్పవరపు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేత





ఒంగోలు, మేజర్‌న్యూస్:కొత్తపట్నం మండలం కే పల్లెపాలెం గ్రామంలో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన క్రీడల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానోత్సవ కార్యక్రమంలో దామచర్ల జనార్దన్ పాల్గొన్నారు. ఈ సందర్బంగా జనార్దన్ మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వంలో 5కోట్లతో ఈ గ్రామంలో మౌలికవసతలు కల్పించడం జరిగిందన్నారు. మీ గ్రామం అంటే ఎప్పుడు నాకు ప్రత్యేక అభిమానం నాకు మీకుఏ అవసరం వున్నా రండి మీకు ఎప్పుడు అందుబాటులో ఉంటాను అని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బాలకోటయ్య, నాయుడు ప్రకాష్, నాయుడు శ్రీను, పిన్ని నరసింహారావు, పెరయ్య, పిన్నక దేవ ప్రసాద్, గ్యానం సుబ్బారావు, జంపాణి రామచంద్ర గౌడ్, నాలం నరసమ్మ, బాలగాని వెంకటేశ్వర్లు, మేడ సుబ్బారావు పాల్గొన్నారు.





# చట్టాన్ని ఉల్లంఘించి పౌరుల హక్కులకు భంగం కలిగిస్తే ఉపేక్షించం:కలెక్టర్,ఎస్పీ

బాపట్ల మేజర్‌న్యూస్ : ఓటర్ల జాబితా నుండి ఓట్లను తొలగించడానికి దాఖలు చేసిన ఫామ్ 7 లో అవకతవకలు జరిగినాయని పర్చూరు నియోజకవర్గ ఎలక్టోరల్ రిటర్నింగ్ ఆఫీసర్ ఇచ్చిన పిర్యాదు మేరకు సంబంధిత పోలీస్ స్టేషన్ లలో నమోదైన కేసుల దర్యాప్తుకు సంబంధించిన వివరాలను జనవరి 22 న సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బాపట్ల జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ వివరించారు. ఎస్పీ మాట్లాడుతూ ఫామ్ 7 నమోదులో తప్పుడు సమాచారం అందించినందుకు ఈ ఆర్ వో పిర్యాదు మేరకు జిల్లాలో మొత్తం 16 కేసులు నమోదు చెయ్యడం జరిగిందన్నారు.



పోలీస్‌శాఖ నిష్పక్షపాతంగా, వేగవంతంగా విచారణ నిర్వహించి మొత్తం 50 మందిని నిందితులుగా నిర్ధారించి వారిని అరెస్టు చేసి, పోలీస్ దర్యాప్తు ముగించి సంబంధిత కోర్టులలో అభియోగ పత్రాలు దాఖలు చేయడం జరిగిందన్నారు. తెలిసిన, గుర్తించబడిన వ్యక్తులు కేటగిరీలో నమోదైన 13 కేసులలో ఇతరులు చనిపోయారు (లేదా) వేరేచోట నివాసం ఉంటున్నారనే కారణాలను పేర్కొంటూ పర్చూరు అసెంబ్లీ నియోజకవర్గ ఓటర్ల జాబితా నుండి వారిని తొలగించడానికి ఫామ్ 7 కింద ఈ సి ఐ వెబ్‌సైట్‌లో క్లైయిమ్‌లు దాఖలు చెయ్యడం జరిగిందని, అయితే పర్చూరు ఈఆర్‌ఓ విచారణలో వారు పర్చూరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోనే నివాసం వుంటున్నారని (లేదా) చనిపోలేదని, ఉద్దేశపూర్వకంగా తప్పుడు దరఖాస్తులు చేశారని గ్రహించి ఇచ్చిన నివేదికల మేరకు సంబంధిత పోలీసు స్టేషన్ లలో కేసులు నమోదు చేసి వేగవంతంగా దర్యాప్తు నిర్వహించి మొత్తం 22 మంది నిందితులను అరెస్టు చేసి సంబంధిత కోర్టులో వారిపై అభియోగ పత్రాలు దాఖలు చెయ్యడం జరిగిందన్నారు.

అదేవిధంగా స్వీయ-దరఖాస్తు కేటగిరీలో ఫామ్7 కింద దరఖాస్తులు దాఖలు చేయబడిన మరో 3 కేసులలో, నిందితులు దురుద్దేశ పూర్వకంగా ఇతరుల ఓట్ల తొలగింపు కోసం దాఖలు చేశారని, ముద్దాయిలు వేరే వారి పేరుతో తనకుతానే స్వయముగా దరఖాస్తు చేసుకుంటున్నట్లు ఫామ్-7 క్రింద స్వీయ దరఖాస్తు కేటగిరిలో నమోదు చేసుకున్నారు. ఇటువంటి దరఖాస్తులను తమకు తామే స్వయంగా నమోదు చేసుకోలేదని ఈ ఆర్ ఓ దర్యాపుత్తులో నిర్ధారించి, ఓట్ల తొలగింపునకు దరఖాస్తు చేసిన గుర్తుతెలియని ముద్దాయిలను గుర్తించి చర్యలు తీసుకోవాలని ఇచ్చిన ఫిర్యాదు మేరకు పర్చూరు, మార్టూరు, కారంచేడు పోలీస్ స్టేషన్లలో కేసులను నమోదు చేసి పోలీస్ దర్యాప్తు నిర్వహించి మొత్తం 28 మంది నిందితులను గుర్తించి, వారిని అరెస్టు చేసి సంబంధిత కోర్టులో అభియోగ పత్రాలు దాఖలు చేసినారు.బాపట్ల జిల్లాలో ఎవరైనా ఓట్ల నమోదులో గాని, ఓట్ల తొలగింపులో గాని ఎలక్షన్ కమిషన్ నిబంధనలు ఉల్లంఘించి తప్పుడు సమాచారం పొందుపరిచినా, చట్టాన్ని ఉల్లంఘించి పౌరుల హక్కులకు భంగం కలిగించే విధంగా వ్యవహరించినా ఉపేక్షించబోమని జిల్లా కలెక్టర్, ఎస్పీ ప్రజలను హెచ్చరించారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికే తొలి ప్రాధాన్యత :ఎస్పీ మలిక గర్గ్

ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రజల ఫిర్యాదుల పరిష్కారానికి తొలి ప్రాధాన్యత ఇస్తున్నట్లు జిల్లా ఎస్పీ మలిక గర్గ్ అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పిర్యాదుదారులు వారి సమస్యల గురించి స్వేచ్ఛగా ఎస్పీకి విన్నవించుకున్నారు. ప్రతి పిర్యాదు గురించి సమగ్రంగా అడిగి తెలుసుకొని, వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. స్పందన ఫిర్యాదులపై సంబందిత



పోలీస్ స్టేషన్ల అధికారులతో మాట్లాడి, ఆయా ఫిర్యాదులపై చట్ట ప్రకారం వెంటనే విచారణ జరిపి త్వరితగతిన తగిన న్యాయం జరిగేలా చూడాలని పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు. ఈ స్పందన కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, డిఎస్‌బి డిఎస్పీ బి. మరియాదాసు, ఒంగోలు డిఎస్పీ నారాయణ స్వామి రెడ్డి, ఒంగోలు ట్రాఫిక్ డిఎస్పీ వి. శ్రీనివాసరావు, ఐసీసీఆర్ సిఐ దుర్గాప్రసాద్, ప్యానెల్ అడ్వొకేట్ బివి. శివరామకృష్ణ, స్పందన ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# రాబోయే ఎన్నికల్లో వెంకటేష్‌బాబును గెలిపించాలి

### సామాజిక సాధికార బస్సు యాత్ర కార్యక్రమంలో మంత్రి నాగార్జున, ఎంపి సురేష్, మోపిదేవి





చీరాల, మేజర్‌న్యూస్: చీరాల గడియార స్తంభం సెంటర్ వద్ద చీరాల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కరణం వెంకటేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సామాజిక సాధికార బస్సుయాత్ర కార్యక్రమం ఈ సందర్భంగా నాయకులందరూ రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో కరణం వెంకటేష్ బాబును ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని ముక్తకంఠంతో నినదించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి వర్యులు మేరుగు నాగార్జున, చీరాల శాసన సభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి, బాపట్ల పార్లమెంట్ సభ్యులు నందిగం సురేష్, పార్టీ అధ్యక్షులు-రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ, ఎమ్మెల్సీ పోతుల సునీత, రాష్ట్ర అధికార ప్రతినిధి యనమల నాగార్జున యాదవ్, రాష్ట్ర డైరెక్టర్లు, దేవాంగ కార్పొరేషన్ చైర్మన్, మునిసిపల్ చైర్మన్, పార్టీ అధ్యక్షులు, వైస్ చైర్మన్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, జిల్లా నాయకులు,కో-ఆప్షన్ సభ్యులు, వార్డు ఇన్చార్జిలు,సర్పంచులు,మాజీ సర్పంచులు, జడ్పిటిసిలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, వివిధ హోదాలో ఉన్న నాయకులు, కార్యకర్తలు, జగనన్న అభిమానులు,కరణం అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## టీడిపి కార్యాలయంలో శ్రీరామునికి పూజలు



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని స్థానిక అమరావతి గ్రౌండ్ లో టీడీపి ఆధ్వర్యంలో శ్రీరామునికి టీడీపి ఇంచార్జి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి టీడీపి శ్రేణులతో కలిసి సోమవారం రాత్రి పూజలు చేసారు.అయోధ్య రామమందిరంలో బాల రాముని విగ్రహం ప్రాణ ప్రతిష్ట సంధర్భంగా 259 ప్రమిదలతో జై శ్రీరామ్ అని జ్యోతులు వెలిగించి పూజలు చేశారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ నేడు రామ మందిరంలో బాల రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట జరగడం శుభ పరిణామమని అన్నారు. 500 ఏళ్ళ నాటి దేశ ప్రజల కల నేడు సాకారమైందన్నారు. కుటుంబం ఏవిధంగా నడుచుకోవాలో చెప్పిన మహానుభావుడు శ్రీరాముడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీడీపి నాయకులు బేరి పుల్లారెడ్డి, పిచ్చాల శ్రీనివాసులు రెడ్డి, షేక్ షరీఫ్, సైకం మాలకొండారెడ్డి, అచ్చాల రవి, నంబుల కొండయ్య, బ్రహ్మారెడ్డి, భాస్కరెడ్డి, జక్రయ్య, నాగిరెడ్డి, పిచ్చిరెడ్డి, అరుణ, పార్వతి, తులసి, దొరసాని, నారాయణమ్మ తదితరులు ఉన్నారు.

## నేడు రక్తదానం చేయండి : పువ్వాడి వెంకటేశ్వర్లు

పామూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి నేతృత్వంలో నేడు జరుగు రక్తదాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు అన్నారు. నారా లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకొని నేడు ఉదయం 10గంటలకు కనిగిరి టిడిపి కార్యాలయంలో రక్తదాన శిబిరం ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. రక్తదాన శిబిరంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని రక్తదాన శిబిరం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

## తెదేపాతోనే దళితులకు న్యాయం: వేగేశన

బాపట్ల రూరల్ మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఈస్ట్ పిన్నిబోయినవారిపాలెంకు చెందిన వైసిపి నాయకులు బాపట్ల నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ చేతులు మీదుగా తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పుకొని పార్టీ లోకి చేరారు.ఈ సందర్భంగా వర్మ మాట్లాడుతూ వైసిపి అరాచక పాలనలో దళితుల మీద ఎన్నో దాడులు చేసారు.దళితులకు సరైన న్యాయం చేయలేదు.తెలుగుదేశం పార్టీ తోనే దళితులకు న్యాయం జరుగుతుంది. అధికారం లోకి రాబోయేది తెలుగుదేశం పార్టీనే.మీ అందరికి అండగా నేను వుంటా ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేయండి అధికారంలోకి రాగానే మీ అందరికి అండగా నిలు స్తాను, పార్టీలో సముచిత గౌరవస్థానం కల్పిస్తానన్నారు.ఈ కార్యక్రమములో తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# దళితులను దగా చేసిన జగన్ ప్రభుత్వం: ఎమ్మెల్యే స్వామి





సింగరాయకొండ, మేజర్‌న్యూస్: వైసీపీ ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన నాలుగున్నర సంవత్సరాల పాలనలో దళితులను సంక్షేమ పథకాలకు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా దూరం చేసిందని కొండేపి శాసనసభ్యులు డోల బాల వీరాంజనేయ స్వామి ధ్వజమెత్తారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా సోమవారం సాయంత్రం పాకల పంచాయతీ పరిధిలోని క్రిస్టియన్ పేటలో కార్యక్రమాన్ని నిర్వహించారు. క్రిస్టియన్ పేట కాలనీవాసులు ఎమ్మెల్యే స్వామికి మేళ తాళాలు పూలమాలలతో ఘన స్వాగతం పలికారు.ముందుగా పాకల అరుంధతి నగర్ కు చెందిన పసుమర్తి శ్యాంబాబు,పసుమర్తి సువర్ణ, రేణుమల జీవన్,రేణు మాల కోటయ్య నాతో పాటు మరో నాలుగు కుటుంబాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి ఎమ్మెల్యే సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఎమ్మెల్యే డోల బాల వీరాంజనేయ స్వామి వారికి పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూజగన్ ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తర్వాతనవరత్నాల పేరుతోదళితుల సంక్షేమ పథకాలను పూర్తిగా నిర్వీర్యం చేసిందని తెలిపారు.గత తెలుగుదేశం పార్టీ పాలనలో ఎస్సీ కార్పొరేషన్ నిధులు ద్వారా రాయితీ వాహనాలను పంపిణీ చేసి దళితుల ఆర్థిక అభివృద్ధికి తోడ్పడ్డామని తెలిపారు.రాష్ట్రంలో దళితులపై దాడులు చేయడమే కాకుండాఅక్రమ కాసులు బనాయించి దళిత కాలనీలను భయభ్రాంతులకు గురి చేశారని ఆగ్రహించారు. దళిత కాలనీలకు కనీస అవసరాలు అయినా త్రాగునీరు,వీధి దీపాలుప్రభుత్వం అందించలేదని తెలిపారు.పాకల గ్రామంలోని దళిత కాలనీలో నిర్మించిన రోడ్లన్నీ తెలుగుదేశం ప్రభుత్వంలో వేసినావని గుర్తు చేశారు. రాబోయే ఎన్నికల్లోతెలుగుదేశం పార్టీ అధికారంలోనికి వస్తుందని దళిత కాలనీలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని వారికి హామీ ఇచ్చారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి అత్యధిక మెజారిటీతోగెలిపించాలని ఇంటింటికి తిరిగి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వేల్పుల సింగయ్య,పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కోనపు రెడ్డి సుబ్బారావు, నాయకులు సన్నెబోయిన మాలకొండయ్య, మించల బ్రహ్మయ్య, సుదర్శ ప్రసాదు,రాజగోపాల్ రెడ్డి,సేలం చంటి, పాకల గ్రామ సర్పంచ్ సైకం చంద్రశేఖర్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పంగులూరు లో ఘనంగా శ్రీరామ చంద్రుని శోభాయాత్ర

పంగులూరు, మేజర్ న్యూస్ : మహా పవిత్రమైనటువంటి అయోధ్య శ్రీ రాముల వారి విగ్రహా ప్రతిష్ట సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల్లోని రామాలయాల్లో ప్రజలు పూజలు నిర్వహించారు. మండల కేంద్రం పంగులూరులోని రామాలయంలో చందలూరు వెంకట్రావు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలోని భక్తమండలి వారు స్వామివారి సంకీర్తనలు చేశారు. స్వామి వారు ఉత్సవాల్లో భాగంగా వీరబ్రహ్మేంద్రస్వామి మఠ నిర్వాహకులు చేబ్రోలు రవిచంద్ర చారి ఆధ్వర్యంలో గ్రామంలో శ్రీరామచంద్రుని శోభాయాత్ర నిర్వహించారు. గ్రామం లోని బ్రహ్మంగారి మఠం లోని శ్రీ ఆంజనేయ స్వామి వారి దగ్గర నుంచి శ్రీరాముల వారి చిత్రపటం జండా ఊరేగింపు తో శోభాయాత్ర నిర్వహించారు. గ్రామం గాని ప్రజలంతా భక్తిశ్రద్ధలతో స్వామివారికి పూజలు నిర్వహించారు. ఈ శోభాయాత్రలో అయోధ్య లోని శ్రీ రామచంద్రుని అక్షింతలు, స్వామివారి తీర్థ ప్రసాదాలతో పాటు అయోధ్యలోని రామాలయ విశిష్టత గురించి కరపత్రాలు రవిచంద్ర చారి పంచారు. ముందుగా మఠం వద్ద వేంచేసి ఉన్న అభయాంజనేయ స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో పంగులూరు గ్రామ పెద్దలు రామభక్తులు పాల్గొన్నారు.



## వెంకటేశ్వర్లు సేవలు మరువలేనివి

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిహెచ్ఓగా పనిచేసిన డీఎన్ వెంకటేశ్వర్లు చేసిన సేవలు మరువలేనివని జిల్లా ఉప వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మాధవి లత పేర్కొన్నారు. ఇటీవల చిత్తూరు జిల్లాకు బదిలీపై వెళ్లిన సిహెచ్ఓ వెంకటేశ్వర్లును సోమవారం ఆరోగ్య కేంద్రం సిబ్బంది శాలువా కప్పి పూల గుచ్ఛం ఇచ్చి వెంకటేశ్వర్లు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాధవి లత ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ వెంకటేశ్వర్లు టంగుటూరులో పనిచేసిన కాలంలో తన సేవలను అందించి మంచి పేరు తెచ్చుకున్నారని తెలిపారు. వెంకటేశ్వర్లు బదిలీపై వెళ్ళటం బాధాకరంగా ఉన్నప్పటికీ బదిలీలు సహజమని తెలిపారు. ప్రతి ఒక్కరు వెంకటేశ్వర్లును ఆదర్శంగా తీసుకొని పనిచేయాలని డాక్టర్ మాధవి లత తెలిపారు. అనంతరం ఆరోగ్య కేంద్రం అభివృద్ధికి విరాళాలు ఇచ్చినా దాతలకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బాలాజీ అశోక్, డాక్టర్ కృష్ణారెడ్డి, సిహెచ్ఓ మత్తయ్య, యుడిసి కిరణ్, ఎంఎల్‌హెచ్‌పిలు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## అంగన్వాడీల రాస్తారోకో

### - సిఐటియు నాయకులను విడుదల చేయాలని

### పోలీస్‌స్టేషన్‌వద్ద బైఠాయింపు

కందుకూరు, మేజర్‌న్యూస్: అంగన్వాడీల అక్రమ అరెస్టులను నిరసిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు కందుకూరులో ప్రదర్శన,రాస్తారోకో నిర్వహించారు.తమ సమస్యలను పరిష్కరించాలని సమ్మె చేస్తున్న అంగన్‌వాడీల పట్ల ప్రభుత్వ తీరుకు నిరసనగా పట్టణంలో భారీ ప్రదర్శన న్విహించి నిరసన తెలిపారు.సిఐటియు నాయకులు జి వెంకటేశ్వర్లు జీవీబీ కుమార్ లను తక్షణమే విడుదల చేయాలని పట్టణ పోలీస్ స్టేషన్ ఎదురు అంగన్వాడీ లందరూ భైఠాయించి అక్రమ అరెస్టులు నశించాలి, ముఖ్యమంత్రి డౌన్ డౌన్ అంటూ నినదించారు. సిపిఎం జిల్లా సీనియర్





నాయకులు ముప్పరాజు కోటయ్య,సిఐటియు జిల్లా నాయకులు ఎస్.ఎ గౌస్ మాట్లాడారు.గత 42 రోజులు గా అంగన్వాడీలకు తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు ఇస్తామని ఎన్నికలలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయమని కోరుతుంటే ప్రభుత్వం తాత్సారం చేయటం సిగ్గుచేటు అన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పేదల పేరు చెప్పి కార్పొరేట్ల సేవలో పునీతమవుతుందని పేర్కొన్నారు. అందరికీ బటన్ నొక్కే ముఖ్యమంత్రి



అంగన్వాడీల వేతనాల పెంపుకోసం బటన్ ఎందుకు పనిచేయలేదని ప్రశ్నించారు.చలో విజయవాడ వెళ్తున్న అంగన్వాడీలపై పాశవికంగా వ్యవహరించడం సరైంది కాదని అన్నారు. అంగన్వాడీల ఉద్యమానికి అండగా నిలిచిన సిఐటియు జిల్లా నాయకులు జి వెంకటేశ్వర్లు, జివిబి కుమార్ లను కందుకూరు పట్టణ పోలీసులు నోటీసులు ఇస్తామని నమ్మించి , నిన్న అర్ధరాత్రి అక్రమంగా పోలీస్ కస్టడీలోకి తీసుకొని, ప్రైవేటు లాడ్జిలో రాత్రంతా తాళాలు వేసి పోలీస్ పహారాలో నిర్బంధించడం సరైనది కాదని ముప్పరాజు కోటయ్య పేర్కొన్నారు. అంగన్వాడీలను, సిఐటియు నాయకులను అక్రమంగా నిర్బంధించిన రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలు, కార్మిక వర్గం తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ ఆందోళనలో సిఐటియు కందుకూరు,ఉలవపాడు, వలేటివారిపాలెం,గుడ్లూరు, లింగసముద్రం మండల నాయకులు డి రామ్మూర్తి, ఎస్.డి గౌస్ బాషా,సాదు చెన్నకేశవులు, వాకా.లతారెడ్డి, ఎం.జయలక్ష్మి,ఎస్.కే అమీరున్నీసా, ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) కందుకూరు ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు కే రాజేశ్వరి, ఎస్.కె రహంతున్నీసా, ఉలవపాడు ప్రాజెక్టు అధ్యక్షులు సి.హెచ్.ఇందిరావతి, సిఐటియు నాయకులు ఎస్ పవన్ కుమార్,టి. వెంకట్రావు, ఐద్వా నాయకులు ఎస్.కె మల్లిక, ఎం.పద్మ, తోపాటు అంగన్వాడి యూనియన్ వివిధ సెక్టార్ లీడర్లు ఏ.ప్రభావతి,జి.శశికళ, యు నాగలక్ష్మి, ఎం పద్మ, సిహెచ్ పద్మజ,హెల్పర్లు కే శైలజ బి.వరలక్ష్మి,పాదిలి నయోమి,లింగాబత్తిన.సుజాత, ఆర్ జ్యోతి, జెట్టి వసంత, కొల్లూరి రాధా, ఏ.అరుణ తదితరులు పాల్గొన్నారు

## రామనామంతో మారుమోగిన దేవాలయాలు

దొనకొండ, మేజర్‌న్యూస్: అయోధ్యలో శ్రీ బాల రాముని విగ్రహ ప్రతిష్ట సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల్లో రామనామస్మరణతో దేవాలయాలు మార్మోగాయి దొనకొండ ఆర్డర్ రోడ్‌లోని ఆనందాశ్రమ నిర్వాహకులు భైరవానంద స్వామి ఆధ్వర్యంలో దొనకొండలోని అన్ని దేవాలయాలను కలుపుకుంటూ రామనామ సంకీర్తన చేసుకుంటూ దేవాలయంలో దర్శించుకుంటూ ఆనందాశ్రమంలోని శ్రీరామునికి ప్రత్యేక పూజలు చేసి మహిళలు సామూహిక హారతులు ఇచ్చి నగర సంకీర్తన పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి భైరవానంద స్వామి తీర్థప్రసాదాలు అందించారు కనుమర్లపూడి సురేష్ అల్పాహారం అందించగా గుట్టమీద పల్లె గ్రామానికి చెందిన అంకాల మల్లికార్జున మధ్యాహ్న భోజన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొని రామ సంకీర్తన నిగ్గిజం చేసిన ప్రతి ఒక్కరికి భైరవానంద స్వామి కృతజ్ఞతలు తెలిపారు.



## సంతనూతపాడు నియోజకవర్గంలో మొత్తం 2.12 లక్షల ఓటర్లు

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః సంతనూతలపాడు నియోజకవర్గ పరిధిలోని 256 పోలింగ్ కేంద్రాల యందు తుది ఓటర్ల జాబితాని సంబందింత అన్ని పోలింగ్ కేంద్రాల యందు ప్రచురించడమైనదని, ఇంకను ఎవరైన 18 సంవత్సరాలు కలిగి ఓటరుగా నమోదు కాకపోయిన వారు నమూనా-6లో పూర్తి చేసి బి.ఎల్.ఓ.కు అందించవచ్చునని సంతనూతలపాడు నియోజక వర్గ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అదికారి ఎస్.వరకుమార్ తెలియజేశారు. చీమకుర్తి తహశిల్‌దారు కార్యాలయంలో తహశిల్‌దారు పిన్నిక మధుసూదనరావు అధ్యక్షతన తుది ఓటర్ల జాబితా వివరాలను విలేకర్ల సమావేశంలో తెలియజేశారు. ముఖ్యఅతిదిగా హాజరైన సంతనూతలపాడు నియోజకవర్గ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అదికారి ఎస్.వరకుమార్ మాట్లాడుతూ సంతనూతలపాడు నియోజకవర్గ పరిధిలో 22-01-2024 నాటికి 256 పోలింగ్ కేంద్రాల పరిధిలో మొత్తం 2 లక్షల 12 వేల 357 మంది ఓటర్లు ఉన్నారని, వాటిల్లో పురుషుల ఓటర్లు 1,04,408 మంది కాగా మహిళా ఓటర్లు 1,07,944 మంది ఉన్నారు. థర్డ్‌జండర్ 5 ఓట్లు ఉన్నాయని, వాటిల్లో చీమకుర్తి మండలంలో మొత్తం 60,761 ఓటర్లు, వాటిల్లో పురుషుల ఓటర్లు 30,274, మహిళా ఓటర్లు 30,486, థర్డ్‌జండర్ 1 ఓటు, సంతనూతలపాడు మండలంలో మొత్తం 54,972 ఓటర్లు, వాటిల్లో పురుషుల ఓటర్లు 26,911, మహిళా ఓటర్లు 28,058, థర్డ్‌జండర్ 3, మద్దిపాడు మండలంలో మొత్తం 40,920 ఓటర్లు, వాటిల్లో పురుషుల ఓటర్లు 20,007, మహిళా ఓటర్లు 20,913, నాగులుప్పలపాడు మండలంలో మొత్తం ఓటర్లు 55,704, వాటిల్లో పురుషుల ఓటర్లు 27,216, మహిళా ఓటర్లు 28,487, థర్‌జండర్ 1 ఓటరు ఉన్నట్లు తెలిపారు. విలేకర్ల సమావేశంలో చీమకుర్తి తహశిల్‌దారు పిన్నిక మధుసూదనరావు, డిప్యూటీ తహశిల్‌దారు బి.సాయి, ఎలక్షన్ డిప్యూటీ తహశిల్‌దారు శ్రీనివాసరావు,ఆర్.ఐ.వెంకటేశ్వరరెడ్డి, రెవిన్యూ సిబ్బంది తదిరులు పాల్గొన్నారు.



## కొండయ్యకి పలువురు నాయకులు ఘన నివాళి

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధలోని కోటతిప్పల గ్రామానికి చెందిన విద్యుత్ కాంట్రాక్టర్ సుద్దికట్టు ఆంజనేయులు తండ్రి సుద్ది కట్టు కొండయ్య(80) సంవత్సరాలు గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందాడు. ఆయన మృతదేహాన్ని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, మండల నాయకులు ఎన్‌టిఆర్ జిటిఆర్ సిపిఎం నాయకులు బడుగు వెంకటేశ్వర్లు నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియపరిచారు. కొండయ్య కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని ఓదార్చారు కార్యక్రమంలో మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# గణతంత్ర దిన అమృత్యోత్సవాల సందర్భంగా సాంస్కృతిక పోటీలు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: మానవత స్వచ్ఛంద సేవా సంస్థ కమిటీ సభ్యుల నిర్ణయం మేరకు జనవరి 26 వ తారీఖున గణతంత్ర దినోత్సవము సందర్భంగా మహిళలకు, పిల్లలకు సాంస్కృతిక పోటీలు జరుగనున్నాయి. గణతంత్ర దిన అమృతోత్సవాలు సందర్భంగా మహిళామణులు అధిక సంఖ్యలో ఈ పోటీలలో పాల్గొని ఉత్సవాలను జయప్రదం చేయవలసినదిగా విజ్ఞప్తి చేశారు. తాము, తమ పిల్లలు.చేయబోవు సాంస్కృతిక ప్రదర్శనల వివరాలు కమిటీ సభ్యులకు తెలుపవలసినదిగా కోరారు. ఉత్తమ సాంస్కృతిక ప్రదర్శనలకు, పోటీల విజేతలకు ఆకర్షణీయమైన బహుమతులు ఉంటాయి. బహుమతులు రెండు విభాగాలుగా ఉంటాయి- 1. ప్రతిభా ప్రదర్శన, 2 పోటీలు.

1 . ప్రతిభా ప్రదర్శనకు అంశాలు : చిత్రలేఖనం (మహిళలకు మరియు పిల్లలకు) (అంశం పోటీ ప్రారంభంలో ప్రకటించబడును)దేశభక్తి గీతాల గానం (మహిళలకు) జాతీయనాయకుల వేషధారణ (పిల్లలకు)

2. పోటీలకు అంశాలు (మహిళలకు) త్రివర్ణ అట్టము క్కలను జాతీయపతాకంగా అమర్చుట. (అందరికన్నా ముందుగా చేసినవారు విజేత) త్రివర్ణ బూరలను ఊది దారం కట్టుట( 5 ని.లలో ఎక్కువగా చేసినవారు విజేత)కళ్ళకు గంతలు కట్టుకొని ఇవ్వబడిన వృత్తంలో బొట్టుబిళ్ళను అతికించుట మ్యూజికల్ చైర్ - లెమన్ %ఉ% స్పూన్ పిల్లలకు పోటీ అంశం:

భారత రాజ్యాంగ పీఠికను చూడకుండా చెప్పడం

పోటీలు జనవరి 26వ తేది, మధ్యాహ్నం 2-00 గం. కు విజయలక్ష్మీపురంలోని రోటరీ కళ్యాణమంటపంలో ప్రారంభమగును.

పోటీలలో పాల్గొనువారు క్రింద ఇచ్చిన ఏదేని ఫోన్ నంబరుకు తమ వివరములు తెలియచేసి పేరు నమోదు చేసుకోవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ పోటీలలో పాల్గొని గణతంత్ర దిన అమృతోత్సవాలలో భాగమైనామని సగర్వంగా చాటుదాం.

9440174870, 9247444796, 9295451955, 9885314608

## హైవెండ్ లో బాల రాముని ప్రతిష్ట వేడుకలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: అయోధ్య రామ మందిరంలో శ్రీ బాల రాముని విగ్రహ ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా సోమవారం కర్లపాలెం లోని హై వేండ్ హైస్కూల్ లో విద్యార్థులు ప్రమిదలలో నూనె పోసి దీపాలు వెలిగించి జై శ్రీ రామ ఆకృతిని ఏర్పాటు చేశారు.ఈ క్రమంలో భాగంగా విద్యార్థులు శ్రీరామ్ ఆకృతిలో ఏర్పడ్డారు.చిన్నారులు ప్రమిదలతో ఏర్పాటు చేసిన జై శ్రీ రామ, విద్యార్థులు ఏర్పాటైన శ్రీ రామ ఆకృతి చూపరులను విశేషంగా అలరించింది.

విద్యార్థులు, ఉపాధ్యాయులు 'జై శ్రీరామ్' అంటూ చేసిన నినాదాలు మారుమ్రోగాయి.ఈ కార్యక్రమాన్ని పాఠశాల ఎండీ బొడ్డు.సాయి మహేంద్ర బాబు,డైరెక్టర్ చాందినీ,చైర్మన్ ఉదయ చంద్ర రావు పర్యవేక్షించారు.పి ఈ టి గోపిచంద్ ,ఉపాధ్యాయులు షర్మిలా బేగం, రఫీ,ఆదినారాయణ, రామలక్ష్మి, ఆశాబి,అనిత, కావ్య, సుమలత తదితరులు పాల్గొన్నారు.

## షర్మిల, శీలం, గంటా ఆదేశాల మేరకు మౌన దీక్ష చేసిన బాపట్ల కాంగ్రెస్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఏఐసీసీ మరియు పిసిసి అధ్యక్షులకు వైఎస్ షర్మిల రెడ్డి,మాజీ కేంద్ర మంత్రి వర్యులు జేడీ శీలం, బాపట్ల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గంటా అంజి బాబు ఆదేశానుసారం బాపట్ల పట్టణంలోని గాంధీ బొమ్మ వద్ద రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ యాత్ర నీ అడ్డుకున్న అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ కి వ్యతిరకిస్తు మౌన దీక్ష చేసి అనంతరం బిస్వా శర్మ చిత్రపటాన్ని దగ్ధం చేసి నిరసన తెలియజేశారు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు దొనేపుడి దేవరజ్, రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి తాడికొండ వెంకటేశ్వర రావు, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు మౌర్య శీలం, బన్నీ, మైనారిటీ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పఠాన్ రాజేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సుబ్బారావు,బాపట్ల మండలం కాంగ్రెస్ అధ్యక్షులు శంకర్ రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దేవరపల్లి అరవింద్, యూత్ కాంగ్రెస్ నాయకులు బొనిగల.దేవ్ దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సేవా పథకంను వినియోగించుకోవాలి



దర్శి, మేజర్‌న్యూస్: రైతులందరూ జాతీయ సేవ పథకంను ఉపయోగించుకోవాలని ఎన్.ఎస్.ఎస్ పి.ఓ కె.శ్రీనివాసులు కోరారు. మండలంలోని రాజంపల్లిలో వ్యవసాయ కళాశాల, వ్యవసాయ విద్యాలయం బాపట్ల విద్యార్థులు జాతీయ సేవ పథకం కార్యక్రమంను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పిఓ శ్రీనివాసులు మాట్లాడుతూ జాతీయ సేవ పథకంలో భాగంగా మట్టి నమూనాలు, ఆరోగ్య శిబిరాలు, స్వచ్ఛ భారత్ పలు పథకాలను ఉన్నాయని వాటిని సద్విని యోగం చేసుకోవాలని కోరారు. గ్రామ సచివాలయంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు నిర్వహిం చారు. జిల్లా పరిషత్ హైస్కూల్‌లో క్విజ్ పోటీలు నిర్వహి ంచి, విజేతలకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎన్.ప్రసన్న కుమార్, సి.హెచ్.ఓ ఎస్.లక్ష్మి గాయత్రి రైతులు పాల్గొన్నారు.

# నూతన తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రారంభం



అమృతలూరు(భట్టిప్రోలు), మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన అమృతలూరు గ్రామంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన అమృతలూరు మండల తెలుగుదేశం పార్టీ నూతన కార్యాలయంను ప్రారంభించిన మాజీ మంత్రివర్యులు,తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనంద బాబు,మరియు వేమూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ జొన్నలగడ్డ విజయబాబులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో యలవర్తి బ్రహ్మానందం,బుల్లబ్బాయి, శరణుగిరి,శివారెడ్డి,వాకా శేషుబాబు, వేమూరు నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు బట్టు మల్లికార్జునరావు దేవకుమార్,పాములపాటి వెంకట సుబ్బారావు,అమ్మిశెట్టి కిషోర్ , బోరుగడ్డ శామ్యూల్,నార్ల శీను, నాగయ్య,కోగంటి రాజేష్,కోగంటి శ్రినుబాబు,కోగంటి సుధీర్, తెలుగుదేశం పార్టీ-జనసేన పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# వేణుగోపాల స్వామి దేవస్థానంలో దీపోత్సవం



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్ : అయోధ్యలో బాల రాముని ప్రతిష్టను పురస్కరించుకొని మండల కేంద్రమైన భట్టిప్రోలు లో వేంచేసి ఉన్న శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థానంలో సోమవారం దేవస్థాన కమిటీ సభ్యురాలు మానెపల్లి శైలజ కుమారి ఆధ్వర్యంలో తిరుమల తిరుపతి దేవస్థాన మండల ధర్మాచారి బుర్లే అరుణకుమారి నేతృత్వంలో మహిళా భక్తులచే పూజా కార్యక్రమాలను నిర్వహించారు.శ్రీ రాజ్యలక్ష్మి భజన మండలి శుక్రవారోత్సవ కమిటీ మరియు శ్రీ పద్మావతి శ్రీనివాస భజన మండలి వారిచే అత్యంత భక్తి శ్రద్ధలతో భజన కార్యక్రమం,దీపోత్సవం,పారాయణం,జప కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సంద్భంగా అయోధ్య నుండి వచ్చిన అక్షితలను భక్తులకు అందజేశారు అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించారు.ఈ కార్యక్రమంలో మానెపల్లి ఉమా మహేశ్వరి,కోట యశోదా దేవి,పులికొండ దేవసేన ఆండాళ్,మాటూరి గృహలక్ష్మి,మాటూరి స్వరూప రాణి, తూనుగుంట్ల కన్యాకుమారి, మాటూరి లక్ష్మి సుజాత,చన్నగిరి శారద దేవి,తూనుగుంట్ల లక్ష్మి పార్వతి, తూనుగుంట్ల చాముండేశ్వరి,కోట సంధ్య రాణి,కొల్లూరు అనూష తదితర మహిళా భక్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: అంగన్వాడిల అరెస్టులను ఖండిస్తూ ముండ్లమూరులో సిపిఎం నాయకులు ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. తమ న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని అంగన్వాడీలు చేపట్టిన నిరసన దీక్షలపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతుందని, వారి సమస్యలను పరిష్కరించడంలో విఫలమైన ప్రభుత్వం వారిని విధుల నుండి తొలగించే పనిలో ఉందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని ఖండిస్తూ దిష్టిబొమ్మలు దగ్ధం చేశారు. జిల్లా వ్యవసాయ సంఘం కార్యదర్శి వెల్లంపల్లి ఆంజనేయులు, గాలి వెంకటేశ్వర్లు, పంట ఏడు కొండలు ఎస్ఐ వెంకట కృష్ణయ్య అదుపులోకి తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ నాయకులు పాల్గొన్నారు.

# అయోధ్య రామ మందిరం ప్రారంభోత్సవం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని సాయిబాబా ఆలయంలో సోమవారం అయోధ్య రామ మందిరం ప్రారంభోత్సవం కార్యక్రమాన్ని స్థానిక భారతీయ జనతా పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఎల్ఈడి స్క్రీన్‌లో ప్రత్యక్ష ప్రసారాన్ని చేశారు. రాముల వారి ఆలయం ప్రారంభోత్సవం కార్యక్రమాన్ని చూసేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. ఆలయం ప్రారంభోత్సవం కార్యక్రమాన్ని తిలకించిన భక్తులు జైశ్రీరామ్ అంటూ నినాదాలు చేస్తూ భజన చేశారు. కార్యక్రమానికి హాజరైన భక్తుల కొరకు భారతీయ జనతా పార్టీ నాయకుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి జే.వి.నారాయణ, టౌన్ బీజేపీ అధ్యక్షులు ఉదయ్ శంకర్, జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, పట్టణ బిజెపి ఉపాధ్యక్షులు ఎం. రమణ, ఎస్సీ మోర్చా అసెంబ్లీ బండారు జయప్రసాద్, పట్టణ ఉపాధ్యక్షులు కొప్పరపు నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు జరుగుమల్లికి మంత్రి సురేష్ రాక - బత్తిన



జరుగమల్లి, మేజర్ న్యూస్: ఈనెల 23వ తేదీ మంగళవారం జరుగుమల్లి మండలానికి రాష్ట్ర పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి కొండేపి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త ఆదిమూలపు సురేష్ బాబు ముఖ్య అతిథిగా వస్తున్నట్లు ఈ సమావేశం మండల కేంద్రమైన జరుగుమల్లిలో కెనరా బ్యాంక్ ఎదురుగా కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నట్లు మండల వైసీపీ కన్వీనర్ బత్తిన మదన్ మనోహర్ సోమవారం ఒక ప్రకటనలు తెలిపారు. ఈ కార్యకర్తల సమావేశానికి మండలంలోని పలు గ్రామాల్లో నుంచి కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొవాలని ఆయన కోరారు.

## కొత్త పాలెంలో బూచేపల్లి పూజలు



దర్శి, మేజర్‌న్యూస్: పొదిలి రోడ్డులోని కొత్త పాలెంలోని రామాలయంలో పూజలు నిర్వహించారు. అయోధ్యలో బాల రాముడు విగ్రహ ప్రతిష్ట సందర్భంగా కొత్త పాలెం రామాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమెల్యే, దర్శి వైకాపా ఇంచార్జ్ బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. గ్రామస్థులు శివ ప్రసాద్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. అనంతరం దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయంను రకరకాల పూలతో శోభాయమానంగా అలంకరణ చేశారు. ఆలయం వద్ద భక్తులు భజనలు నిర్వహించారు.

**స్వగృహంలో బూచేపల్లి పూజలు**

దర్శి, మేజర్‌న్యూస్: అయోధ్యలోని రామ మందిరంలో బాల రాముడి విగ్రహ ప్రతిష్ట జరిగింది. అందులో భాగంగా మాజీ ఎమెల్యే, నియోజకవర్గం వైకాపా ఇంచార్జ్ బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి పూజలు నిర్వహించారు. దర్శిలోని ఆయన స్వగృహంలో శివ ప్రసాద్ రెడ్డి పూజలు నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ట సందర్భంగా ముంగింట్లో రంగ వళ్ళు లతో ముగ్గులు వేయించి, గుమ్మానికి మామిడి తోరణాలు కట్టి బూచేపల్లి కుటుంబ సభ్యులు పూజలు నిర్వహించారు.

## పలు గ్రామాల భక్తులు ద్విచక్ర వాహనాలతో శోభాయాత్ర



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలంలోని భక్తులు ద్విచక్ర వాహనాలతో ఘనంగా శోభాయాత్ర నిర్వహించారు.అయోధ్యలో నూతనంగా నిర్మించిన శ్రీరామ మందిరం ప్రతిష్ట మహోత్సవంతో పాటు బాల రాముని ప్రాణ ప్రతిష్ట మహోత్సవంలో భాగంగా ఈరోజు కర్లపాలెం పంచాయతీ ఎంవి రాజుపాలెం గ్రామ పెద్దల ఆధ్వర్యంలో శ్రీరాముని భక్తుల తో పాటుగా పలు గ్రామాల నుంచి వచ్చిన భక్తులతో కలసి ద్విచక్ర మోటార్ వాహనాలతో మండలంలోని పలు గ్రామాలలో శోభా యాత్ర నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అట్ల హరి బాబురెడ్డి ,జడ్పీటీసీ పిట్ల వేణుగోపాలరెడ్డి, పిట్ల శ్రీనివాస రెడ్డి, పిట్టు కాసులరెడ్డి ,పయనం శ్రీనివాసరెడ్డి, శవనం కోటిరెడ్డి, అట్ల శ్రీనివాస రెడ్డి, చీరాల శ్రీనివాస రెడ్డి, మేస్త్రి నాగిరెడ్డి ,నాగాంజనేయనెడ్డితదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి తెలుగుదేశం



కర్లపాలెం,మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ ఆదేశాల మేరకు ఇంటింటికి తెలుగుదేశం మీ మాట - నా బాట కార్యక్రమం బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వ ర్యంలో కర్లపాలెం మండలం దుండివారిపాలెం గ్రామం లో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ నాయకులతో కలిసి వెళ్లి ఉమ్మడి మినీ మేనిఫెస్టో ను మహిళామణులకు వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు,జనసేన పార్టీ నాయకులు,సైనికులు, కార్యకర్తలు, అభిమానులు పాల్నొరు.

## కులగణను పర్యవేక్షించిన మున్సిపల్ చైర్మన్

కనిగిరి, మేజర్‌న్యూస్: మున్సిపాలిటీలో జరుగుతున్న కులగణనను మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ సోమవారం పర్యవేక్షించారు. కులగణనలో ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా పారదర్శకంగా చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కులగణన సర్వేకు శ్రీకారం చుట్టిందని అన్నారు. 100 సంవత్సరాల తర్వాత కులగణన నిర్వహిస్తుండడంతో అన్ని వర్గాల ప్రజలు హర్ష వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. అర్హులం దరికీ ప్రభుత్వ పథకాలతో పాటు ఉన్నత చదువులు, ఉపాధి, ఉద్యోగ కల్పనకు సమాన అవకాశాలు కల్పిం చేందుకు ఈ కులగణన సర్వే ఉపయోగ పడు తుందన్నారు. సర్వేలో సేక రించే వివరాలను గోప్యత తో పాటు భద్రంగా ఉంచటం జరుగు తుంద న్నారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ సునీల్‌కుమార్, వార్డు వాలం టీర్స్, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలపై ప్రభుత్వ దమనకాండ ఆపాలి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : అంగన్వాడీల ఉద్యమంపై ప్రభుత్వ ధమరకాండ అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండ స్తున్నాము సిఐటియు ప్రకాశం జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. గత 42 రోజుల నుంచి అంగన్‌వాడి కార్యకర్తలు చట్టబద్ధంగా చేస్తున్నటువంటి సమ్మెపై ప్రభుత్వం మహిళలని చూడకుండా అర్ధరాత్రి అపరాత్రికి చూడకుండా బాగా పోలీసులు కూడా దుర్మార్గంగా కరెంట్ ఆపేసి ధర్నా చౌక్‌లో నిద్రపోతున్న వారిని భయ భ్రాంతులకు గురి చేస్తూ సృష్టించి అక్రమంగా అరెస్టు చేసి మచిలీపట్నం ఏలూరు లాంటి సుధీర ప్రాంతాలకు తరలించడాన్ని, ప్రకాశం జిల్లాలో 18 స్టేషన్లో విజయవాడ ప్రాంతాలలో 4 స్టేషన్లో మన జిల్లా అంగన్వాడీలను రాష్ట్ర వ్యాప్తంగా వచ్చిన అందర్నీ అరెస్ట్ లు చెయ్యడాన్ని సీఐటీయూ ప్రకాశం జిల్లా కమిటీ జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు, జిల్లా ఉపాధ్యక్షుడు జివి కొండారెడ్డిలు తీవ్రంగా ఖండించారు.

# చందోలు పోలీస్ స్టేషన్లో నిర్బంధాల్లో అంగన్వాడీలు

- అంగన్వాడీ కార్యకర్తలు అక్రమ అరెస్టులు
- చలో విజయవాడ అడ్డుకునే పోలీసులు ప్రయత్నాలు
- పోలీస్ స్టేషన్లోనే అంగన్వాడీలు నిరాహార దీక్ష
- తెల్లవారుజామున విజయవాడ తరలి వెళ్లిన అంగన్వాడీలు



పిట్టలవానిపాలెం,మేజర్‌న్యూస్: విజయ వాడలో అంగన్వాడీ వర్కర్స్ యూని యన్ ఆధ్వర్యంలో సోమవారం తల పెట్టిన చలో విజయవాడ ధర్నాకు అంగ న్వాడీ వర్కర్స్ వెళ్లకుండా పోలీసులు ఎక్కడికి ఆక్కడే అడ్డుకుంటూ అంగ న్వాడి కార్యకర్తలను ఇంటిదగ్గర మరి కొందరునుఫోటో తీసుకొని పంపిస్తామ నిగ్రామ సచివాలయ వద్దకు పిలిపించి అంగన్వాడీ కార్యకర్తలను చందోలు పోలీస్ స్టేషన్లకు తరలించి స్టేషన్ బయ టికి వెళ్లకుండానిర్బంధిం చారుఅని వాపోయారు.ఈ సందర్భంగా అంగ న్వాడీ కార్యకర్తలు ఆయాలు మాట్లాడు తూ ఉదయం కనీసం పళ్ళు కూడ తోమనీయకుండా పది నిమిషాల్లో ఫోటోలు తీసుకుని పంపిస్తామని సచివాలయం మహిళ పోలీసులు ద్వారా చెప్పి సచివాలయం వద్దకు మమ్మల్ని పిలిపించి 10 గంటల 30 నిమిషాలకు చందోలు పోలీస్ స్టేషన్కు అక్రమంగా తరలించారు. మధ్యాహ్నం 12:42 ఫోటో తీసుకుని పది నిమిషాల తర్వాత పంపిస్తామన్నారు.రెండు 40 నిమిషాలకు ఇంగ్లీషులో టైప్ చేసి ఉన్న ఒక ఒక పేపర్ తీసుకొచ్చి దీని క్రింద సంతకాలు పెట్టమన్నారు. ఇంగ్లీషులో ఉన్న లెటర్ లో మేము విజయవాడ ధర్నాకు వెళ్ళటానికి మేమందరం పిట్టల వానిపాలెం లో ఒకచోట చేరి నినాదాలు చేస్తుంటే పోలీసులు వచ్చి మమ్మల్ని స్టేషన్కు తీసుకువచ్చినట్లు రాసి ఉం దని మేము సంతకాలు చేయడానికి నిరాకరించాము అని తెలిపారు.కనీసం భర్తకు పిల్లలకు వృద్ధులు కుటుంబ సభ్యులకు టిఫిన్ భోజనాలు కూడా తయారుచేసి పెట్టే అవకాశం ఇవ్వల దని ఇంటిదగ్గర వృద్ధులు షుగర్ బీపీ ఇతర రోగాలతో బాధపడుతున్నారని కనీసం వారికి మందులు ఇచ్చేందుకు కూడా లేకుండా చేశారని కనీసం మహిళలని కనికరం లేకుండా ట్రైని డిఎస్పి విద్య శ్రీ ఎస్సై రాజశేఖర్‌చూ పలేదని ఆవేదన వ్యక్తం చేశారు. చందోలు పోలీసుతీరుపై మండిపడ్డారు. ఉదయం నుండి సాయంత్రం వరకు స్టేషన్లో మహి ళలను నిర్బంధించడం ఏమిటని తమ ఆవేదనను వ్యక్తం చేశారు. చందోలు పోలీసులు ఆదివారం అర్ధరాత్రినోటీసులు జారీ చేసినప్పటికీ అంగన్వాడి కార్యకర్తలు కొందరు పోలీసుల ఎత్తుగడుగుల చిత్తు చేసేం దుకు అంగన్వాడీ కార్యకర్తలు ముం దస్తుగానే తెల్లవారుజామున సుమారు మూడు గంటలకు ధర్నాకు వెళ్లిపోవడం విశేషం అంగన్వాడి కార్యకర్తలు ఎలాం టి పానీయాలు ఆహారం స్వీకరించ కుండా పోలీస్ స్టేషన్లోనేనిరాహార దీక్ష చేశారు.మధ్యాహ్నం భోజనం సాకుతో ట్రైని డిఎస్పి విద్యశ్రీ ఎస్సై రాజశేఖర్ పోలీస్ స్టేషన్ వదిలి జారుకున్నారు. పోలీస్ స్టేషన్లో లో ట్రైని డిఎస్పి విద్యశ్రీ ఎస్సై రాజశేఖర్ అందుబాటులో లేకపోవడంతోచందోలు తెలుగుదేశం పార్టీ నాయకులు అఫ్జల్ అంగన్వాడి కార్యకర్తల విషయాన్ని బాపట్ల డిఎస్పివెంకటేశులు కు చరణవాణి తో తెలియచేయగా డి.ఎస్.పి వెంకటేశులు వెంటనే స్పందించి అంగన్వాడీ కార్యకర్తలను పంపించాలని ఆదేశాలు జారీ చేయడంతో సాయంత్రం ఐదు గంటల నలభై నిమిషాలకు స్టేషన్ బయటకు అంగన్వాడీ కార్యకర్తలను పంపించగా అంగన్వాడి కార్యకర్తలు మమ్మల్ని ఎలాగైతే పోలీస్ జీవులో తీసుకొచ్చారో అలాగే తమ గ్రామాల గమ్యస్థానాలకు ఆ పోలీస్ జీబు లోనే తరలించాలని భీష్మించారు.చివరికి అంగన్వాడీ కార్యకర్తలను జీబులో తరలించారు. అంగన్వాడి కార్యకర్తలు శ్రీలత, నంతోషం, చంద్రావతి, వనజారాణి, సువర్చల,విజయ కుమారి, షేక్ బిబి, షేక్ నూరున్నిసా తదితరులు ఉన్నారు.

## ఖాజీపాలెంలో ఆది పురుషుని ఆగమనం



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: అయోధ్యలో బాల రాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా బాపట్ల జిల్లా పిట్టలవానిపాలెం మండలంలోని ఖాజీపాలెం గ్రామంలో కొలువై ఉన్న శ్రీ సీతారామ స్వామి వారి దేవస్థానంలోస్వామి వారి దివ్య రూపం ప్రత్యేక ప్రసారాన్ని భక్తులుపరిసరాల గ్రామ ప్రజలు తిలకించేందుకు ప్రత్యేకమైన ఎల్‌ఈడి వాల్స్ టీవీని ఏర్పాటుచేసి అయోధ్యలో జరుగుతున్న బాల రాముని ప్రాణ ప్రతిష్టకార్యక్రమం భక్తులు కన్నుల పండుగ తిలకిస్తూ ఆయన దివ్య రూపాన్ని కనులారా వీక్షిస్తూ రామనామ స్మరణతో పరవశించిపోయారు. స్వామివారి దివ్య రూపాన్ని చూడటానికి వెయ్యి కళ్లయిన చాలావు అన్న చందనంగా భక్తులకు ప్రత్యేక దర్శనం అందించారు. అనంతరం భక్తులకు స్వామివారి ప్రసాదములు అన్న సందర్భంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దెందుకూరు రామరాజు, కొత్తపల్లి ధనంజయరాజు తదితరులు ప్రత్యేక సేవలు అందించారు.

## వయోజనులకు అక్షరాస్యతా



పిట్టలవానిపాలెంమేజర్‌న్యూస్: పిట్టలవానిపాలెం మండలం లోని ఖాజీపాలెం గ్రామపంచాయతీ పరిధిలోని మండే వారి పాలెం లో వయోజనులకు అక్షరాస్యతా కార్యక్రమాలో ఎక్స్ పర్ట్స్ ఢిల్లీ రిచా దీవార్ శివా శ్రీవాస్తవ హర్షిత గ్రామంలో చదవడం రాయడం రాని వయోజనులకు అక్షరాస్యతా కార్యక్రమాన్ని ప్రారంభించే విషయమై వయోజన విద్యా శాఖ రాష్ట్ర డైరెక్టర్ యేలూరుపాటి సూర్య నారాయణ సలహా మేరకు గ్రామస్థులతో సమావేశం నిర్వహించారు. నిరక్షరాస్యులను అక్షరాస్యతా కేంద్రానికి వచ్చి చదువుకునే విధంగా ప్రేరణ కలిగించారు. రానున్న న్యూ ఇండియా లిటరసీ ప్రోగ్రాం(నీవు భారత సాక్షరతా కార్యక్రమం) మార్గదర్శకాలు తయారు చేసే క్రమంలో భాగంగా అక్షరాస్యతా కార్యక్రమం అమలుకు గ్రామస్తుల అవస రాలను, అవకాశాలను తెలుసుకోవడం జరిగింది. బ్యాం కులు పోస్టాఫీసు ఈ సమావేశంలో వయోజన విద్యా శాఖ ఉప సంచాలకులు జగన్మోహన్ రావు, దొరబాబు, మధు సూదనరావు, ప్రసాద్, మనోరంజన్, గ్రామ సర్పంచి కుంతం అనూష ప్రసన్నరాజు, గుమ్మడి సీతయ్య నిరక్షరాస్యులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్లో అంగన్వాడీలు

మద్దిపాడు, మేజర్‌న్యూస్: తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరిం చాలని అంగన్వాడీలు గత 41 రోజుగా దీక్షలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఛలో విజయవాడ కార్యక్రమానికి పిలుపు నివ్వగా విజయవాడ బయలుదేరుతున్న అంగన్వాడీలను ఎక్కడకక్కడ అరెస్టు చేశారు. మద్దిపాడు ప్రాజెక్టు పరిధిలోని చీమకుర్తి పరిధిలో గల రామతీర్థం చెందిన అంగన్వాడీలను గ్రోత్ సెంటర్ వద్ద పోలీసులు అదుపులోకి తీసుకొని మద్దిపాడు పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా అంగన్వాడీలో స్టేషన్ ఆవరణలోనే ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

### అంగన్వాడీల అరెస్టుకు నిరసన వ్యక్తం

మద్దిపాడు, మేజర్‌న్యూస్: ఛలో విజ యవాడ కార్యక్రమానికి వెళుతున్న అంగ న్వాడీల అరెస్టును ఖండిస్తూ మండల కేంద్రమైన మద్దిపాడులో సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వారు దు య్యపట్టారు. నిరసనలో నాయకులు ఉబ్బ వెంకటేశ్వర్లు, ఉబ్బ ఆదిలక్ష్మి, కన పర్తి సుబ్బారావు, షేక్ ఖాసిం, వెంకట రామిరెడ్డి, ఆంజనేయులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల అరెస్టులు అమానుషం: ఏపీ ప్రభుత్వ దళిత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు విజయభాను



ఒంగోలు, మేజర్‌న్యూస్: నిరవధిక నిరాహార దీక్షలో ఉన్న అంగన్వాడి నాయకులతో పాటు వేలాది మంది అంగన్వాడీ ఉద్యోగులను అర్ధరాత్రి అమనుషంగా అరెస్టు చేయడం దారుణమని ఏపి ప్రభుత్వ దళిత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఈదర విజయ భాను మండ పడ్డారు. అంగన్‌వాడీల పట్ల ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు సోమవారం పత్రికా ప్రకటన ద్వారా సంఘ సభ్యులు తెలిపారు. తెల్లవారు జామున 3 గంటల సమయంలో డిసిపి విశాల్ గున్ని నాయకత్వంలో వందలాది మంది పోలీసులు టెంట్‌లను పీకెసి, కరెంట్ తీసేసి దీక్షలో ఉన్న వారిని మహిళలని కూడా చూడకుండా అమా నుషంగా వ్యవహరిం చారు. మగ పోలీసులే మహిళల పట్ల దురుసుగా వ్యవహరించడం చట్ట విరుద్ధం అని సమస్యను సామరస్య పూర్వకంగా చర్చించి, పరిష్కరించ కుండా అంగన్వాడి మహిళా ఉద్యమాన్ని అమానుషంగా అణచివేయడం, విధులలో చేరని వారిని తొలగించడమనేది దారుణమన్నారు. ఇకనైనా ప్రభుత్వం తక్షణం అరస్ట్ చేసిన వారిని విడుదల చేసియించి సమస్యను పరిష్కరించా లని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ దళిత ఉద్యోగుల సంఘం రాష్ట్ర కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎపి.జి.డి.ఇ.ఎ ప్రకాశం జిల్లా అధ్యక్షులు జూపల్లిరాజు, ఉపాధ్యక్షులు ధన్యాసి, శ్రీనివాసులు, ఆర్గనైజింగ్ సెక్రటరీ కొలకలూరి అభిషేకం, జాయింట్ సెక్రటరీ సిహెచ్ కిషోర్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.